


## సీబీఎస్ఈ ఆన్‌స్క్రీన్ మార్కింగ్ వివాదం

2 లో..

APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

neelagirivartha@gmail.com

**రిపోర్టర్లు కావలెను**

తెలంగాణ, ఏపీ వ్యాప్తంగా 'నీలగిరి వార్త' దినపత్రిక లో పనిచేయడానికి రిపోర్టర్లు కావలెను. వివరాలకు 96765 49223 నంబర్‌లో సంప్రదించగలరు.

-ఎడిటర్

ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ | బుధవారం | 03 జూన్ 2026 | సంపుటి : 17 | సంచిక : 263 | పేజీలు : 12 | వెల : 5/-




## కొలువు పిలుపు!

- తెలంగాణ నిరుద్యోగులకు ప్రభుత్వం శుభవార్త
- ఆర్అండ్‌బిలో 222 ఇంజనీర్ పోస్టుల భర్తీకి గ్రీన్‌సిగ్నల్
- నోటిఫికేషన్ ఇచ్చిన టిజి పబ్లిక్ సర్వీస్ కమిషన్

2 లో..



## ఖైదీలకు తెలంగాణ విముక్తి

- ఆవిర్భావం రోజున ప్రభుత్వం క్షమాభిక్ష
- 91 మందికి శిక్ష నుంచి ఉపశమనం
- ఉపాధికి తోడ్పాటు అందిస్తామన్న జైళ్లశాఖ డీజీ

2 లో..



## కుమార్తెలకు కూడా!

- కారుణ్య నియామకాలకు కుమార్తెలూ అర్హులే
- సంచలన తీర్పు వెలువరించిన సుప్రీంకోర్టు

2 లో..




## భారత్‌లో ఎబోలా టెన్షన్..

- ఒక కొత్త స్ట్రెయిన్ వేగంగా వ్యాప్తి
- అప్రమత్తమైన భారత ప్రభుత్వం

2 లో..

## అదుపుతప్పి కారు బోల్తా

- ఇద్దరు దుర్మరణం
- జడ్చర్ల-కోదాడ జాతీయ రహదారిపై ప్రమాదం
- కారులో ముగ్గురు
- ఒకరికి గాయాలు

2 లో..

# ఆగమేఘాల మీద!

- జూన్ 4న కేరళలోకి నైరుతి రుతుపవనాలు
- దేశవ్యాప్తంగా భారీ వర్షాలు కురిసే ఛాన్స్
- దక్షిణాది రాష్ట్రాల్లో విస్తృతంగా వర్షాలు



**న్యూఢిల్లీ, నీలగిరివార్త :**
దేశవ్యాప్తంగా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న నైరుతి రుతుపవనాలు స్వల్ప ఆలస్యంతో కేరళలోకి ప్రవేశించనున్నాయి. భారత వాతావరణ శాఖ తాజా అంచనాల ప్రకారం జూన్ 4న కేరళ తీరాన్ని రుతుపవనాలు తాకే అవకాశం ఉంది. దీంతో దేశంలో అధికారికంగా వర్షాకాలం ప్రారంభం కానుంది. రుతుపవనాల రాకతో దక్షిణ భారత రాష్ట్రాల్లో వచ్చే ఆరు నుంచి 7రోజులపాటు విస్తృతంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ముఖ్యంగా కేరళలో భారీ నుంచి అతి భారీ వర్షాలు నమోదయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. కొన్ని ప్రాంతాల్లో 7 సెంటీమీటర్ల నుంచి 20 సెంటీమీటర్ల వరకు వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని అధికారులు వెల్లడించారు. అరేబియా సముద్రం

మిగతా 2వ పేజీలో..



## త్యాగాలు, పోరాటాల ఫలితమే
# తెలంగాణ రాష్ట్రం

- గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా
- లోక్‌భవన్‌లో ఆవిర్భావ వేడుకలు
- జాతీయ పతాకం ఆవిష్కరణ

**హైదరాబాద్, నీలగిరివార్త :**
అమరవీరుల త్యాగాలకు, దశాబ్దాల ప్రజాస్వామ్య పోరాటాలకు ప్రతీక తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం అని రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా మంగళవారం లోక్‌భవన్‌లో గవర్నర్ జాతీయ పతకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు.తెలంగాణ ఉద్యమంలో ప్రాణత్యాగం చేసిన అమరవీరులకు ఆయన ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ, ప్రపంచవ్యాప్తంగా నివసిస్తున్న తెలంగాణ బిడ్డలందరికీ గవర్నర్ శుభాకాంక్షలు తెలిపారు. ఆధునిక తెలంగాణ నిర్మాణానికి పునాదులు వేసిన ప్రతి ఒక్కరినీ ఈ సందర్భంగా

మిగతా 2వ పేజీలో..

# తెలంగాణ కోటి రత్నాల వీణ

- త్వరలోనే టీజీపీఎస్సీ జాబ్ నోటిఫికేషన్లు
- నిరుపేదల సొంతింటి కల సాకారం చేస్తాం
- సంక్షేమం, అభివృద్ధికి సమ ప్రాధాన్యం
- కాళోజీ స్ఫూర్తితో అధికారం చేపట్టాం
- రాచరికం, పెత్తనాన్ని సమాజం సహించదు
- తుమ్మిడిహెట్టి ప్రాజెక్టు నిర్మాణానికి కృషి
- కాళేశ్వరం ప్రాజెక్టుకు మరమ్మతులు చేస్తాం
- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడి
- ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు
- అమరవీరుల స్థూపానికి నివాళి అర్పించిన సీఎం



**హైదరాబాద్, నీలగిరివార్త :**
తెలంగాణ అవతరణ దినోత్సవం సందర్భంగా నిరుద్యోగ యువతకు సీఎం రేవంత్ రెడ్డి గుడ్ న్యూస్ చెప్పారు. త్వరలోనే పలు జాబ్ నోటిషికేషన్లను టీజీపీఎస్సీ విడుదల చేస్తుందని తెలిపారు. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో వైభవంగా నిర్వహించిన తెలంగాణ ఆవిర్భావ వేడుకల్లో సీఎం రేవంత్‌రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. రాచరికాన్ని, పెత్తనాన్ని తెలంగాణ సమాజం ఎప్పటికీ సహించదన్నారు. "పుట్టుక నీది, చావు నీది.. బతుకంతా దేశానిది" అన్న ప్రజాకవి కాళోజీ నారాయణరావు మాటలను సీఎం స్మరించుకున్నారు. కాళోజీ స్ఫూర్తితోనే తాము అధికారం చేపట్టిన నాటి నుంచి రాష్ట్ర ప్రజల హితం కోసం నిరంతరం శ్రమిస్తున్నామని, తమది ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే ప్రభుత్వమన్నారు. ఎలాంటి

మిగతా 2వ పేజీలో..

## రాష్ట్రంలో కాంగ్రెస్‌కు తిరుగు లేదు

- తమతో పోటీకి దిగే ప్రత్యర్థులే లేరు
- రాష్ట్ర అభివృద్ధికి కేబినేట్ జట్టుగా పనిచేస్తోంది
- ధాన్యం సేకరణ వైఫల్యం మమ్మాటికీ బిజెపిదే
- మీడియతో డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క



2 లో..

# సంక్షేమం నుంచి సంక్షోభంలోకి

- పుష్కర తెలంగాణ కాస్తా ముష్కర తెలంగాణ
- తెలంగాణ భవన్‌లో బిఆర్ఎస్ నేత కెటిఆర్





**హైదరాబాద్, నీలగిరివార్త :**
తెలంగాణ భవన్‌లో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి, అమరవీరులకు నివాళులర్పించారు. అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించారు. అలాగే జయశంకర్ సార్ విగ్రహానికి పూలమాలలు వేసి, బీఆర్ఎస్ నేతలు నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు తెలంగాణ కళాకారులకు కేటీఆర్ సన్మానం చేశారు. అనంతరం పార్టీ శ్రేణులను ఉద్దేశించి మాట్లాడిన ఆయన.. రాష్ట్రంలోని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. ఒకప్పుడు అభివృద్ధి, సంక్షేమానికి ప్రతీకగా నిలిచిన తెలంగాణ ప్రస్తుతం సంక్షోభంలోకి నెట్టబడిందని అన్నారు. తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని ప్రజల్లో నింపేందుకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఎన్నో పాటలు రాశారని కేటీఆర్ గుర్తు చేశారు. ఉద్యమ ప్రస్థానంలో కేసీఆర్ అనేక పాత్రలు పోషించారని, తెలంగాణ సాధన కోసం తన జీవితాన్నే అంకితం చేశారని పేర్కొన్నారు. తెలంగాణ వచ్చుడో.. కేసీఆర్ సచ్చుడో" అనే నినాదంతో ముందుకు సాగి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించారని అన్నారు. కేసీఆర్ జీవిత గాథపై సినిమా తీయాలని

మిగతా 2వ పేజీలో..

## నాలుగు కోట్ల ప్రజల
# జాగీరు తెలంగాణ

- నీ అయ్య జాగీర్ కాదు మిస్టర్ పవన్
- తెలంగాణపై అక్కసు వెళ్లగక్కడమే తెలుసు
- పవన్ మీడియా వ్యాఖ్యలపై మండిపడ్డ పొన్నం



**హైదరాబాద్, నీలగిరివార్త :**
ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్ వ్యాఖ్యలపై తెలంగాణ కాంగ్రెస్ నేతలు తీవ్రంగా స్పందిస్తున్నారు. తెలంగాణ నాలుగు కోట్ల ప్రజల జాగీరు.. నీ అయ్యా జాగీరు కాదంటూ జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌పై రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మండిపడ్డారు. మంగళవారం హైదరాబాద్‌లో జనసేనాని పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలపై మంత్రి పొన్నం ప్రభాకర్ గాంధీభవన్ వేదికగా స్పందించారు. మిస్టర్ పవన్ కళ్యాణ్.. ఇది మా అయ్య జాగీరే అని పొన్నం స్పష్టం చేశారు. పవన్ కల్యాణ్ ఇక్కడికి వచ్చి పీకేదేంటని ఆయన ప్రశ్నించారు. పవన్ కల్యాణ్ పెయిడ్ ఆర్టిస్ట్ అని అభివర్ణించారు. తన దగ్గర డబ్బులు

మిగతా 2వ పేజీలో..



## జనసేన పుట్టిందే తెలంగాణలో

- ఇంకెంత కాలం ఆంధ్రావాళ్లను తిడతారు
- తెలంగాణపై తన ప్రేమ రాజకీయాలకు అతీతం
- మీడియా సమావేశంలో జనసేనాని పవన్ కళ్యాణ్

2 లో..



## మరోసారి ఉద్రిక్తత

- పశ్చిమ ఆసియాలో మళ్లీ యుద్ధ మేఘాలు
- కొలిక్కిరాని దౌత్యం
- చర్చలు నిలిపేస్తున్నామని ఇరాన్ ప్రకటన
- 'హార్ముజ్' జలసంధి పూర్తిగా మూసివేత

2 లో..



## కర్నాటక సిఎంగా నేడు డీకే ప్రమాణం

- ఆయనతో పాటు మరో 10మంది మంత్రులకు ఛాన్స్
- లోక్‌భవన్‌లో సాయంత్రం 4 గంటలకు కార్యక్రమం
- రాహుల్ సహా పలువురు కాంగ్రెస్ నేతల హాజరు

2 లో..

# సర్ ప్రక్రియపై అప్రమత్తంగా ఉండాలి

- కూటమి నేతలతో సమన్వయం చేసుకుని సాగాలి
- మన ఓట్లు తీసేందుకు గొడ్డలి పార్టీ కుట్ర చేసే యత్నం
- ప్రతి ఒక్కరూ సైకిల్ వాడాలి.. నేరుగా ప్రజలను కలవాలి
- పని చేయని వారిని నిర్మొహమాటంగా పక్కన పెట్టేస్తా
- ఎస్ఐఆర్‌పై వర్క్ షాప్‌లో చంద్రబాబు కీలక వ్యాఖ్యలు



**అమరావతి, నీలగిరివార్త :**
ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) సమయంలో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని తెదేపా ఎమ్మెల్యేలకు ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు, సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. జనసేన, భాజపాతో కలిసి సమన్వయం చేసుకొని 'సర్'ని పర్యవేక్షించాలన్నారు. తెదేపా ప్రధాన పార్టీగా ఉన్నందున పూర్తి అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. 'సర్'పై తెదేపా ఎమ్మెల్యేలకు చంద్రబాబు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ఎస్ఐఆర్‌పై వర్క్ షాప్‌లో ఏపీ సీఎం చంద్రబాబు కీలక వ్యాఖ్యలు చేశారు. శిక్షణ తరగతులకు హాజరుకాని నేతలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో 2002 తర్వాత ఓటర్ల జాబితా సవరణ జరుగుతోంది.మన ఓట్లు తీసేసి.. వాళ్ల ఓట్లు పెట్టేలా కుట్రలకు గొడ్డలి పార్టీ వెనుకాడదు. 'సర్' సమయంలో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి. మాకేం సంబంధం లేదన్నట్లుగా ఎంపీలు ఉంటే సరికాదు. జులై 14 లోపు ఓట్లు ఉండేలా చూసుకోకపోతే ఇబ్బందులు

మిగతా 2వ పేజీలో..

## 4న అఖిలపక్ష సమావేశం

**హైదరాబాద్, నీలగిరివార్త :** తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి, వారిని సముచిత రీతిలో గౌరవించేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీ ఈనెల 4న అన్ని పార్టీల ప్రతినిధులతో అఖిలపక్ష సమావేశం నిర్వహించనుంది. సచివాలయం 6వ అంతస్తులోని రూమ్ నెంబర్ 33లో 4వ తేదీ ఉదయం 11.30 గంటలకు ఈ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి హాజరై తమ విలువైన సలహాలు, అభిప్రాయాలు తెలిపేందుకు ఒక్కో పార్టీ నుండి ఇద్దరు ప్రతినిధులను నామినేట్ చేయాలని ప్రభుత్వం వివిధ రాజకీయ పార్టీలను కోరింది. ఈ పార్టీల ప్రతినిధులు 4వ తేదీ సమావేశానికి హాజరయ్యేందుకు సచివాలయంలోకి ఏవిధమైన ఇబ్బందులు లేకుండా ముందస్తుగా సచివాలయ చీఫ్ సెక్యూరిటీ అధికారి దేవీదాస్ (87126 66004 ) ను సంప్రదించాలని ఒక అధికారిక ప్రకటనలో తెలిపారు.

## తెలంగాణ నిరుద్యోగులకు శుభవార్త

**ఆర్అండ్‌బిలో 222 ఖాళీ ఇంజనీర్ల భర్తీ.. నోటిఫికేషన్ ఇచ్చిన టిజిపీఎస్సీ**

**హైదరాబాద్, నీలగిరివార్త :** తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ కీలక నోటిఫికేషన్ విడుదల చేసింది. రోడ్లు, భవనాల శాఖలో మొత్తం 222 ఖాళీల భర్తీకి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. 49 అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పోస్టులు, 19 ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ పోస్టులను భర్తీ చేయనున్నారు. అర్హులైన అభ్యర్థుల నుంచి జూన్ 18 నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులను స్వీకరించనున్నారు. ఎఇఇ పోస్టులకు జూలై 13 వరకు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉండగా, ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ పోస్టులకు జూలై 15 వరకు గడువు కల్పించారు. అభ్యర్థులు అధికారిక నోటిఫికేషన్‌లో పేర్కొన్న అర్హతలు, వయోపరిమితి, ఇతర నిబంధనలను పరిశీలించి దరఖాస్తు చేసుకోవాలని అధికారులు సూచించారు. రాత పరీక్షలను ఆగస్టు 10 నుంచి 17 వరకు నిర్వహించనున్నారు. పరీక్షల్లో ప్రతిభ కనబర్చిన అభ్యర్థులను తుది ఎంపికకు పరిగణలోకి తీసుకుంటారు. పూర్తి వివరాల కోసం అభ్యర్థులు కమిషన్ అధికారిక నోటిఫికేషన్‌ను పరిశీలించాలని సూచిస్తున్నారు.

## 91 మంది ఖైదీలకు ప్రభుత్వం క్షమాభిక్ష

**వారి ఉపాధికి తోడ్పాటు అందిస్తామన్న జైళ్లశాఖ డిజి**

**హైదరాబాద్, నీలగిరివార్త :** తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం 91 మంది ఖైదీలకు క్షమాభిక్ష మంజూరు చేసినట్లు జైళ్లశాఖ డీజీ సౌమ్యా మిశ్రా వెల్లడించారు. విడుదలవుతున్న వారిలో 85 మంది పురుషులు, ఆరుగురు మహిళలు ఉన్నారు. వీరిలో 38 మంది జైళ్ల శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పెట్రోల్ బంకుల్లో పని చేయడానికి ఆసక్తి చూపినట్లు డీజీ తెలిపారు. వారికి వెంటనే నియామక పత్రాలు అందజేయనున్నట్లు చెప్పారు. మిగిలిన 53 మంది వ్యవసాయం, స్వయం ఉపాధి రంగాల్లో స్థిరపడాలని నిర్ణయించుకున్నారని, వారికి కూడా అవసరమైన సహకారం అందిస్తామని వెల్లడించారు. అలాగే విడుదల అవుతున్న మహిళా ఖైదీల్లో నలుగురికి కుట్టు మిషన్లు అందజేసి ఉపాధి అవకాశాలు కల్పించనున్నట్లు తెలిపారు. విడుదల అవుతున్న వారు బాధ్యతాయుతంగా జీవించి సమాజంలో మంచి గుర్తింపు తెచ్చుకుంటే.. జైళ్ల శాఖ చేసిన కృషి ఫలించినట్లవుతుందని సౌమ్యా మిశ్రా పేర్కొన్నారు. గత ఏడాది కొత్త ప్రభుత్వం 213 మంది ఖైదీల విడుదలకు అనుమతి ఇవ్వగా, ఈసారి మరో 91 మందికి క్షమాభిక్ష మంజూరు చేసినట్లు ఆమె తెలిపారు.

## కారుణ్య నియామకాలకు కుమార్తెలూ అర్హులే

**సంచలన తీర్పు వెలువరించిన సుప్రీంకోర్టు**

**న్యూఢిల్లీ, నీలగిరివార్త :** కారుణ్య నియామకాలకు వివాహిత కుమార్తెలు కూడా అర్హులేనని సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. వివాహిత కుమార్తెను కుటుంబం నిర్వచనం నుంచి మినహాయించడం రాజ్యాంగ విరుద్ధమని స్పష్టం చేసింది. అలహాబాద్ హైకోర్టు తీర్పును కొట్టివేస్తూ, బాంబే హైకోర్టు తీర్పుతో ఏకీభవించింది. వివాహం కారణంగా అర్హత ఉన్న కూతురికి సామాజిక సంక్షేమ ప్రయోజనాలు లేకుండా చేయడం సరికాదని ధర్మాసనం అభిప్రాయపడింది. యూపీకి చెందిన ఒక వివాహిత మహిళ తన తల్లి మరణం తర్వాత రేషన్ షాప్ లైసెన్స్ కోసం దరఖాస్తు చేయగా, 'వివాహిత కూతురు' అనే కారణంతో నిరాకరించారు. ఈ నేపథ్యంలో సుప్రీంకోర్టు యూపీ అధికారులను నాలుగు వారాల్లో లైసెన్స్ ఇవ్వాలని ఆదేశించింది.

## భారత్‌లో ఎబోలా టెన్షన్..

**అప్రమత్తమైన భారత ప్రభుత్వం**

**న్యూఢిల్లీ, నీలగిరివార్త :** కాంగో, ఉగాండా తదితర ఆఫ్రికా దేశాల్లో ఎబోలా వ్యాధి వేగంగా విస్తరిస్తున్న తరుణంలో భారత ప్రభుత్వం అప్రమత్తమైంది. ఎబోలాలోని అత్యంత ప్రమాదకరమైన 'బుండిబుగ్యో' స్ట్రెయిన్ వేగంగా వ్యాపిస్తుండటంతో కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ తాజా గైడ్‌లైన్స్ జారీ చేసింది. ముఖ్యంగా డెమొక్రాటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో, ఉగాండా, దక్షిణ సుడాన్ దేశాలకు అత్యవసరమైతే తప్ప ప్రయాణాలు పెట్టుకోవద్దని భారతీయులను కోరింది. తాజా పరిస్థితులపై ప్రపంచ ఆరోగ్య సంస్థ తీవ్ర ఆందోళన వ్యక్తంచేసింది. దేశంలో ఇప్పటివరకు ఎబోలా (బుండిబుగ్యో స్ట్రెయిన్) కేసులు ఏవీ నమోదు కాలేదనీ, ప్రజలు భయపడాల్సిన అవసరం లేదని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. ముందస్తు జాగ్రత్తగా అన్ని అంతర్జాతీయ విమానాశ్రయాల్లో విదేశాల నుంచి వచ్చే ప్రయాణికులకు థర్మల్ స్క్రీనింగ్ తప్పనిసరి చేశారు.గత 21 రోజుల్లో ఎబోలా ప్రభావిత దేశాల నుంచి నేరుగా వచ్చిన వారు లేదా ఆ దేశాల మీదుగా ప్రయాణించి వచ్చిన వారు కచ్చితంగా స్వీయ నిర్బంధంలో ఉండాలని కేంద్ర ఆరోగ్య శాఖ సూచించింది. సాయం కోసం వెంటనే కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ హెల్ప్‌లైన్ నంబర్ '1075' కు కాల్ చేయాలని విజ్ఞప్తి చేసింది.

## సీబీఎస్ఈ ఆన్‌స్క్రీన్ మార్కింగ్ వివాదం

**నివేదిక కోరిన కేంద్ర ప్రభుత్వం**

**న్యూఢిల్లీ, నీలగిరివార్త :** సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ ఆన్–స్క్రీన్ మార్కింగ్‌కు సంబంధించిన వివాదం మరింత ముదురుతోంది. కోఎంప్ట్ ఎడ్యుటెక్ సంస్థకు కాంట్రాక్ట్ కేటాయించిన విధానంపై సీబీఎస్ఈ నుంచి కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ పూర్తి నివేదిక కోరింది. ఈ వ్యవహారంలో అవకతవకలు జరిగాయని తేలితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది.కోఎంప్ట్‌కు కాంట్రాక్టును కేటాయించేటప్పుడు అనుసరించిన విధానాలు, నిర్ణయం తీసుకునే ప్రక్రియలో పాల్గొన్న అధికారులతో సహా, టెండర్ ప్రక్రియకు సంబంధించిన పూర్తి వివరాలను అందించాలని సీబీఎస్ఈని కోరింది. తొలిసారిగా అమలు చేసిన ఆన్–స్క్రీన్ మార్కింగ్‌విధానంపై విద్యార్థులు, తల్లిదండ్రుల నుంచి వేల ఫిర్యాదులు వచ్చాయి. కొన్ని సమాధాన పత్రాలు సరిగా స్కాన్ కాకపోవడం, పేజీలు కనిపించకపోవడం, మార్కుల లెక్కల్లో పొరపాట్లు చోటుచేసుకున్నాయనే ఆరోపణలు వెల్లువెత్తాయి. కొన్ని వేల జవాబు పత్రాలను తిరిగి మాన్యువల్‌గా మూల్యాంకనం చేయాల్సి వచ్చింది . వివాదం రాజకీయ రంగు కూడా పులుముకుంది. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ తీవ్ర ఆరోపణలు చేశారు.

# కర్నాటక సిఎంగా నేడు శివకుమార్ ప్రమాణం

- ఆయనతో పాటు మరో పదిమంది మంత్రులకు అవకాశం
- లోక్‌భవన్‌లో సాయంత్రం 4గంటలకు ప్రమాణ కార్యక్రమం
- రాహుల్ సహా పలువురు కాంగ్రెస్ నేతల హాజరు



**బెంగళూరు, నీలగిరివార్త డెస్క్ :** కర్ణాటక ముఖ్యమంత్రిగా కాంగ్రెస్ సీనియర్ నేత డీకే శివకుమార్ 3న బుధవారం ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఆయనతో పాటు మరో 10 మంది మంత్రులుగా ప్రమాణం చేయనున్నట్టు సమాచారం. ఢిల్లీలో కాంగ్రెస్ అధిష్ఠానంతో డీకే శివకుమార్, ఆపద్ధర్మ ముఖ్యమంత్రి సిద్ధరామయ్య మంగళవారం చర్చలు జరిపిన అనంతరం తొలివిడత క్యాబినెట్ కూర్పునకు సంబంధించిన కసరత్తు పూర్తయినట్టు చెబుతున్నారు. కొద్ది రోజుల వ్యవధిలోనే మంత్రివర్గ విస్తరణ కూడా ఉంటుందని ఆ వర్గాలు తెలిపాయి. బెంగళూరులోని లోక్‌భవన్‌లో బుధవారం సాయంత్రం 4.05 గంటలకు ప్రమాణస్వీకారం ఉంటుంది. పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ, పలువురు సీనియర్ నేతలు పాల్గొంటారు. డీకే శివకుమార్‌తో పాటు ప్రమాణస్వీకారం చేసేవారిలో..కేజే జార్జ్, జి.పరమేశ్వర, రామలింగా రెడ్డి, కృష్ణ బైరేగౌడ, యూటీ ఖదెర్, మల్లనగౌడ బసనగౌడ పాటిల్, సతీష్ జార్కిహోళి, ప్రియాంక్ ఖర్గే, యతీంద్ర సిద్ధరామయ్య, లక్ష్మీ బెబ్బాల్కర్‌లు ఉన్నారు.పరిమిత అతిథుల సమక్షంలో నిరాడంబరంగా ఈ కార్యక్రమం నిర్వహించాలనుకుంటున్నట్లు శివకుమార్ తెలిపారు. పార్టీ కార్యకర్తగా ప్రస్థానాన్ని మొదలుపెట్టిన తాను సీఎం స్థాయికి ఎదగడం వెనక గాంధీ కుటుంబం ఉందని డీకే శివకుమార్ పేర్కొన్నారు. ఒక యువ కార్యకర్తగా తనలోని సామర్థ్యాన్ని దివంగత పీఎం రాజీవ్ గాంధీ గుర్తించారని అన్నారు. జీవితాన్ని ఏవిధంగా ప్రజా సేవకు అంకితం చేయాలి, ప్రజల హక్కుల కోసం ఎలా పోరాడాలి అనే ఎన్నో విషయాలపై తనకు మార్గదర్శనం చేశారన్నారు. రాజకీయ జీవితం క్లిష్ట దశల్లో ఉన్నప్పుడు సోనియాగాంధీ అందించిన మద్దతే తనను ముందుకు నడిపిందన్నారు. రాహుల్ గాంధీ నుంచి ప్రజాస్వామ్య విలువలు, అన్యాయాన్ని వ్యతిరేకించే వైఖరిని నేర్చుకున్నానని పేర్కొన్నారు.

## రాష్ట్రంలో కాంగ్రెస్‌కు తిరుగు లేదు

**మీడియాతో డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క**



**ఖమ్మం, నీలగిరివార్త :** ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్)పై మీడియా దృష్టి పెట్టాలని.. ఓట్లు గల్లంతు కాకుండా చూసుకోవాలని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ప్రతి ఒక్కరూ సర్ మ్యాపింగ్‌పై దృష్టి పెట్టాలన్నారు. తెలంగాణ అవతరణ వేడుకల అనంతరం ఆయన మీడియాతో చిట్‌చాట్‌గా మాట్లాడారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రత్యర్థులే లేరని వ్యాఖ్యానించారు. 'రైతు వ్యతిరేక పార్టీ భాజపానే. పని చేసే పార్టీలకు ప్రచారం అవసరం లేదు. అసెంబ్లీ, ఎంపీ, మున్సిపల్ ఎన్నికల్లో మా సత్తా చూపించాం. జిల్లా పరిషత్ ఎన్నికలపై ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని భట్టి విక్రమార్క తెలిపారు. ఇకపోతే తెలంగాణ రాష్ట్రంలో జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, వారికి ఇళ్ల స్థలాలు, ఇళ్లు కేటాయించే అంశంపై ప్రభుత్వం చాలా బలంగా ఉందని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ప్రస్తుత తెలంగాణ మంత్రివర్గం రాష్ట్ర ప్రయోజనాల కోసం ఒక టీమ్‌లా అద్భుతంగా పనిచేస్తోందని డిప్యూటీ సీఎం కొనియాడారు. అందరి లక్ష్యం తెలంగాణ అభివృద్ధి మాత్రమేనని, క్షేత్రస్థాయిలో పనిచేసే పార్టీలకు ఎలాంటి ఆర్భాటపు ప్రచారాలు అవసరం లేదని, ప్రజలకు సేవ చేయడమే తమ మొదటి ప్రాధాన్యతని స్పష్టం చేశారు.

## మరోసారి తీవ్రస్థాయికి ఉద్రిక్తతలు

- పశ్చిమ ఆసియాలో మళ్లీ యుద్ధ మేఘాలు
- కొలిక్కిరాని దౌత్యపరమైన ప్రయత్నాలు
- చర్చలు నిలిపేస్తున్నామని ఇరాన్ ప్రకటన
- 'హార్ముజ్' జలసంధి పూర్తిగా మూసివేత

**న్యూఢిల్లీ, నీలగిరివార్త :** పశ్చిమ ఆసియాలో ఉద్రిక్తతలు మరోసారి తీవ్రస్థాయికి చేరుకున్నాయి. లెబనాన్‌లో ఇజ్రాయెల్ తన సైనిక చర్యలను మరింత విస్తృతం చేయడాన్ని నిరసిస్తూ.. అమెరికాతో మధ్యవర్తుల దౌత్య చర్చలను ఇరాన్ సోమవారం రద్దు చేసుకుంది. ఈ మేరకు ఇరాన్ అధికారిక వార్తా సంస్థ 'తస్నిమ్' ఒక ప్రకటన విడుదల చేసింది. పశ్చిమ ఆసియాలో యుద్ధాన్ని ముగించడానికి దౌత్య ప్రయత్నాలు పూర్తిగా స్తంభించిపోవడంతో ఇరాన్ చర్చల బృందం ఈ కఠిన నిర్ణయం తీసుకున్నట్లు సదరు వార్తా సంస్థ పేర్కొంది. ఈ చర్చల నిలిపివేతపై ఇరాన్ ప్రతినిధులు స్పందిస్తూ.. 'లెబనాన్‌లో ఇజ్రాయెల్ నిరంతరం సాగిస్తున్న అకృత్యాల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నాం. కాల్పుల విరమణ ఒప్పందానికి లెబనాన్ అంశం ఒక ముఖ్యమైన ముందస్తు షరతు. కానీ ఇప్పుడు లెబనాన్ సహా అన్ని రంగాలలోనూ ఈ కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఇజ్రాయెల్ ఉల్లంఘించింది. అందుకే మధ్యవర్తుల ద్వారా అమెరికాతో జరుపుతున్న చర్చలను, పత్రాల మార్పిడిని ఇరాన్ బృందం తాత్కాలికంగా నిలిపివేస్తోంది' అని తస్నిమ్ నివేదించింది. అమెరికాతో దౌత్య సంబంధాలు తెంచుకోవడంతో పాటు, ఇరాన్ తన కూటమి దేశాలతో కలిసి 'స్ట్రెయిట్ ఆఫ్ హార్ముజ్'ను పూర్తిగా స్తంభించిపోయేలా చేయడానికి కార్యాచరణ సిద్ధం చేసినట్లు ప్రకటించింది.దీనితో పాటు ఎర్రసముద్రంలోని 'బాబ్ ఎల్ మండేబ్'జలసంధిలోనూ ఇతర వ్యూహాత్మక పంథాలను అస్త్రాలుగా మార్చి, ఇజ్రాయెల్, దానికి మద్దతు ఇస్తున్న దేశాలను ఆర్థికంగా, సైనికంగా 'శిక్షించాలని' ఇరాన్ కూటమి నిర్ణయించింది.

## జనసేన పుట్టిందే తెలంగాణలో

- తెలంగాణపై తన ప్రేమ రాజకీయాలకు అతీతం
- మీడియాతో జనసేనాని పవన్ కళ్యాణ్



**హైదరాబాద్, నీలగిరివార్త :** తెలంగాణలో జనసేన పార్టీ ఉంటుందని ఆ పార్టీ అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రకటించారు. తెలంగాణలో పోటీ చేస్తామని ఆయన కుండ బద్దలు కొట్టారు.మంగళవారం జూబ్లీహిల్స్‌లోని జనసేన పార్టీ కార్యాలయంలో పవన్ కల్యాణ్ మంగళవారం విలేకర్ల సమావేశంలో పవన్ మాట్లాడారు. దేశంలో అంతర్భాగం తెలంగాణ అని స్పష్టం చేశారు. తెలంగాణను వ్యతిరేకించిన వారే.. పదవుల్లో ఉన్నారని.. ఎమ్మెల్యేలు అయ్యారని పవన్ వివరించారు. తెలంగాణ అంటే గౌరవం ఉంది కనుకే కొండగట్టు ఆలయానికి కోట్ల రూపాయిలు విరాళంగా ఇచ్చామన్నారు. మీ తాటాకు చప్పుళ్లకు జనసేన పార్టీ భయపడదన్నారు. భయపడేవాడినే అయితే పార్టీ పెడతానా? అని ప్రశ్నించారు. తెలంగాణకు ద్రోహం జరిగితే మొట్టమొదట గొంతులేపేది జనసేన పార్టీనే అని స్పష్టం చేశారు. ఏం చేసినా ఓట్ల కోసం కాదు.. తనకు తెలంగాణపై ప్రేమ, మమకారం ఉన్నాయన్నారు. గుంటూరులో టీఆర్ఎస్ కార్యాలయం పెడితే స్వాగతించామని గుర్తు చేశారు. ఆంధ్రప్రదేశ్‌లోనే కాదు.. ఇక్కడ ఏమైనా చేస్తే తాను సీఎం అయిపోతానా? అని పవన్ కల్యాణ్ ప్రశ్నించారు. తెలంగాణను తానెప్పుడు అవమానించానని ఆయన స్థానిక నేతలను ప్రశ్నించారు.

## సర్ ప్రక్రియపై అప్రమత్తంగా ఉండాలి

**మొదటిపేజీ తరువాయి..**

ఎదురవుతాయి.పార్టీ ఉంటేనే ప్రభుత్వం వస్తుందనే బాధ్యతతో ప్రతి ఒక్కరూ పని చేయాలన్నారు. సైకిల్ పవర్ చూపించేందుకు ప్రతి ఒక్కరూ ఎలక్ట్రిక్ సైకిల్ వాడండి. దీని వల్ల ఖర్చు సున్నా.. ఆరోగ్యానికి ఆరోగ్యం. ఎలక్ట్రిక్ సైకిల్‌పై వీలైనన్ని ఎక్కువ ఇళ్లకు తిరుగుదాం. ఈ నెల 4న ఎన్డీయే సమావేశం తర్వాత భవిష్యత్ కార్యాచరణ చేపడతాం. 2024లో కూటమికి వచ్చిన ఓట్ల కంటే వచ్చే ఎన్నికల్లో పెరగాలి. ప్రతి బుధవారం పార్టీ క్యాలెండర్ తప్పనిసరిగా అమలు కావాలని చంద్రబాబు దిశానిర్దేశం చేశారు.

## నాలుగు కోట్ల ప్రజల జాగీరు తెలంగాణ

**మొదటిపేజీ తరువాయి..**

ఉంటే తాను కూడా పవన్‌తో ఒక క్యారెక్టర్ చేయిస్తానన్నారు. తెలంగాణపై పవన్ కళ్యాణ్ మరోసారి అక్కసు వెళ్లగక్కారంటూ మండిపడ్డారు. తెలంగాణ ఏర్పాటును వ్యతిరేకించిన వ్యక్తి పవన్ అని తెలిపారు. గద్దర్‌కు కారు కొనిచ్చా అని చెప్పినందుకు ముందు క్షమాపణ చెప్పాలంటూ పవన్‌ను మంత్రి పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు. చనిపోయిన వారి గురించి మాట్లాడాల్సిన అవసరం ఏంటని ఏపీ డిప్యూటీ సీఎంను ఆయన సూటిగా ప్రశ్నించారు. తనకి ఆంధ్రాలోనే దిక్కు లేదని పవన్ చెప్పుకున్నాడని వ్యంగ్యంగా అన్నారు. ఉద్యమ సమయంలో కూడా ఆంధ్రా వాళ్ళని మేం ఏం అనలేదని పేర్కొన్నారు. మేం ఆంధ్రా వాళ్ళని ఏదో అన్నట్టు పవన్ కళ్యాణ్ అబద్దాలు చెబుతున్నాడంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్లమెంటులో ఏ బిల్లు చేసినా తలుపులు మూసే పాస్ చేస్తారని మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పుకొచ్చారు. కొండగట్టుకు ఇచ్చిన పైసలు మీ అయ్యా జాగీరా? అని సందేహం వ్యక్తం చేశారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం రోజు మీటింగ్ పెట్టడం గెలకడం కాదా? అంటూ అసహనం వ్యక్తం చేశారు. పవన్ కళ్యాణ్ తిరిగితే జనాలు వస్తారు కానీ ఓట్లు వేయరని ఎద్దేవా చేశారు.

## అదుపుతప్పి కారు బోల్తా - ఇద్దరు దుర్మరణం

**నాగర్ కర్నూల్, నీలగిరివార్త :** జిల్లాలో రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. జాతీయ రహదారిపై కారు అదుపు తప్పి బోల్తా పడిన ఘటనలో ఇద్దరు ప్రాణాలు కోల్పోగా ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. పోలీసులు తెలిపిన వివరాల్లోకి వెళితే.. వంగూరు గ్రామానికి చెందిన బాలు, ప్రవీణ్ మరో వ్యక్తి కారులో జడ్చర్ల–కోదాడ జాతీయ రహదారిపై వెళుతున్నారు. కల్వకుర్తి మండలం తాండ్ర గేటు సమీపంలో కారు అదుపుతప్పి బోల్తా పడింది. దీంతో బాలు, ప్రవీణ్ ప్రాణాలు కోల్పోయారు. మరో వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. గాయపడ్డ వ్యక్తిని దగ్గరలోని ఆస్పత్రికి తరలించారు. గాయపడ్డ వ్యక్తి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. పోలీసులు బాలు, ప్రవీణ్ మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

## ఆగమేఘాల మీద!

**మొదటిపేజీ తరువాయి..**

మీదుగా తేమతో కూడిన గాలులు బలపడుతుండటంతో రుతుపవనాల కదలిక వేగవంతమవుతోంది. దీని ప్రభావంతో కేరళతోపాటు తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేసింది. పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడే అవకాశముందని హెచ్చరించింది. అయితే రుతుపవనాలప్రారంభంతో పాటు పలు ప్రాంతాల్లో ప్రతికూల వాతావరణ పరిస్థితులు కూడా ఏర్పడే అవకాశముందనివాతావరణ శాఖ హెచ్చరించింది. దేశంలోని వాయువ్య, మధ్య, తూర్పు ప్రాంతాలతో పాటు దక్షిణ ద్వీపకల్ప ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఈదురుగాలుల వేగం గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వరకు ఉండవచ్చని అంచనా వేసింది. మరోవైపు, వాతావరణంలో ఏర్పడిన ఎల్‌నినో పరిస్థితుల వల్ల ఈసారి సాధారణం కంటే తక్కువ వర్షాలే కురుస్తాయని ఐఎండీ అంచనా వేసింది.

## త్యాగాలు, పోరాటాల ఫలితమే తెలంగాణ రాష్ట్రం

**మొదటిపేజీ తరువాయి..**

స్మరించుకోవాలని గవర్నర్ పిలుపునిచ్చారు. 'జననీ జన్మభూమిశ్చ స్వర్గాదపి గరీయసీ' అనే సూక్తిని ప్రస్తావిస్తూ, జన్మభూమి స్వర్గం కంటే గొప్పదని పేర్కొన్నారు. తెలంగాణ శతాబ్దాల నాటి సంస్కృతి, సంప్రదాయాలు, గ్రామీణ వ్యవసాయ వారసత్వం రాష్ట్ర అసలైన జీవనాడిగా నిలిచాయని గవర్నర్ అన్నారు. కాకతీయుల కాలం నాటి గొలుసుకట్టు చెరువుల నుంచి నేటి ఆధునిక సాగునీటి ప్రాజెక్టుల వరకు రైతాంగం చేసిన కృషి తెలంగాణను సస్యశ్యామలం చేసిందని కొనియాడారు. వ్యవసాయ రంగంతో పాటు ఐటీ, ఫార్మా, స్టార్టప్ తదితర రంగాల్లో తెలంగాణ అంతర్జాతీయ గుర్తింపు సాధించడం గర్వకారణమని ఆయన పేర్కొన్నారు. రాజ్యాంగ విలువలు, 'సర్వే భవంతు సుఖినః' అనే ఆదర్శ స్ఫూర్తితో గ్రామీణాభివృద్ధి, పట్టణాభివృద్ధి, అన్ని వర్గాల సంక్షేమం, నగరాల ఆధునికీకరణ సమపాళ్లలో సాగుతూ సుసంపన్న తెలంగాణ నిర్మాణం జరగాలని గవర్నర్ ఆకాంక్షించారు.దతెలంగాణ రాష్ట్రం మరింత అభివృద్ధి సాధించి దేశ ప్రగతిలో కీలక పాత్ర పోషించాలని గవర్నర్ ఆకాంక్షించారు.

## సంక్షేమం నుంచి సంక్షోభంలోకి

**మొదటిపేజీ తరువాయి..**



ఒక దర్శకుడు తనను కలిసిన సందర్భాన్ని కేటీఆర్ ప్రస్తావించారు. కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తయిన తర్వాత ఆలోచిద్దామని కేసీఆర్ చెప్పారని, తెలంగాణ ఆవిర్భావం అనేది అన్ని ప్రతికూల పరిస్థితులను ఛేదించి సాధించిన చారిత్రక విజయమని ఆ దర్శకుడు అభిప్రాయపడ్డారని తెలిపారు.కేసీఆర్ అనే మూడు అక్షరాల ముందు 'ముఖ్యమంత్రి' అనే పదవి చాలా చిన్నదిగా కనిపిస్తుందని ఆయన వ్యాఖ్యానించినట్లు చెప్పారు. ప్రస్తుతం రాష్ట్ర పరిస్థితులపై ఆందోళన వ్యక్తం చేసిన కేటీఆర్.. 'పుష్కర తెలంగాణ ఇప్పుడు ముష్కరుల తెలంగాణగా మారిపోయింది. నిష్ఫల తెలంగాణగా మారిపోయింది' అని విమర్శించారు. తెలంగాణ సాధన కోసం పదవిని మాత్రమే కాదు.. అవసరమైతే ప్రాణత్యాగానికీ సిద్ధపడ్డ నాయకుడు కేసీఆర్ అని పేర్కొన్నారు. నల్లగొండ జిల్లాలో ఫ్లోరైడ్ సమస్యతో బాధపడిన ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించి వేలాది కుటుంబాల కష్టాలను తీర్చిన నాయకుడు కేసీఆర్ కాదా అని ప్రశ్నించారు. రాష్ట్ర అభివృద్ధికి ఆయన చేసిన కృషిని కొందరు ఉద్దేశపూర్వకంగా విస్మరిస్తున్నారని ఆరోపించారు. రాజకీయ పరిస్థితులపై స్పందిస్తూ.. 2014, 2018 ఎన్నికల్లో బీఆర్ఎస్ ఒంటరిగానే విజయం సాధించిందని, 2023 ఎన్నికల్లో కూడా ఒంటరిగానే పోటీ చేసి స్వల్ప తేడాతో ఓడిపోయిందని కేటీఆర్ పేర్కొన్నారు. కాంగ్రెస్ అడ్డదారిలో అధికారంలోకి వచ్చిందని, రాష్ట్రాన్ని వెనక్కినెట్టే విధంగా పాలన సాగుతోందన్నారు.

## తెలంగాణ కోటి రత్నాల వీణ

**మొదటిపేజీ తరువాయి..**

న్యాయ పరమైన సమస్యలు లేకుండా, అత్యంత పారదర్శకంగా ఇప్పటివరకు 67 వేలకు పైగా ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేశామన్నారు. పేదలకు సొంతింటి కలను సాకారం చేయడం తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని సీఎం పేర్కొన్నారు. తెలంగాణ ఖ్యాతిని ప్రపంచానికి చాటిచెప్పేలా ఎదగాలని ఆశాభావం వ్యక్తం చేశారు.సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేసేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని సీఎం తెలిపారు. జలయజ్ఞంలో చేపట్టిన ప్రాజెక్టులు పదేళ్లకు పైగా పెండింగ్‌లో ఉన్నాయని, తుమ్మిడిహెట్టి ప్రాజెక్టు నిర్మాణానికి మళ్లీ కృషి చేస్తున్నామని చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు మరమ్మతులు చేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు చెప్పారు. ఒకేసారి రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేసి రైతులను రుణ విముక్తి చేశామని సీఎం తెలిపారు.మహిళలను కోటీశ్వరులుగా చేసేందుకు ప్రణాళికలు వేస్తున్నట్లు రేవంత్ రెడ్డి తెలిపారు.

**గన్‌పార్క్ వద్ద నివాళులు**

సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల కోసం రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేసింది. సీఎం రేవంత్ రెడ్డి ముందుగా అసెంబ్లీ సమీపంలోని గన్‌పార్క్ వద్ద అమరవీరుల స్థూపానికి నివాళులు అర్పించారు. అనంతరం సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి తెలంగాణ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUBLICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/31957/2009. Cell No : 96765 49223.

# బంజారా కాలనీలో లో-వోల్టేజ్ సమస్య పరిష్కారం

## 5వ వార్డు కౌన్సిలర్ శ్రీకన్య సేవ్య నాయక్

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ బంజారా కాలనీలో గత కొంతకాలంగా నెలకొన్న తక్కువ వోల్టేజ్ (లో-వోల్టేజ్) విద్యుత్ సమస్యకు తక్షణ పరిష్కారం లభించింది. కాలనీ ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, 5వ వార్డు కౌన్సిలర్ శ్రీకన్య సేవ్య నాయక్ ప్రత్యేక చొరవ తీసుకున్నారు.?మంగళవారం ఆమె విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ (ఏఈ) తో పాటు ఎలక్ట్రికల్ సిబ్బందిని స్వయంగా సంఘటనా స్థలానికి తీసుకెళ్లి క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపారు. సమస్య తీవ్రతను గుర్తించిన అధికారులు, కౌన్సిలర్ సమక్షంలోనే తక్షణ చర్యలు చేపట్టి లో-వోల్టేజ్ సమస్యను పూర్తిగా పరిష్కరించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ శ్రీకన్య సేవ్య నాయక్ మాట్లాడుతూ... ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా తాము ముందుకు సాగుతున్నామని స్పష్టం చేశారు. కాలనీ వాసులకు ఎలాంటి మౌలిక వసతుల ఇబ్బందులు లేకుండా నిరంతరం అందుబాటులో ఉంటామని, విద్యుత్ సమస్యకు త్వరితగతిన స్పందించి పరిష్కరించిన విద్యుత్ శాఖ అధికారులకు, సిబ్బందికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు. సమస్య పరిష్కారం పట్ల కాలనీ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ కౌన్సిలర్ కి ధన్యవాదాలు తెలిపారు.?ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఏఈ , ఎలక్ట్రికల్ సిబ్బంది, స్థానిక యువకులు మరియు బంజారా కాలనీ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# కొండ భీమనపల్లిలో ఉచిత కంటి వైద్య శిబిరం ప్రారంభం

**గ్రామీణ ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి**

**మునుకుంట్ల వెంకట్ రెడ్డి, తిరుమల్ రెడ్డి**

**రేపటి అధికారిక కార్యక్రమానికి ప్రముఖుల హాజరు**

**దేవరకొండ నీలగిరి వార్త**

గ్రామీణ ప్రాంతాల్లోని పేద ప్రజల కంటి వెలుగుల కోసం శంకర నేత్రాలయం ఎమ్ఈఎస్యు (పుట్టపర్తి) మరియు ఎమ్ వీ ఆర్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో కొండ భీమనపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన ఉచిత కంటి నేత్ర చికిత్స శిబిరం ఘనంగా ప్రారంభమైంది.?ఈ సందర్భంగా ఎమ్ వీ ఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు మునుకుంట్ల వెంకట్ రెడ్డి, మునుకుంట్ల తిరుమల్ రెడ్డి మాట్లాడుతూ.. కంటిచూపు సమస్యలతో బాధపడుతున్న నిరుపేదలకు నాణ్యమైన వైద్యం అందించాలనే ఉద్దేశంతోనే ఈ ఉచిత శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంత ప్రజలు, వృద్ధులు ఈ సువర్ణావకాశాన్ని పెద్ద ఎత్తున సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. అలాగే, రేపు అధికారికంగా నిర్వహించబోయే ప్రత్యేక కార్యక్రమంలో పలువురు ముఖ్యులు, ప్రముఖులు పాల్గొంటారని వారు వెల్లడించారు. ఈ



ప్రారంభోత్సవ కార్యక్రమంలో అమెరికా తెలుగు అసోసియేషన్ (ఆటా) మాజీ అధ్యక్షుడు భువనేష్ బుజ్జల (ఎన్నారై), ఎన్నారైలు ప్రవీణ్ పాలైడ్డి, వినయ్ లతో పాటు గ్రామ మాజీ సర్పంచ్ మునుకుంట్ల విద్యావతి వెంకటరెడ్డి, ప్రస్తుత సర్పంచ్ కొండ్రెడ్డి శ్రీను, రామ్ రెడ్డి మరియు స్థానిక గ్రామ ప్రముఖులు, ఫౌండేషన్ ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వేలాది అమరుల త్యాగఫలం.

**లక్షలాది ఉద్యమకారుల పోరాటం.**

**కోట్లాది ప్రజల ఆకాంక్ష వెలసి ఏర్పడిన స్వరాష్ట్రం.**

**నేనావత్ బాలు నాయక్**

**దేవరకొండ నీలగిరి వార్త**

అవమానాలు, అసమానతలను అంతం చేస్తూ, ఆత్మగౌరవమే ఊపిరిగా, స్వరాష్ట్రం కోసం అసువులు బాసిన అమరవీరులను స్మరించుకుంటూ నేడు దేవరకొండ పట్టణంలోని, ఆర్డీవో ఎంపీడీఓ, మున్సిపల్ కార్యాలయాలలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభ సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న దేవరకొండ ఎమ్మెల్యేనేనావత్ బాలు నాయక్ కోట్లాది తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధ్యం చేసిన సోనియమ్మ గారికి దేవరకొండ ప్రాంత ప్రజల తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు. తెలంగాణ సాధన కోసం ఎన్నో ఏళ్ల పాటు జరిగిన ఉద్యమాలు, ధర్నాలు, నిరాహార దీక్షలు, విద్యార్థుల పోరాటాలు, ఉద్యోగుల సమ్మెలు, అమరవీరుల త్యాగాలు, ఉద్యమకారుల అంకితభావం ఫలితంగానే నేడు మన తెలంగాణ రాష్ట్రం. తెలంగాణ ఉద్యమంలో ప్రతి గ్రామం పోరాడింది... ప్రతి కుటుంబం త్యాగం చేసింది... ప్రతి ఉద్యమకారుడు తన వంతు బాధ్యతను నిర్వర్తించాడు. వారి కృషి, త్యాగాలు చిరస్మరణీయం. ఈ సందర్భంగా



తెలంగాణ ఉద్యమకారులకు ,అమరవీరులకు, ప్రజా పోరాట యోధులకు వినమ్ర నివాళి అర్పించారు. ఈ ప్రజా ప్రతినిధులు, అధికారులు, యువజన కాంగ్రెస్ నాయకులు, కౌన్సిలర్లు, నియోజకవర్గ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# డిజిటల్ బ్యాంకింగ్‌తోనే వేగవంతమైన సేవలు: పోచంపల్లి అర్బన్ బ్యాంక్ చైర్మన్ తడక రమేష్

**ఓటీపీలు, పాస్‌వర్డ్‌లు ఎవరికీ చెప్పకండి..**

**ఖాతాదారులకు పోచంపల్లి బ్యాంక్ అధికారుల హితవు**

**దేవరకొండలో పోచంపల్లి అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ ఆధ్వర్యంలో ఖాతాదారుల మేధోమథనం**

**దేవరకొండ నీలగిరి వార్త**

పోచంపల్లి అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ దేవరకొండ శాఖ ఆధ్వర్యంలో ఖాతాదారుల సమావేశం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చైర్మన్ తడక రమేష్ , వైస్ చైర్మన్ భారత రాజేంద్ర ప్రసాద్ , బ్యాంక్ సీఈవో శ్రీ సీత శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఖాతాదారులకు మొబైల్ బ్యాంకింగ్ సేవలు, నాణ్యమైన ఖాతాదారుల సేవలు, ఇంటిగ్రేటెడ్ బ్యాంకింగ్ ఛానెల్స్, డిజిటల్ బ్యాంకింగ్ లావాదేవీలు, సైబర్ భద్రతపై అవగాహన కల్పించారు. బ్యాంకింగ్ సేవలను సురక్షితంగా వినియోగించుకోవడం, ఓటీపీలు, పాస్‌వర్డులు మరియు ఇతర గోప్య సమాచారాన్ని ఎవరికీ తెలియజేయరాదని సూచించారు. అలాగే పెన్షన్ ఖాతాల ప్రయోజనాలు, డిపాజిట్ పథకాలు, రుణ సదుపాయాలు మరియు బ్యాంకు అందిస్తున్న వివిధ సేవల గురించి వివరించారు. ఖాతాదారులు డిజిటల్ సేవలను విస్తృతంగా వినియోగించుకోవాలని కోరారు. ఈ సమావేశంలో బ్యాంకు సిబ్బంది మరియు ఖాతాదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# సదాచార్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బెలిదె శ్రీనివాసులు కు సన్మానం

**నీలగిరి వార్త, సూర్యాపేట**

సూర్యాపేట పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులుగా ఎన్నికైన బెలిదె శ్రీనివాసులు రాధ దంపతులను సదాచార్ ట్రస్ట్ కన్వీనర్ ఈగ దయాకర్ గుప్త ఆధ్వర్యంలో సదాచార్ ట్రస్ట్ కార్యాలయం నందు ఘనంగా సన్మానించారు.. ఈ కార్యక్రమంలో పలువురు సదాచార్ ట్రస్ట్ సభ్యులు, ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈగ దయాకర్ గుప్తా మాట్లాడుతూ సేవా తత్పరులు, సౌమ్యులు, సమయం, నైపుణ్యత, ఆర్థిక వనరులు కలిగి, ఇప్పటికే సేవారంగంతో పాటు అటు ఆధ్యాత్మిక రంగంలో కూడా సేవలు అందిస్తున్నటువంటి బెలిదె శ్రీనివాసులు ఆర్యవైశ్య సంఘం యొక్క బలోపేతానికి కృషి చేయాలని అన్నారు. సూర్యాపేట పట్టణ ఆర్యవైశ్య ప్రముఖుల సహకారంతో నిరుపేద ఆర్యవైశ్యులకు సేవలు అందించాలని తమ మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా ముందుగా కర్మకాండ భవన నిర్మాణానికి అందరి సహకారంతో ముందడుగు వేయాలని అన్నారు. వివాహం చేసుకునే నిరుపేద ఆర్యవైశ్య వధువుకు తమ వంతు సహాయం చేయాలని అన్నారు. జగన్మాత మన కులదైవం వాసవి మాత ఆశీస్సులు ఎల్లప్పుడూ బెలిదె శ్రీనివాసులు పై ఉండాలని ఆయన అన్నారు. వాసవి మాతా చేసిన త్యాగాన్ని గుర్తుంచుకొని ధర్మపరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ ముందడుగు వేయాలని ఆయన ఈ సందర్భంగా అన్నారు. బెలిదె శ్రీనివాసులు తన పదవి కాలంలో సూర్యాపేట చరిత్రలో గుర్తుండే విధంగా ఆర్యవైశ్యులకు సేవలు అందించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సదాచార్ ట్రస్ట్ సభ్యులు మిర్యాల శివకుమార్, బొల్లం సురేష్, గుడిపాటి రమేష్, ఇల్లందుల జగన్, గోపారపు రాజు, ఆర్యవైశ్య నాయకులు ఉప్పల సత్యనారాయణ, రాచకొండ శ్రీనివాస్,



మిట్టపల్లి రమేష్, బిక్కుమళ్ల కృష్ణ, కంది బండ ఉమామేశ్వరరావు, గుండా వెంకన్న (సుమన్), డోగుపర్తి ప్రవీణ్, సోమ వెంకటేశ్వర్లు, సోమ ప్రవీణ్, బెలిదె శ్రీనాధ్, కందుకూరి శివశంకర్, కొండ్లె కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీడీవో కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేసిన ఎంపీడీవో

**దేవరకొండ నీలగిరి వార్త**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని దేవరకొండ ఎంపీడీవో కార్యాలయంలో జాతీయ జెండాను ఎంపీడీవో ఎస్ డి డానియల్ జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమానికి దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ముఖ్యఅతిథిగా హాజరైనారు ఈ సందర్భంగా తెలంగాణ ఆవిర్భావం రాష్ట్ర అభివృద్ధి సంక్షేమ ఫలాలు ప్రజాపాలనపై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవరెడ్డి, కొండమల్లేపల్లి పి ఎస్ సి ఎస్ చైర్మన్ డాక్టర్ దూదిపాల వేణుధ రెడ్డి,మాజీ మున్సిపల్ చైర్మన్ అలంపల్లి నరసింహ, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కామాల వెంకటయ్య గౌడ్, మారపాకుల సురేష్ గౌడ్, హనుమంత్ వెంకటేష్ గౌడ్, పున్న వెంకటేశ్వర్లు,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా పోచంపల్లి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు కొండమల్లేపల్లి శాఖ ద్వితీయ వార్షికోత్సవం

**బ్యాంకు సేవలను ప్రజలు, రైతులు, వ్యాపారులు సద్వినియోగం చేసుకోవాలి: బ్యాంకు చైర్మన్ తడక రమేష్**

**610 కోట్లకు పైగా వ్యాపారంతో ముందంజలో పోచంపల్లి బ్యాంక్**

**ఖాతాదారుల సమావేశంలో పాల్గొన్న బ్యాంకు సీఈఓ, వైస్ చైర్మన్**

**దేవరకొండ నీలగిరి వార్త**

పోచంపల్లి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు కొండమల్లేపల్లి శాఖ రెండవ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం బ్యాంకు ప్రాంగణంలో ఖాతాదారుల సమావేశాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బ్యాంకు చైర్మన్ తడక రమేష్, సీఈఓ శ్రీ సీత శ్రీనివాస్, వైస్ చైర్మన్ శ్రీ భారత రాజేంద్ర ప్రసాద్ హాజరయ్యారు.?ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో బ్యాంకు చైర్మన్ శ్రీ తడక రమేష్ మాట్లాడుతూ.. ప్రస్తుతం బ్యాంకు 22 శాఖల ద్వారా రూ. 610 కోట్లకు పైగా వ్యాపారాన్ని నిర్వహిస్తూ అద్భుతమైన ప్రగతి పథంలో దూసుకుపోతోందని హర్షం వ్యక్తం చేశారు. ఈ మొత్తం వ్యాపారంలో కొండమల్లేపల్లి శాఖ ముందంజలో ఉండటం అభినందనీయమన్నారు. మల్లేపల్లి గ్రామ ప్రజలు, ఖాతాదారులు బ్యాంకులో మరిన్ని ఫిక్సడ్ డిపాజిట్లు చేసి, రుణ సదుపాయాలను వినియోగించుకుంటూ ఆర్థికంగా ఎదగాలని ఆయన కోరారు. బ్యాంకులో అందుబాటులో ఉన్న వివిధ రకాల సేవలైన పెన్షన్ అకౌంట్లు, సేవింగ్స్ ఖాతాలు, గోల్డ్ లోన్లు, ఏటీఎం కార్డులు, నెఫ్ట్/ఆర్టీజీఎస్ సౌకర్యం, చెక్‌బుక్, యూపీఐ సేవలు, మొబైల్ బ్యాంకింగ్‌తో పాటు ప్రభుత్వ బీమా పథకాలైన పీఎంజేజేబీవై, పీఎంఎస్‌బీవై, జీజేపీఏ ఇన్సూరెన్స్ సేవల గురించి ఆయన ఖాతాదారులకు వివరంగా వివరించారు. రైతులు, వ్యాపారులు, అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ధ్యేయంగా బ్యాంకు ఉత్తమ సేవలను అందిస్తోందని తెలిపారు. రెండవ వార్షికోత్సవ సందర్భంగా కొండమల్లేపల్లి శాఖ ఖాతాదారులందరికీ బ్యాంకు సీఈఓ శ్రీ సీత శ్రీనివాస్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.?ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ సతీష్ పులిజాల, బ్యాంక్ అధికారులు పోలేపల్లి కోటయ్య, డింపుల్ సింగ్, రమావత్ సంతోష్, షైక్ రహీమా, సామలటి రమేష్, కోట సత్యనారాయణలతో పాటు ప్రముఖ ఖాతాదారులు పంపాటి శ్రీధర్, బండారు శ్రీకాంత్, కేశని లింగ రెడ్డి, ఊటుకూరి శ్రీనివాస్ రెడ్డి, కమిశెట్టి హరీష్, వాసికర్ల రమేష్ మరియు పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు, ఖాతాదారులు పాల్గొన్నారు.

# దేవరకొండలో తప్పిన ప్రమాదం





## విరిగిన విద్యుత్ స్తంభాన్ని యుద్ధప్రాతిపదికన తొలగించిన మున్సిపల్ చైర్ పర్సన్ సిబ్బంది

దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ పట్టణంలోని డిండి రోడ్డులో తృటిలో ఒక పెద్ద ప్రమాదం తప్పింది. డిండి రోడ్డు మార్గంలో వెళ్తున్న ఒక ట్రాక్టర్ అదుపుతప్పి రోడ్డు మధ్యలో ఉన్న సెంటర్ లైటింగ్ విద్యుత్ స్తంభాన్ని బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాద ధాటికి సదరు విద్యుత్ స్తంభం పూర్తిగా విరిగిపోయి, రోడ్డుపై పడే స్థితికి చేరుకోవడంతో తీవ్ర ప్రమాదకరంగా మారింది. ప్రమాద సమయంలో అక్కడ రాకపోకలు సాగిస్తున్న వాహనదారులు, స్థానికులు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు.?ఈ ప్రమాదంపై సమాచారం అందుకున్న మున్సిపల్ చైర్‌పర్సన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు తక్షణమే స్పందించారు. ప్రమాద తీవ్రతను గమనించిన ఆమె, ఏమాత్రం ఆలస్యం చేయకుండా మున్సిపల్ అధికారులను, సిబ్బందిని అప్రమత్తం చేశారు. స్వయంగా రంగంలోకి దిగి, యుద్ధప్రాతిపదికన విరిగిన స్తంభాన్ని రోడ్డుపై నుండి తొలగించేలా చర్యలు చేపట్టారు.?మున్సిపల్ సిబ్బంది సకాలంలో స్పందించి, ఆ ప్రమాదకర స్తంభాన్ని అక్కడి నుండి సురక్షితంగా తొలగించడంతో పెద్ద ప్రమాదం తప్పిందని స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా, ఇంత వేగంగా స్పందించి ముప్పును తప్పించిన మున్సిపల్ చైర్‌పర్సన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు గారిపై మరియు అధికారుల సమర్థతపై పట్టణ ప్రజలు, వాహనదారులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేస్తున్నారు.?ఈ సహాయక చర్యల కార్యక్రమంలో ?శానిటరీ ఇన్స్పెక్టర్ శంకర్ గౌడ్,?5వ వార్డు కౌన్సిలర్ నేనావత్, సుకన్య సేవ్యానాయక్,?మున్సిపల్ జవాన్లు శరత్, శ్రీకాంత్, శ్రీశైలం తదితర మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## కొండమల్లేపల్లి పిఏసిఎస్ కార్యాలయంలో జీనుగుల కొనుగోలు కేంద్రం ప్రారంభం

కొండమల్లేపల్లి పిఏసిఎస్ కార్యాలయంలో రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం సహకారంతో ఏర్పాటు చేసిన జీనుగుల కొనుగోలు కేంద్రాన్ని మార్కెట్ కమిటీ చైర్మన్ జమున మాధవ రెడ్డి, పిఏసిఎస్ ఛైర్మన్ డా. దుధిపాల వేణుధర్ రెడ్డి సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు జినుగల కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు వేమన్ రెడ్డి , పిఏసిఎస్ వైస్ ఛైర్మన్ విష్ణుమూర్తి , పిఏసిఎస్ డైరెక్టర్లు నేనావత్ శంకర్ నాయక్ , గ్యార శ్రీను , మారం అశోక్ , నాయిని ప్రభాకర్ రెడ్డి , గుండబోయిన శ్రీనివాస్ యాదవ్ , యాదగిరి రెడ్డి , నర్సమ్మ-బుచ్చయ్య , మార్కెట్ కమిటీ డైరెక్టర్ పెద్దిశెట్టి సుధాకర్ , సీనియర్ కాంగ్రెస్ నాయకులు లాలు నాయక్ ,కోట్ల జగదీష్ , తదితరులు పాల్గొన్నారు.రైతుల సంక్షేమం మరియు వ్యవసాయాభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని నాయకులు ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## దేవరకొండ ఆర్డిఓ ను మర్యాదపూర్వకంగా కలిసిన కౌన్సిలర్

దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ నూతన ఆర్డీవో గా ఇటీవల పదవి బాధ్యతలు చేపట్టిన ఆర్డీవో పద్మప్రియ ను మంగళవారం ఆర్డీవో కార్యాలయంలో 17వ వార్డు కౌన్సిలర్ పొట్ల మధు మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించి మొక్కను అందించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ ప్రజా ప్రతినిధిగా ప్రజా సమస్యలను పరిష్కరించి ప్రజల ఆధారాభిమానాలు పొందాలని తెలిపారు.



## మున్సిపల్ కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేసిన చైర్పర్సన్

దేవరకొండ నీలగిరి వార్త

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని దేవరకొండ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో జాతీయ జెండాను మున్సిపల్ చైర్ పర్సన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు ఎగురవేశారు. ఈ కార్యక్రమానికి దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ హాజరు కాగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ ఆకాంక్షలను నెరవేర్చడం కోసం సోనియాగాంధీ ప్రత్యేక తెలంగాణను జూన్ 2న ప్రకటించిందని ఆమె తెలిపారు. ప్రజల ఆకాంక్షల మేరకు ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెండవ ముఖ్యమంత్రిగా తెలంగాణ ఖ్యాతిని అభివృద్ధితో చేసి చూపిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మున్సిపల్ కమిషనర్ రామదుర్గారెడ్డి, కౌన్సిలర్లు కోఆప్షన్ సభ్యులు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## సూర్యాపేటలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం

### సీనియర్ జర్నలిస్టు బంటు కృష్ణకు అక్రిడేషన్ కార్డు ప్రదానం

నీలగిరి వార్త, సూర్యాపేట

తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 12 ఏళ్లు పూర్తయిన సందర్భంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలో నిర్వహించిన తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. అమర వీరులకు నివాళులర్పించిన అనంతరం జిల్లా యంత్రాంగం సంక్షేమ పథకాల లబ్ధిదారులకు కార్డులు, గుర్తింపు పత్రాలను అందజేసింది. ఈ కార్యక్రమంలో భాగంగా సీనియర్ జర్నలిస్టు, కవి, గోల్డ్ మెడలిస్టు, జిల్లా టియుడబ్ల్యూజే -- ఐజెయు కార్యదర్శి, అక్రిడేషన్ కమిటీ మెంబర్ బంటు కృష్ణ కు జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ అక్రిడేషన్ కార్డును అందజేశారు. మీడియా ప్రతినిధులకు అక్రిడేషన్ కార్డుల ప్రదానం ద్వారా వారి సేవలను ప్రభుత్వం గుర్తిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ వేడుకల్లో రాష్ట్ర టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి జిల్లా ఎస్పీ నరసింహ, ఇతర జిల్లా స్థాయి అధికారులు పాల్గొని అమర వీరుల త్యాగాలను స్మరించుకున్నారు. తెలంగాణ సాధనలో పాత్రికేయుల పాత్ర కీలకమని, ప్రజలకు నిజమైన సమాచారాన్ని అందించడంలో మీడియా నిర్వహిస్తున్న బాధ్యతను ప్రభుత్వం ఎప్పటికీ గుర్తిస్తుందని కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు అన్నారు.



## తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడమే ప్రజా ప్రభుత్వం లక్ష్యం : సర్పంచ్ దున్న శ్రీనివాస్.

నడిగూడెం నీలగిరి వార్తా ప్రతినిధి :

తెలంగాణ రాష్ట్రంలోని ప్రజల ఆకాంక్షలను నెరవేర్చటమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని నడిగూడెం గ్రామ సర్పంచ్ దున్నా శ్రీనివాస్ అన్నారు. మంగళవారం నడిగూడెం మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం మాట్లాడుతూ తెలంగాణను దేశంలోనే అభివృద్ధిలో నెంబర్ వన్ గా నిలిపేందుకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు.ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రత్యేక చొరవ చూపుతుందన్నారు.మంత్రి ఉత్తమ్,ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి లు హుజూర్ నగర్, కోదాడ నియోజకవర్గాలను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి యలక ఉమారాణి,ఉప సర్పంచ్ ఏలుగూరి నాగరాజు,వార్డు సభ్యులు దున్న శ్రీకాంత్,దున్న లింగయ్య,దున్నా మనిషా ప్రదీప్ ,పోలబోయిన విజయ నాగరాజు,బాణాల సతీష్ కుమార్,కాసాని సతీష్ శైలజ, గుండు మహేందర్ ప్రసాద్, కాసాని మాధవి గోపీనాథ్, షేక్ నాజియా రియాజ్,ప్రజా ప్రతినిధులు,మాజీ ప్రజా ప్రతినిధులు,గ్రామ పెద్దలు, విశ్రాంత ఉద్యోగులు, అంగన్వాడీ టీచర్లు,ఆశా కార్యకర్తలు,ఫీల్డ్ అసిస్టెంట్, పంచాయతీ సిబ్బంది, బిఆర్ఎస్,తెలుగుదేశం, సిపిఎం పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు..



## ఇరిగేషన్ శాఖ ఆద్వర్యంలో ఘనంగా తెలంగాణ ఆవిర్బావ దినోత్సవం

నీలగిరి వార్త, సూర్యాపేట

తెలంగాణ రాష్ట్ర సాధనలో తమ ప్రాణాలను సైతం లెక్కచేయని అమరవీరుల త్యాగం మరువలేనిదని ఇరిగేషన్ శాఖ చీఫ్ ఇంజనీర్ నాగభూషణ రావు అన్నారు. మంగళవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రధాన ఇంజనీర్ కార్యాలయం నందు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీరే వ్యవసాయానికి నీరే వ్యవసాయానికి జీవనాడి అనే లక్ష్యంతో ఇరిగేషన్ శాఖ రాష్ట్ర అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తోందని, చెరువుల పునరుద్ధరణ, సాగునీటి ప్రాజెక్టుల నిర్వహణ, నీటి వనరుల పరిరక్షణ ద్వారా రైతాంగ సంక్షేమానికి కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. తెలంగాణ మరింత అభివృద్ధి చెందేందుకు, ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు అందరం సమష్టిగా పనిచేద్దామని సూచించారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించడం ఆనందంగా ఉందన్నారు. రాష్ట్ర నిర్మాణంలో అమరుల త్యాగాలను స్మరించుకుంటూ, ఇరిగేషన్ శాఖ ద్వారా సాగునీటి రంగ అభివృద్ధికి, నీటి వనరుల సమర్థ వినియోగానికి అంకితభావంతో పనిచేస్తామని పునరుద్ఘాటిస్తున్నాను. తెలంగాణ ప్రగతి పథంలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తున్నాని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈఈ యాదగిరి, ఎన్ టి పి ఎ రాజ కుమారి, సీనియర్ అసిస్టెంట్ ఫసియోద్దిన్, ఎఈఈ పాండు, టి ఐ ఎన్ జి ఓ జిల్లా వైస్ ప్రెసిడెంట్ వాసు ప్రకాశ్, టి ఐ ఎన్ జి ఓ రవి, సిబ్బంది పాల్గొన్నారు.



## ఉరి వేసుకుని యువకుడి ఆత్మహత్య

గట్టుపల్, నీలగిరి వార్తా ప్రతినిధి, జూన్ 2 :

నల్గొండ జిల్లా గట్టుప్పల్ మండలం తెరటుపల్లి గ్రామంలో విషాద ఘటన చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం, బొట్ట మణిదీప్ (19) మంగళవారం మధ్యాహ్నం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు.సమాచారం అందుకున్న కుటుంబ సభ్యులు, స్థానికులు వెంటనే ఘటనాస్థలానికి చేరుకుని పోలీసులకు సమాచారం ఇచ్చారు. బొట్ట మణిదీప్ ఆత్మహత్యకు గల కారణాలను గుర్తించి పూర్తి స్థాయిలో దర్యాప్తు చేయాలని మృతుడి కుటుంబ సభ్యులు పోలీసులను కోరారు.ఘటనపై కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు స్థానిక ఎస్సై సంజీవరెడ్డి తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నల్గొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు విచారణలో తెలియాల్సి ఉంది.



## ఘనంగా తెలంగాణ ఆవిర్బవ దినోత్సవ కార్యక్రమం

నడిగూడెం నీలగిరి వార్తా ప్రతినిధి :

నడిగూడెంమండలం తెల్లబల్లి గ్రామం ప్రాథమిక సహకార సంఘశీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్బవ దినోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా సహకార సంగం చైర్మన్ జెండా ఎగరవేసి శుభాకాంక్షలు తెలిపారు. తదనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నో యేండ్లు శ్రమించి ఎంతో మంది ప్రాణత్యాగల ఫలితమే తెలంగాణ రాష్ట్రం.నేడు మన రాష్టం అభివృద్ధి బాటలో సాగుతుంది. ఎంతో సంపద వనరులు కలిగిన తెలంగాణ. రాష్టం ఏర్పాటు కాకముందు దోపిడీకి గురి అయ్యింది. ఇప్పుడు ఆ సంపద రాష్ట్ర అభివృద్ధి కి సహాయం పడుతుంది. ఇతర దేశాలకు దీటుగా తెలంగాణ రాష్టం అభివృద్ధి చెందే విదంగా ఉండాలని అన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ సరోజినీ రంగయ్య,ఉప సర్పంచ్ వీరబాబు,చైర్మన్ బుర్రా వెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్ కె. వీరయ్య,సి ఓ, రాజారావు,డైరక్ట్ ర్లు బి. అంజి, రవి,ఫిల్డ్ అసిస్టెంట్ సుధాకర్,బాబు,నారాయరావు, రామారావు, గోపి,ముతేష్ తదితరులు పాల్గొన్నారు.



# పత్యేక క్షమాభిక్షపై 91 మంది జీవిత ఖైదీల విడుదల;






### తెలంగాణ జైళ్ల శాఖ ద్వారా పునరావాసం, ఉపాధి సహాయం అందజేత

**మల్కాజ్గిరి నీలగిరి వార్త**

తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక క్షమాభిక్ష ప్రసాదించిన 91 మంది జీవిత ఖైదీల విడుదలను తెలంగాణ జైళ్లు c సంస్కరణల సేవల శాఖ ఈరోజు పూర్తి చేసింది. విడుదలైన ఖైదీలలో 85 మంది పురుషులు, 6 గురు మహిళా ఖైదీలు ఉన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం వీరంతా క్షమాభిక్షకు అర్హులుగా గుర్తించబడ్డారు.

?ఖైదీల పునరావాసం, వారు తిరిగి సమాజంలో విజయవంతంగా కలిసిపోవాలనే నిబద్ధతతో, విడుదలైన ఖైదీలు గౌరవప్రదమైన, ఉత్పాదక జీవితాన్ని గడిపేలా తెలంగాణ జైళ్ల శాఖ పలు కార్యక్రమాలను చేపట్టింది.?ఉపాధి అవకాశాలు: ఈరోజు విడుదలైన 91 మంది ఖైదీలలో 38 మందికి తెలంగాణ జైళ్ల శాఖ నిర్వహిస్తున్న వివిధ ఇంధన రిటైల్ అవుట్‌లెట్లలో (పెట్రోల్ బంకులు) ఉపాధి అవకాశాలు కల్పించారు. వీరికి తక్షణ జీవనోపాధిని అందించడం, సమాజంలో సులభంగా కలిసిపోయేలా చేయడం ఈ నియామకాల ముఖ్య ఉద్దేశం.? మరో 53 మంది విడుదలైన ఖైదీలు స్వయం ఉపాధి, వ్యవసాయం, కుటుంబ వ్యాపారాలు మరియు ఇతర స్వతంత్ర వృత్తులను చేపట్టడానికి తమ సుముఖతను వ్యక్తం చేశారు. చట్టబద్ధమైన, నిర్మాణాత్మక మార్గాల ద్వారా తమ జీవితాలను తిరిగి నిర్మించుకోవాలనే వారి పట్టుదలకు ఇది నిదర్శనం.? మహిళా సాధికారత, పునరావాసంలో భాగంగా, జైళ్ల అభివృద్ధి నిధి ద్వారా నిధులు సమకూరిన 'స్వయం ఉపాధి సహాయ పథకం' కింద నలుగురు మహిళా ఖైదీలకు కుట్టు మిషన్లను పంపిణీ చేశారు. ఈ సహాయం వారు స్థిరమైన జీవనోపాధిని పొందడానికి, ఆర్థిక స్వాలంబన సాధించడానికి దోహదపడుతుందని భావిస్తున్నారు.?బాధ్యత, గౌరవం మరియు ఆశలతో కూడిన కొత్త జీవితం: డాక్టర్ సౌమ్య మిశ్రా, ఐపీఎస్?ఈ కార్యక్రమంలో తెలంగాణ జైళ్లు c సంస్కరణల సేవల డైరెక్టర్ జనరల్ డాక్టర్ సౌమ్య మిశ్రా, ఐపీఎస్ మాట్లాడుతూ, ఈ సందర్భం కేవలం ఖైదీల విడుదల మాత్రమే కాదని, బాధ్యత, గౌరవం మరియు ఆశలతో కూడిన సరికొత్త జీవితానికి ఆరంభమని పేర్కొన్నారు. శిక్షాస్మృతి వ్యవస్థ ప్రతి వ్యక్తిలోని పరివర్తన శక్తిని నమ్ముతుందని, జైలు శిక్ష యొక్క ఉద్దేశం కేవలం చట్టపరమైన శిక్షను అమలు చేయడం మాత్రమే కాకుండా, సంస్కరణ మరియు సానుకూల మార్పును తీసుకురావడం కూడా అని ఆమె నొక్కి చెప్పారు.?"విడుదలవుతున్న ఖైదీలు జైలు శిక్షా కాలంలో వారి ప్రవర్తన, క్రమశిక్షణ, మరియు సంస్కరణ పట్ల చూపిన నిబద్ధత ద్వారా ఈ అవకాశాన్ని సంపాదించుకున్నారు. లభించిన ఈ రెండో అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, చట్టబద్ధమైన జీవితాన్ని గడుపుతూ, సమాజంలో ఉపయోగపడే పౌరులుగా మారాలి. మీ కుటుంబాలతో కనెక్ట్ అయి ఉంటూ, సమాజానికి సానుకూల సహకారం అందిస్తూ, విజయవంతమైన పునరావాసానికి ఉదాహరణలుగా నిలవాలి."--- డాక్టర్ సౌమ్య మిశ్రా, ఐపీఎస్?విద్యాభ్యాసం, వృత్తి విద్యా శిక్షణ, ఉపాధి ఆధారిత కార్యక్రమాలు, కౌన్సిలింగ్ మరియు సంక్షేమ కార్యక్రమాల ద్వారా జైళ్లను సంస్కరణ, నైపుణ్యాభివృద్ధి మరియు పునరావాస కేంద్రాలుగా మార్చడానికి తెలంగాణ జైళ్ల శాఖ నిరంతరం కృషి చేస్తోందని డాక్టర్ మిశ్రా హైలైట్ చేశారు. అర్థవంతమైన పునరావాసం జైలు గేట్ల వద్ద ముగిసిపోదని, వారు సమాజంలో విజయవంతంగా కలిసిపోవడానికి విడుదల తర్వాత అందించే మద్దతు కూడా అంతే ముఖ్యమని ఆమె అభిప్రాయపడ్డారు.?ఖైదీల పునరావాసం మరియు సంస్కరణలకు నిరంతరం మద్దతు అందిస్తున్న గౌరవనీయులైన తెలంగాణ గవర్నర్ శ్రీ శివ ప్రతాప్ శుక్లా , గౌరవ ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి డాక్టర్ మిశ్రా తన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.?కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు?ఈ కార్యక్రమంలో జైళ్ల శాఖకు చెందిన పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు:

# తెలంగాణ స్ఫూర్తిని గ్రామ స్థాయిలో సజీవంగా ఉంచాలి

### చెంగోల్‌లో తెలంగాణ ఆవిర్భావ వేడుకలకు విశేష స్పందన

### రాష్ట్ర ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపిన వీరేందర్ రెడ్డి

### తెలంగాణ తల్లి విగ్రహం వద్ద గౌరవ నివాళులు

### గ్రామ స్థాయిలో ఉద్యమ చరిత్రను గుర్తు చేసిన బీఆర్ఎస్ శ్రేణులు

**తాండూరు, జూన్ 2**

: తెలంగాణ రాష్ట్రం ఏర్పడటంతో గ్రామీణ ప్రాంతాలకు కొత్త గుర్తింపు, కొత్త అవకాశాలు లభించాయని తాండూరు మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ప్రజలందరికీ ఆయన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ నేపథ్యంలో మంగళవారం తాండూరు మండలంలోని చెంగోల్ గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు ఉత్సాహభరితంగా వేడుకలు నిర్వహించారు. జాతీయ పతాకాన్ని ఎగురవేసిన అనంతరం పార్టీ పతాకాన్ని ఆవిష్కరించి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావాన్నిస్మరించుకున్నారు.అనంతరం తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు సమర్పించి గౌరవ నివాళులు అర్పించారు. తెలంగాణ కోసం పోరాడిన ఉద్యమకారుల సేవలను గుర్తు చేసుకుంటూ రాష్ట్ర ఆవిర్భావం వెనుక ఉన్న చారిత్రక ప్రస్థానాన్ని నాయకులు ప్రస్తావించారు.ఈ సందర్భంగా తాండూరు మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఏర్పాటుతో గ్రామాలకు రాజకీయ, సామాజిక ప్రాధాన్యం పెరిగిందన్నారు. రాష్ట్ర అభివృద్ధి ఫలాలు ప్రతి పల్లెకు చేరేలా కృషి చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.



తెలంగాణ రాష్ట్ర ప్రత్యేకతను, సంస్కృతిని కాపాడుకోవడం యువత బాధ్యత అని అన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు విఠల్ రెడ్డి, తాండూరు నియోజకవర్గ మహిళా కన్వీనర్ శకుంతల, మాజీ సర్పంచ్ రాజప్ప గౌడ్, అంతారం మాజీ సర్పంచ్ రాములు, మండల బీఆర్ఎస్ పార్టీ జనరల్ సెక్రటరీ రాకేష్ గౌడ్, సీనియర్ నాయకులు వెంకటేశం, వేణు గౌడ్, హేమంత్ కుమార్, సుధాకర్ గౌడ్, ప్రశాంత్ గౌడ్, ప్రభాకర్ రెడ్డి, వీరారెడ్డి, బాలకృష్ణ, రాఘవేందర్, వెంకటయ్య, కృష్ణయ్య, శీను, గోపాల్, శంషుద్దీన్, రాజు, బీఆర్ఎస్ నాయకులు, చెంగోల్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అత్తాపూర్ గ్రామంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వే డుకలు





### గ్రామ సర్పంచ్. మేకల సంతోష్ రెడ్డి

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

**నవాబుపేట మండలం**

నవాబుపేట మండలంలోని అత్తాపూర్ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాన్ని నిర్వహించారు. సర్పంచ్ మాట్లాడుతూ. తెలంగాణ ఆయుర్వేద దినోత్సవం సందర్భంగా అత్తాపూర్ గ్రామ ప్రజలు స్వచ్ఛందంగా రోడ్లు పరిసర ప్రాంతాలు శుభ్రం చేయడం జరిగిందని ఈ కార్యక్రమంలో పాలుపంచుకున్నారని తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్, గ్రామ నాయకులు, పంచాయతీ సిబ్బంది కలిసి గ్రామంలోని ప్రధాన రహదారులు, వీధులు ప్రజలు అధికంగా రాకపోకలు సాగించే ప్రాంతాలను శుభ్రం చేశారు.గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని సర్పంచ్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సామాజిక బాధ్యతతో నిర్వహిస్తూ గ్రామంలో స్వచ్ఛతకు ప్రాధాన్యత ఇవ్వడం అభినందనీయమని గ్రామస్తులు పేర్కొన్నారు.ఈ సందర్భంగా గ్రామ నాయకులు మాట్లాడుతూ, పరిశుభ్రమైన పరిసరాలు ప్రజల ఆరోగ్యానికి ఎంతో అవసరమని, గ్రామాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో., ఉపసర్పంచ్ పూలెందర్,నాయకులు,గోపాల్ నర్సిములు,ప్రవీణ్ చాకలి నర్సిములు, వి. శివకుమార్,నంజీవులు,రాములు, యాదయ్య, బేగరి రాములు బంటు దుర్గయ్య గోపాల్ కావాలి యాదయ్య మాల నర్సింలు చాకలి ప్రవీణ్ చాకలి నరసింహులు వడ్ల శివకుమార్ ఎల్లయ్య వెంకటయ్య యువకులు, మహిళలు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మియాపూర్ఓంకార్ నగర్‌లో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు..

**మియాపూర్ నీలగిరి వార్త :**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఉమ్మడి మియాపూర్ డివిజన్ పరిధిలోని ఓంకార్ నగర్‌లో జాతీయ పతాక ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.మియాపూర్ డివిజన్ బిజెపి అధ్యక్షుడు ఆకుల లక్ష్మణ్ ముదిరాజ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం తెలంగాణ ఉద్యమ అమరవీరులకు నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సెక్రటరీ మాణిక్ రావు, సీనియర్ నాయకులు మనోహర్, గణేష్ ముదిరాజ్, విజేందర్ సింగ్, రత్న కుమార్, కుమారస్వామి, పరనంది నాగులు, రాజేష్ గౌడ్, ఎస్సీ మోర్చా అధ్యక్షుడు బసవ శివ, నాయకులు డేవిడ్, రాము, చోటు రామ్, మహిళా నాయకురాళ్లు లక్ష్మి, సుగుణ, నరసమ్మ, అలాగే కార్యకర్తలు ఎస్. పుల్లయ్య, ఎల్ల స్వామి, శివమణి, అఖిల్, కనకరాజు, జాను, ఈ. పుల్లయ్య, కృష్ణ మోహన్ గౌడ్, సూర్య కుమార్, గంగయ్య తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా తెలంగాణ కోసం పోరాడి ప్రాణత్యాగం చేసిన అమరవీరులను స్మరించుకుంటూ, వారి ఆశయాల సాధనకు కట్టుబడి పనిచేయాలని నాయకులు పిలుపునిచ్చారు.



## తెలంగాణ రాజ్యాధికార పార్టీ అద్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు..

### పాల్గొన్న టి ఆర్ పి రంగారెడ్డి జిల్లా నాయకులు..

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త .**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాజ్యాధికార పార్టీ (టి ఆర్ పి) రంగారెడ్డి జిల్లా కార్యాలయంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు.పార్టీ అధ్యక్షులు తీన్మార్ మల్లన్న , ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఇన్చార్జ్ బుందారం నరసయ్య గౌడ్ ఆదేశాల మేరకు రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బండారి రమేష్ యాదవ్ గారు నిర్వహించిన ఈ కార్యక్రమంలో తెలంగాణ అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ రాష్ట్ర ఆవిర్భావ ప్రాధాన్యతను గుర్తు చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, తెలంగాణ సాధన కోసం పోరాడిన అమరవీరుల త్యాగాలు ఎప్పటికీ మరువలేనివని పేర్కొన్నారు. సామాజిక న్యాయం, సమాన అవకాశాలు, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీల హక్కుల సాధనే తెలంగాణ ఆవిర్భావ ఆకాంక్షల సారాంశమని అన్నారు. ఆ లక్ష్యాల సాధన కోసం తెలంగాణ రాజ్యాధికార పార్టీ నిరంతరం ప్రజల పక్షాన పోరాడుతుందని స్పష్టం చేశారు.తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలని, యువత తెలంగాణ చరిత్రను తెలుసుకొని సమాజ నిర్మాణంలో భాగం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య నాయకులుజిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సింగ్ ముదిరాజ్,జిల్లా మహిళా అధ్యక్షురాలు బండారు విజయలక్ష్మి, ఎగ్జిక్యూటివ్ మెంబర్ వనం పద్మ,ఆటో యూనియన్ అధ్యక్షుడు శ్రీకాంత్,జాంగీర్, సంతోష్, రాజు, కృష్ణ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. తెలంగాణ కోసం పోరాడిన అమరవీరులకు జోహార్లు తెలుపుతూ తెలంగాణ ప్రజలకు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.



## హయత్ నగర్ లో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### - బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు చెన్నగౌని శ్రీధర్ గౌడ్ ఆధ్వర్యంలో వేడుకలు

**హయత్ నగర్ నీలగిరి వార్త :**

తెలంగాణ రాష్ట్ర సాధనలో తమ ప్రాణాలను సైతం లెక్కచేయని అమరవీరుల త్యాగం మరువలేనిదని బిఆర్ఎస్ పార్టీ హయత్ నగర్ డివిజన్ అధ్యక్షులు చెన్నగౌని శ్రీ ధర్ గౌడ్ అన్నారు.మంగళవారంతెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని డివిజన్ అధ్యక్షులు చెన్నగౌని శ్రీధర్ గౌడ్ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు.డివిజన్ లో పలు ప్రాంతాలలో ఇన్ఫర్మేషన్ కాలని చౌరస్తా రంగనాయకుల గుట్ట కమలానగర్లో పార్టీ నాయకులతో కలిసి బిఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించడం జరిగింది.ఈ కార్యక్రమం లో మాజీ కార్పొరేటర్ సామ తిరుమల్ రెడ్డి, డివిజన్ మహిళా అధ్యక్షురాలు శివగౌని అంజలి గౌడ్, సీనియర్ నాయకులు నక్క రవీందర్ గౌడ్, మాజీ అధ్యక్షులు గుడాల మల్లేష్, భాస్కర్ సాగర్, దీపావళి శ్రవణ్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జోడాల వెంకట్ ఆధ్వర్యంలో దేవోక్తిచారిటబుల్ ట్రస్ట్ కు ఆర్థిక సహాయం

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు – కష్టాలలో, ఇబ్బందులలో, ఆర్థిక అవసరత లలో, మెడికల్ ఇబ్బందులలో ఉన్న వారికి తన వాట్సాప్ స్టేటస్ తో తన మిత్రులు శ్రేయోభిలాషుల ద్వారా ఆర్థిక సాయం అందిస్తున్న ఏఎస్ఓ జోడాల వెంకట్ దేవోక్తి చారిటబుల్ ట్రస్ట్ నిర్వహించిన దివ్యాశీగుల కృత్రిమ అవయువాల ఉచిత పంపిణీ కొరకు తన మిత్రుల నుండి వచ్చిన 24033 రూపాయలు ట్రస్ట్ ఛైర్మన్ ప్రత్తిపాటి నాగరాజు, సభ్యులు తొర్లపాటి రాజీవ్ లకు చిడిపి గ్రామం లో అందించుట జరిగినది. జోడాల మాట్లాడుతూ తాళ్లపూడి, గోపాలపురం, కొవ్వూరు, చాగల్లు, పోలవరం మండలాలలో ఆర్థిక ఇబ్బందులలో ఉన్న వారికి తన మిత్ర బృదశీ ద్వారా సాయం చేస్తాం అని అన్నారు. దివ్యంగులకు ఉచిత ఉపకారణాలు ఇస్తున్న దేవోక్తి వారికి సాయం అందించిన వారిలో మోహన్ మాస్టారు, సునీతా టీచర్, రమాదేవి టీచర్, డాక్టర్ అన్నపూర్ణ,అప్పన చంద్ర ధర గుప్త,లక్ష్మి, వెంకట్రావు,పుష్ప, సూర్యం,హనుమంత రావు,మణిధర్,వేణు బాబు,రామోహన్, రమణి,భాను ప్రసాద్ తదితరులు ఆర్థిక సహాయం అందించగా మొత్తం 24033 అమౌంట్ అందించుట జరిగినది అని అన్నారు.



## చెరువులో మట్టి తవ్వకాలు నిలిపివేత, పర్మిషన్స్ సిద్ధం చేసుకున్న నిర్వాహకులు

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

తాళ్లపూడి మండలం గజ్జరం గ్రామం లో కృష్ణమ్మ చెరువు లో మట్టి తవ్వకానికి ఎట్టకేలకు అనుమతులు తెచ్చుకున్నారు. ప్రభుత్వ అనుమతులు లేకుండా మట్టి అక్రమ తవ్వకాలు, రవాణా జరుగు – తున్నాయన్న విశాలాంధ్ర వార్తకి స్పందన లభించింది. గత కొన్ని రోజులు గా జరిగిన అక్రమ రవాణా ఆగిపోయింది. స్థానిక ఎమ్మెల్యే ముప్పిడి ఆదేశాలతో అధికారులు మట్టి తవ్వకాలను అడ్డుకున్నారు. రైతుల పేరుతో చేపట్టిన మట్టి తరలింపు లో రైతులకే కాకుండా ఇతర అవసరాలకు తరలి పోతుండటం పై అధికారులు దృష్టి పెట్టారు. దీనితో నిర్వాహకుల ఆట కట్టినట్లైంది. నిర్వాకులు కొత్త ఎత్తుగడతో మరో సారి ప్రయత్నం ప్రారంభించారు. గన్నిన సత్యనారాయణ అనే రైతు తన పొలం లోకి మట్టి కావాలని కిష్టమ్మ చెరువు నుండి 2000 క్యూబిక్ మీటర్ల మట్టి తరలించేం దుకు ఇరిగేషన్ అధికారుల నుండి అనుమతులు తెచ్చుకున్నారు. ఈ నేపధ్యం లో మరో సారి చెరువు మట్టి ని భారీగా తరలి చెందుకు సిద్ధం అవుతున్నారు. ఇప్పటికే మట్టి తవ్వకాలు పై తాళ్లపూడి మండలం లో వివాదస్పదమ్ కావటం తో అధికారులు జాగ్రత్తలు తీసుకొంటున్నారు. అనుమతులు వచ్చినప్పటికి, సంబంధిత అధికారుల నిబంధనల మేరకు మాత్రమే మట్టి తరలించుకోవచ్చని, నిబంధనలకు ఏ మాత్రం వ్యతిరేకంగా జరిగినా కఠిన చర్యలుంటాయని అధికారులు హెచ్చరిస్తున్నారు. కాగా ఇప్పటికే అనుమతులు లేకుండా జరిగిన మట్టి రవాణా పై విచారణ కూడా కొనసాగుతుందన్నారు.



## మంత్రాలయంలో ఘనంగా పాలకుర్తి తిక్కారెడ్డి జన్మదిన వేడుకలు

**మంత్రాలయం, జూన్ 2 నీలగిరి వార్త**

మంత్రాలయం మండల కేంద్రంలో టీడీపీ పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి,కర్నూలు జిల్లా మాజీ అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి జన్మదిన వేడుకలను టీడీపీ నాయకులు పన్నగా వెంకటేష్ స్వామి, పూజారి వ్యాసరాజస్వామి, ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.స్థానిక పన్నగ హోటల్ దగ్గర టీడీపీ నాయకులు పన్నగ వెంకటేష్ స్వామి,వ్యాసరాజస్వామి, ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని కేక్ కట్ చేసి పాలకుర్తి తిక్కారెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ, పార్టీ బలోపేతానికి, ప్రజాసేవకు పాలకుర్తి తిక్కారెడ్డి అందిస్తున్న సేవలు అభినందనీయమని వారు పేర్కొన్నారు.ఆయన మరింత ఆయురారోగ్యాలతో ప్రజలకు సేవ చేయాలని ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, హనుమంతు,చిన్న సుంకప్ప, వట్టెప్ప నరసింహ, గబ్బురూ చిన్నభీమ, సున్నం రామకృష్ణ , యోబు, టిడిపి కార్యకర్తలు,అభిమానులు,తదితరులు పాల్గొన్నారు.





# సెర్ప్ సీఈఓ వాకాటి కరుణ పర్యటన: ‘మన డబ్బు - మన లెక్కలు’ పై అవగాహన





**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు: కొవ్వూరు డ్వాక్రా మహిళల పొదుపు రుణాల లావాదేవీల్లో అక్రమాలకు తావు లేకుండా పూర్తి పారదర్శకతతో తీసుకురావడమే మన డబ్బులు మన లెక్కలు కార్యక్రమం ప్రధాన ఉద్దేశం అని సెర్ప్ సీఈవో వాకాటి కరుణ అన్నారు. కొవ్వూరు మండలం ఐ.పంగిడి గ్రామ పంచాయతీ పరిధిలోని పంగిడి వెలుగు గ్రామ సంఘాల సభ్యులతో పంగిడి గ్రామంలో మంగళవారం సెర్ప్ సీఈఓ ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా గ్రామ సంఘాల సభ్యులకు మన డబ్బు - మన లెక్కలుమరియు వార్షిక రుణ ప్రణాళిక'అంశాలపై ఆమె సుదీర్ఘంగా అవగాహన కల్పించారు. సభ్యులకు తెలియజేశారు. జీవనోపాదులు వ్యాపారవేత్తలు 20 మంది బ్యాంకు లింకేజే 18 గ్రూపులు రు.2.92 కోట్లు శ్రీనిధి 10 గ్రూపులు 27 లక్షలు ఉన్నతి 10 గ్రూపులు 5 లక్షలు సిఐఎఫ్ 6 గ్రూపులు 3 లక్షలు అని సభ్యులకు తెలియజేశారు. సంఘ సభ్యులు తమ ఆదాయ అని ఏ విధంగా అభివృద్ధి చేసుకోవాలో సభ్యులకు తెలియజేశారు.ఈ సమావేశంలో సంఘాల ఆర్థిక క్రమశిక్షణ, పొదుపు నిధుల వినియోగం, మరియు రుణాలను సద్వినియోగం చేసుకోవడం ద్వారా మహిళలు ఆర్థికంగా ఎలా ఎదగాలనే విషయాలపై సీఈఓ దిశానిర్దేశం చేశారు. ఆర్థిక ప్రగతిపై చర్చసమావేశంలో పాల్గొన్న మహిళా సభ్యులు తాము తీసుకున్న రుణాల ద్వారా ఎలాంటి జీవనోపాధి కార్యక్రమాలను (ఆదాయ వనరులను) ఏర్పాటు చేసుకున్నారో, వాటి ద్వారా తమ కుటుంబ ఆదాయాన్ని ఏ విధంగా వృద్ధి చేసుకుంటున్నారో సీఈఓకు వివరించారు. సూపర్ నారి’ యాప్‌పై హర్షంగ్రామ సంఘాల లెక్కలు, వివరాలన్నీ సూపర్ నారి’ యాప్లో పొందుపరచడం జరిగిందని సభ్యులు ఈ సందర్భంగా అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ యాప్ తమకు ఎంతో సులభంగా మరియు ఉపయోగకరంగా ఉందని, దీనివల్ల లెక్కల్లో పారదర్శకత పెరిగిందని మహిళలు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం గ్రామ సంఘ సభ్యులతో సీఈఓ స్థానిక సమస్యలు, భవిష్యత్ ప్రణాళికలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ మన డబ్బులు మన లెక్కలపై సూపర్ నారి యాప్ ఇవ్వటం జరిగిందని ఇది మాకు ఎంతో ఉపయోగకరంగా ఉందని సభ్యులు తెలియజేశారు. సభ్యులు తమ ఆదాయాన్ని ఏ విధంగా అభివృద్ధి చేసుకుంటున్నారో తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎ. నగేష్ ఏపీడిఓ సత్యం నాయుడు డిపిఎం లు హేమంత్, బ్యాంక్ లింకేజ్ బి పి యం వై జనార్ధన్ ఏపిఎం త్రిమూర్తులు ఐబి డిపిఎం సంపత్ కుమార్ ఈ శ్రీనివాస్ ఏపిఎం విజయ్ నిర్మల సీసీలు సంఘ సభ్యులు ఈనారీలు ఈవో ఏలు పాల్గొన్నారు

# తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహణ.










### అమరవీరులకు నివాళి.. లబ్ధిదారులకు ఆస్తులు, ఆర్థిక సహాయం పంపిణీ చేసిన మంత్రి కొండా సురేఖ.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని వరంగల్‌లోని ఖిలా వరంగల్ ఖుష్‌మహల్ ప్రాంగణంలో మంగళవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆమెతో పాటు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, డీసీపీ అంకిత్ కుమార్, డి ఎఫ్ ఓ నిఖిత అమరవీరుల స్థూపం వద్ద పుష్పగుచ్ఛాలు సమర్పించి నివాళులర్పించారు. అనంతరం ఖుష్‌మహల్‌లో నిర్వహించిన రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో మంత్రి పాల్గొన్నారు. పోలీసుల గౌర వందనం స్వీకరించిన అనంతరం పతాకావిష్కరణ చేసి జిల్లా ప్రగతి సందేశాన్ని ప్రజలకు వివరించారు.ఈ సందర్భంగా అమరవీరుల కుటుంబాలను, స్వాతంత్ర్య సమరయోధులను మంత్రి సన్మానించారు.సాంస్కృతిక కార్యక్రమాల అనంతరం వివిధ శాఖల ఆధ్వర్యంలో లబ్ధిదారులకు ఆస్తులు, ఆర్థిక సహాయం పంపిణీ చేశారు. అలాగే వివిధ శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను మంత్రి కొండా సురేఖ, జిల్లా కలెక్టర్, డీఎఫ్‌వో నిఖిత, అదనపు కలెక్టర్లు, ఇతర అధికారులు పరిశీలించారు.స్వయం సహాయక సంఘాలకు రూ.12 కోట్ల బ్యాంక్ లింకేజీరాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ్రాణ-వీజ్రూహీూ విభాగం ద్వారా 102 స్వయం సహాయక సంఘాలకు రూ.12 కోట్ల విలువైన బ్యాంక్ లింకేజీ చెక్కులను మంత్రి పంపిణీ చేశారు.ఐ=ణూ శాఖ ఆధ్వర్యంలో 4 బ్యాంక్ లింకేజీ చెక్కులను అందజేయడంతో పాటు, ాచీఱుూ గ్రూపులకు 11 సైకిళ్లను పంపిణీ చేశారు. జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ట్రాన్స్‌జెండర్లకు రూ.75 వేల చొప్పున మొత్తం 8 సబ్సిడీ చెక్కులను అందజేశారు.విద్య, పర్యావరణ రంగాల్లో ప్రతిభకు గుర్తింపు ఐ=ణూ శాఖ ద్వారా వయోజన విద్యకు సంబంధించిన ‘ఉల్లాస్’ సర్టిఫికేట్లను లబ్ధిదారులకు అందజేశారు. కాలుష్య నియంత్రణ మండలి నిర్వహించిన సమ్మర్ క్యాంపుల్లో పర్యావరణ పరిరక్షణలో ప్రతిభ కనబరిచిన వారికి ప్రశంసా పత్రాలు అందించారు. జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్న విద్యార్థులను అభినందిస్తూ ప్రశంసా పత్రాలు బహుకరించారు.ఇందిరమ్మ ఇల్లు, డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులకు పత్రాల కేటాయింపుఇందిరమ్మ ఇండ్ల’ పథకం రెండవ విడతలో ఇద్దరు లబ్ధిదారులు, అలాగే, ‘2దీఎఖ ఒక్కరికి ప్లాట్ల పంపిణీ’లో ఒక్కరిని లబ్ధిదారునిగా ఎంపిక చేసి కేటాయింపు పత్రాలు మంత్రి కొండా సురేఖ చేతుల మీదుగా అందజేశారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు ఏర్పాటు చేసిన స్టాళ్లను మంత్రిగారు సందర్శించారు. ఈ కార్యక్రమానికి సంబంధిత శాఖల అధికారులు ప్రజాప్రతినిధులు ప్రజలు పెద్ద సంఖ్యలో కార్యక్రమానికి హాజరై ఘనంగా నిర్వహించడం జరిగింది.

కలెక్టరేట్‌లో పతాకావిష్కరణతెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా ోలెక్టర్ డాక్టర్ సత్య శారద పాల్గొన్నారు. పోలీసు గౌరవ వందనం స్వీకరించిన అనంతరం ఆమె జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు జి. సంధ్యారాణి, వై.వి. గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం..

**నీలగిరి వార్త కరీంనగర్ ప్రతినిధి (సతీష్)**

తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కి జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా కు తెలిపారు.తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన "ఎట్ హోమ్" కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన అమరవీరులను స్మరించుకుంటూ, రాష్ట్రం అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు.జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా ని కూడా కలిసి తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సంక్షేమ పథకాల అమలులో జిల్లా యంత్రాంగం చేస్తున్న కృషిని ఈ సందర్భంగా అభినందించారు.తెలంగాణ రాష్ట్రం మరింత ప్రగతి పథంలో ముందుకు సాగాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలను తెలియజేశారు.కార్యక్రమంలో టీఎన్జీవోల సంఘం జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి కార్యదర్శి సంఘ్యం లక్ష్మణరావు గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు మడిపల్లి కాళీ చరణ్ గౌడ్ జిల్లా కోశాధికారి ముప్పిడి కిరణ్ కుమార్ పట్టణ సంఘం అధ్యక్షులు మారుపాక రాజేష్ భరద్వాజ్ 4వ తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు కోట రామస్వామి తదితరులు పాల్గొన్నారు.



## వేములవాడలో తెలంగాణ ఆవిర్భావ వేడుకలు: అమరవీరుల స్తూపం వద్ద కళాకారుల నివాళి

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

**కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ కళాతపస్వి యెల్ల పోశెట్టి**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం వేములవాడ పట్టణంలోని అమరవీరుల స్తూపం వద్ద కళాకారులు ఘనంగా నివాళులర్పించారు. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం కళాకారుల విభాగం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముందుగా ఉద్యమ గీతాలను ఆలపించి అమరుల త్యాగాలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్, కళాతపస్వి యెల్ల పోశెట్టి మాట్లాడుతూ.. ప్రజలకు రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. మలిదశ తెలంగాణ రాష్ట్ర సాధనలో కళాకారులు, ఉద్యమకారుల పాత్ర ఎన్నటికీ మరువలేనిదని ఆయన ఈ సందర్భంగా గుర్తుచేశారు.ఈ నివాళి కార్యక్రమంలో రాష్ట్ర ఉద్యమకారుల నాయకులు బొజ్జ కనకయ్య, కళాకారుల విభాగం న్యాయ సలహాదారులు నేరెళ్ల తిరుమల్ గౌడ్, ఉత్తర తెలంగాణ కోఆర్డినేటర్ బొడ్డు రాములు, దక్షిణ తెలంగాణ కోఆర్డినేటర్ వెన్నమల్ల వెంకటేష్, మరియు సీనియర్ నాయకులు మాదాడి గజానంద రావు, వికుర్తి లక్ష్మీనారాయణ, పొత్తూరి తినిల్ కుమార్ పాల్గొన్నారు. అలాగే ×ఖీఖ ఉద్యమ నాయకురాలు రాజేశ్వరి, రాజన్న సిరిసిల్ల జిల్లా కళాకారుల విభాగం అధ్యక్షులు వరాల దేవయ్య, తిరుపతి, పంజాల వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు గాజర్ల బుగ్గయ్య, పూదూరి సంజీవ్, జెదిగే రవి, సిరిసిల్ల రమేష్, బాలు హాజరయ్యారు. వీరితో పాటు జిల్లా ప్రధాన కార్యదర్శి మనవాడ లక్ష్మీనారాయణ, హన్మకొండ జిల్లా అధ్యక్షుడు నాగుల సుధాకర్, రాజన్న సిరిసిల్ల జిల్లా ఉపాధ్యక్షులు ఆడేపు చందు, బోయినపల్లి మండల అధ్యక్షుడు ముగిలోజీ లక్ష్మీరాజ్యం, ప్రధాన కార్యదర్శి వెల్ల వెంకట నరసింహులు, చందుర్తి మండల అధ్యక్షుడు దొంగరి లక్ష్మీరాజ్యం తదితర ఉద్యమ కళాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.







## కోటగిరి గ్రామంలో తెలంగాణ ఆవిర్భవ దినోత్సవ వేడుకలు ఘనంగా.

**కోటగిరి, జూన్ 2, నీలగిరి వార్త ప్రతినిధి.**

కోటగిరి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి వందేమాతర గీతాన్ని ఆలకించారు అనంతరం సీట్లను పంచిపెట్టి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పర్ల మధుకర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఎంపీటీసీ కొట్ట మనోహర్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షాహిద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# అమరవీరుల ఆశయాల సాధనే బిజెపి లక్ష్యం

**బంగారు తెలంగాణ బిజెపితోనే సాధ్యం.**

**బిజెపి తిమ్మాపూర్ మండల అధ్యక్షుడు చింతం శ్రీనివాస్**

**నీలగిరి వార్త కరీంనగర్ ప్రతినిధి (సతీష్)**

జూన్ 2, తెలంగాణ ప్రజల దశాబ్దాల పోరాటం, వేలాది మంది అమరవీరుల త్యాగాల ఫలం. ఎందరో యువకులు తమ ప్రాణాలను పణంగా పెట్టి సాధించుకున్న స్వరాష్ట్రమే తెలంగాణ అని, . ఈ చారిత్రాత్మకమైన రోజున తెలంగాణ ప్రజలందరికీ తెలంగాణ అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు బిజెపి తిమ్మాపూర్ మండల అధ్యక్షులు చింతం శ్రీనివాస్ తెలిపారు. బిజెపి తిమ్మాపూర్ మండల శాఖ ఆధ్వర్యంలో మంగళవారం రోజున మహాత్మా నగర్ లో తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు చింతం శ్రీనివాస్ జాతీయ జెండాను ఎగరవేసి మాట్లాడారు.తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటులో భారతీయ జనతా పార్టీ పాత్ర చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించబడిందన్నారు. 1997లోనే కాకినాడ తీర్మానంలో "ఒక ఓటు – రెండు రాష్ట్రాలు" అని ప్రకటించి, తెలంగాణ డిమాండ్‌కు జాతీయ స్థాయిలో పూర్తి రాజకీయ మద్దతునిచ్చిన ఏకైక పార్టీ బీజేపీ అని తెలిపారు. నాడు పార్లమెంట్‌లో సుష్మా స్వరాజ్ గారు "చిన్నమ్మ"గా తెలంగాణ బిల్లు పాస్ కావడానికి పోషించిన పాత్రను ఈ గడ్డ ఎన్నటికీ మరవదన్నారు. . నాడు బీజేపీ అండగా నిలబడకపోతే, కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ బిల్లును ఆమోదించేదే కాదన్నారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది కొందరి కుటుంబ స్వార్థం కోసం కాదు, అమరవీరుల ఆశయాల కోసం. 'నీళ్లు, నిధులు, నియామకాలు' అనే నినాదంతో సాగిన ఉద్యమంలో యువత, విద్యార్థులు ప్రాణాలు అర్పించారు కానీ, గత12 ఏళ్లలో ఆ ఆశయాలు ఎంతవరకు నెరవేరాయో ఆలోచించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. నిరుద్యోగ నిరాశ, పేదరికం, అవినీతి వల్ల తెలంగాణ ఆత్మగౌరవం దెబ్బతిందన్నారు.కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం తెలంగాణ అభివృద్ధికి లక్షల కోట్ల రూపాయల నిధులను మంజూరు చేస్తోందన్నారు.జాతీయ రహదారులు, రైల్వే ప్రాజెక్టులు, ఎయిమ్స్ లాంటి సంస్థలతో రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తోందన్నారు. తెలంగాణను నిజమైన "బంగారు తెలంగాణ"గా మార్చడం,



అమరవీరుల కుటుంబాలను ఆదుకోవడం, యువతకు ఉపాధి కల్పించడమే బీజేపీ ధ్యేయం అని తెలిపారు.అమరవీరుల ఆశయాలు నెరవేరాలన్నా, తెలంగాణలో నిజమైన ప్రజాస్వామ్య పాలన రావాలన్నా అది కేవలం బీజేపీతోనే సాధ్యమన్నారు. కార్యక్రమంలోబిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులుఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర , జిల్లా కార్యవర్గ సభ్యులుబూట్ల శ్రీనివాస, గొట్టిముక్కల తిరపత్ రెడ్డి, ఓదెలుయదవ్,హనుమండ్ల రాజరెడ్డి, రామిడి మహేందర్ రెడ్డి, చిందం అంజి జె.అనిల్,ప్రేం చందు,డి.అజయ్, కొత్తూరి శ్రీనివాస్, వినయ్, కాసాడి సంపత్ బుడిద అక్షయ్, చిందం నరసయ్య, అనంత రెడ్డి, మృత్యుంజయం , చిందం మల్లయ్య , బొంతల రాణి తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడలో ఘనంగా తెలంగాణ అవతరణ వేడుకలు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

**అమరవీరుల ఆశయాల సాధనకే కాంగ్రెస్ కృషి: సోయినేని కరుణాకర్**

**వేములవాడ రూరల్ మండలం కాంగ్రెస్ అధ్యక్షులు సోయినేని కరుణాకర్**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని అమరవీరుల ఆశయాలను సాధించడమే మనం వారికి ఇచ్చే నిజమైన నివాళి

తెలంగాణ అమరవీరుల ఆశయాలను సాధించడమే మనం వారికి ఇచ్చే నిజమైన నివాళి అని కాంగ్రెస్ పార్టీ వేములవాడ రూరల్ మండల అధ్యక్షుడు మాజీ సర్పంచ్ సోయినేని కరుణాకర్ అన్నారు. మంగళవారం తెలంగాణ అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని వేములవాడ పట్టణంలోని తెలంగాణ చౌక్ లో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ తల్లి విగ్రహానికి పూల మాలలు వేసి, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం కరుణాకర్ మాట్లాడుతూ.. గత ప్రభుత్వం 10 సంవత్సరాలు అధికారంలో ఉండి ఆస్తులు కూడా పెట్టుకున్నారు కానీ తెలంగాణ ప్రజలకు చేసిందేమీ లేదని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ అమరవీరుల కుటుంబాలను విస్మరించి, తెలంగాణ ఉద్యమకారులను జైలు పాలు చేసిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఉద్యమకారులకు హోదా, గౌరవం దక్కిందన్నారు. ప్రజా పాలన వచ్చాక పేద ప్రజలకు ఇందిరమ్మ ఇళ్లు, సన్నబియ్యం, ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి అనేక సంక్షేమ పథకాలు తీసుకువచ్చామని కాంగ్రెస్ ప్రభుత్వం తోనే తెలంగాణ సస్యశ్యామలం అవుతుందని పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో మాజీ రూరల్ మండలం అధ్యక్షుడు వకుళాభరణం





శ్రీనివాస్ తో పాటు రూరల్ మండల నాయకులు కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అమరుల త్యాగాలు వెలకట్టలేనివి

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

**ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు**

**తెలంగాణ తల్లికి పూలమాలవేసి జాతీయ జెండా ఆవిష్కరించిన చల్మెడ**

తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంలో అమరులు వారి ప్రాణ త్యాగాలను సైతం లెక్కచేయకుండా పోరాటం చేసి కెసిఆర్ సారధ్యంలో 29వ రాష్ట్రంగా తెలంగాణ రాష్ట్రం జూన్ 2న అవతరించి తెలంగాణ ప్రజల ఆకాంక్ష నెరవేరిందని బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు అన్నారు. ఈ సందర్భంగా వేములవాడ పట్టణంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. తెలంగాణ చౌక్ లో బీఆరెస్ పార్టీ ఆధ్వర్యంలో జాతీయ జెండాను వేములవాడ నియోజకవర్గ ఇంచార్జి చల్మెడ లక్ష్మీ నరసింహారావు ఆవిష్కరించి అనంతరం పార్టీ నేతలతో కలిసి ప్రతిజ్ఞ చేశారు. తెలంగాణ అమరవీరుల త్యాగాలను కొనియాడారు. అంతకముందు తెలంగాణ తల్లికి విగ్రహానికి పూలమాల వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 60 సంవత్సరాల తెలంగాణ ప్రజల ఆకాంక్ష నెరవేర్చిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు దక్కుతుందన్నారు. కొట్లాడి సాధించుకున్న తెలంగాణని అభివృద్ధి చేయాలని పదేళ్లలో రాష్ట్రాన్ని దేశంలో అగ్రగంగా కేసీఆర్ నిలిపారని అన్నారు. రెండున్నర ఏళ్ల కాంగ్రెస్ పాలనలో ఆర్థిక పరిస్థితి తిరోగమనం బాట పట్టిందన్నారు. ఆంధ్రపాలకులు మళ్లీ నీళ్ల దోపిడీకి పాల్పడుతున్నారని ఆరోపించారు. త్యాగాలు చేసి సాధించుకున్న తెలంగాణలో రెండున్నర ఏళ్ల కాంగ్రెస్ పాలనలో ఏం జరుగుతుందో ప్రజలు ఆలోచించాలని కోరారు. పోరాటాల ద్వారా తెలంగాణ అస్తిత్వాన్ని కాపాడుకునే పరిస్థితి తిరిగి ఏర్పడిందన్నారు. మళ్లీ తెలంగాణలో ఆంధ్ర పాలకులు పావులు కదుపుతున్నారని, రాష్ట్రాన్ని విచ్చిన్నం చేసేందుకు కుట్ర చేస్తున్నారన్నారు. రేవంత్ సర్కార్ పాలనలో రైతులు అరిగోసాలు పడుతున్నారని, కొట్లాడి సాధించుకున్న తెలంగాణను ఆంధ్ర పాలకుల చేతిలో పెట్టేందుకు రేవంత్ సర్కార్ కుట్రజేస్తుందన్నారు. వారి వెంట పట్టణ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ కౌన్సిలర్లు తదితరులు ఉన్నారు.









# సంక్షేమం, అభివృద్ధి, సామాజిక న్యాయమే ప్రభుత్వ లక్ష్యం






### ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు

### 1.15 కోట్ల కుటుంబాలకు రూ.5 లక్షల ఇందిరమ్మ కుటుంబ జీవిత భీమ

### జిల్లాలో 59,448 కొత్త రేషన్ కార్డులు

### 2,01,163 మందికి కొత్తగా ఉచిత రేషన్

### గృహజ్యోతి ద్వారా 2,50,204 కుటుంబాలకు ఉచిత విద్యుత్

### రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి జూన్ 2:**

సంక్షేమం, అభివృద్ధి, సామాజిక న్యాయం అనే మూడు ప్రధాన లక్ష్యాలతో తెలంగాణ ను దేశంలోనే అగ్రగామి రాష్ట్రంగా తీర్చిదిద్దుతున్నామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం ఖమ్మం పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి వేడుకల్లో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఉదయం పెవిలియన్ గ్రౌండ్ వద్ద నున్న అమరవీరుల స్థూపం వద్ద జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తో కలిసి నివాళు లు అర్పించి, పోలీస్ పరేడ్ గ్రౌండ్ కు విచ్చేసి, పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పోలీసు కవాతు నుంచి గౌరవ వందనం స్వీకరించిన అనంతరం ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులకు ఘన నివాళులు అర్పించారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ప్రతి పౌరుడికి సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయం అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రస్తుతం 200 బిలియన్ అమెరికన్ డాలర్లుగా ఉన్న తెలంగాణ ఆర్థిక వ్యవస్థను 2034 నాటికి ఒక ట్రిలియన్ అమెరికన్ డాలర్లకు, 2047 నాటికి మూడు ట్రిలియన్ అమెరికన్ డాలర్లకు పెంచే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. రాష్ట్రంలోని కోటి 15 లక్షల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున జీవిత బీమా రక్షణ కల్పించే "ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా" పథకాన్ని నూతనంగా అమలు చేస్తున్నామని తెలిపారు. కుటుంబ పోషకుడు మరణించిన సందర్భంలో కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించడమే ఈ పథకం ప్రధాన ఉద్దేశ్యమని పేర్కొన్నారు. విద్యారంగంలో ఈ విద్యా సంవత్సరం నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు అల్పాహార పథకాన్ని అమలు చేయనున్నామని తెలిపారు. ఖమ్మం జిల్లాలో 1,187 ప్రభుత్వ పాఠశాలల్లో 61,065 మంది విద్యార్థులకు అల్పాహారం అందించనున్నట్లు, 6,300 మంది ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనంతో పాటు అల్పాహారం కూడా అందించనున్నట్లు పేర్కొన్నారు. అభయహస్తం కార్యక్రమం క్రింద ఖమ్మం జిల్లాలో 59 వేల 448 కొత్త రేషన్ కార్డులు జారీ చేయడంతో పాటు 2,01,163 మంది కొత్త లబ్ధిదారులకు ఉచిత రేషన్ అందిస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం 4,70,591 రేషన్ కార్డుల ద్వారా 13,30,285 మంది లబ్ధిదారులకు సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని చెప్పారు. మహాలక్ష్మి పథకం క్రింద 2,45,069 మంది లబ్ధిదారులకు 14,04,752 గ్యాస్ సిలిండర్లను రూ.41 కోట్ల సబ్సిడీతో రూ.500కే అందించామని, మహిళల ఉచిత బస్సు ప్రయాణ పథకం ద్వారా ఖమ్మం జిల్లా మహిళలు రూ.303.55 కోట్ల మేర ఆదా చేసుకున్నారని చెప్పారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం క్రింద జిల్లాకు 16,243 ఇళ్లు మంజూరు కాగా, లబ్ధిదారుల ఖాతాల్లో ఇప్పటివరకు రూ.441 కోట్లు జమ చేశామని తెలిపారు. 8,291 గృహ ప్రవేశాలు పూర్తయ్యాయని, రెండవ విడతలో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 2 వేల ఇళ్ల చొప్పున మంజూరు చేస్తున్నట్లు పేర్కొన్నారు. గృహజ్యోతి పథకం క్రింద 200 యూనిట్లలోపు విద్యుత్ వినియోగిస్తున్న 2,50,204 కుటుంబాలకు రూ.236.60 కోట్ల సబ్సిడీతో ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని తెలిపారు. మహిళా సాధికారతకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొంటూ రాష్ట్ర వ్యాప్తంగా 8 వేలకు పైగా స్వశక్తి భవనాలు నిర్మిస్తుండగా ఖమ్మం జిల్లాలో 458 వీఓ భవనాల నిర్మాణ పనులు కొనసాగుతున్నా యని తెలిపారు. మహిళా సంఘాల ద్వారా ఆర్టీసీ అద్దె బస్సుల నిర్వహణ, సోలార్ విద్యుత్ ప్లాంట్లు, పెట్రోల్ బంకులు, రైస్ మిల్లుల స్థాపన వంటి కార్యక్రమాల ద్వారా మహిళలకు ఆర్థిక స్వావలంబన కల్పిస్తున్నామని చెప్పారు. జిల్లాలోని 52,059 మహిళా సంఘాలకు రూ.57.15 కోట్ల వడ్డీ రాయితీ విడుదల చేశామని తెలిపారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో రైతు భరోసా క్రింద 3,43,997 మంది రైతులకు రూ.270.93 కోట్ల నిధులు జమ చేశామని తెలిపారు. యాసంగి సీజన్‌లో 18,774 మంది రైతుల నుంచి 1,42,273 మెట్రిక్ టన్నుల ధాన్యం, 40,370 మంది రైతుల నుంచి 2,80,000 మెట్రిక్ టన్నుల మొక్కజొన్న కొనుగోలు చేసినట్లు వెల్లడించారు. కళ్యాణ లక్ష్మి పథకం క్రింద గత రెండున్నర సంవత్సరాలలో 8,858 మంది లబ్ధిదారులకు రూ.88.68 కోట్ల ఆర్థిక సహాయం అందించామని తెలిపారు. జిల్లాలో విద్యుత్, సాగునీరు, వ్యవసాయం, విద్య, వైద్యం, గ్రామీణాభివృద్ధి, పట్టణాభివృద్ధి, మహిళా సాధికారత, ఉపాధి, క్రీడలు, పర్యాటకం రంగాల్లో వేల కోట్ల రూపాయలతో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల జీవితాల్లో గుణాత్మక మార్పులు తీసుకువస్తున్నాయని పేర్కొన్నారు. జిల్లాలో వివిధ 33/11 కేవీ సబ్‌స్టేషన్లలో 16 పవర్ ట్రాన్స్‌ఫార్మర్లను రూ.20 కోట్లతో, 12 అదనపు పవర్ ట్రాన్స్‌ఫార్మర్లను రూ.110 కోట్లతో ఏర్పాటు చేశామని తెలిపారు. వినియోగదారులకు నిరంతరాయ విద్యుత్ సరఫరా కోసం రూ.15.90 కోట్ల వ్యయంతో 36 ఇంటర్ లింకింగ్ లైన్ల నిర్మాణం చేపట్టామని, 31 కొత్త 33/11 కేవీ సబ్‌స్టేషన్లకు రూ.100 కోట్ల నిధులు మంజూరు చేసినట్లు వెల్లడించారు. మధిర పట్టణంలో భూగర్భ కేబులింగ్ పనులు చేపట్టి ఆధునిక విద్యుత్ మౌళిక సదుపాయాలు కల్పిస్తున్నామని చెప్పారు. గ్రీన్ ఎనర్జీ లక్ష్యంగా జిల్లాలోని 2,718 ప్రభుత్వ భవనాలపై సోలార్ ప్యానెళ్ల ఏర్పాటుకు కార్యాచరణ సిద్ధం చేశామని తెలిపారు. సోలార్ స్వయం సమృద్ధి లక్ష్యంగా బోనకల్ మండలంలోని 22 గ్రామాలతో పాటు సిరిపురం, లక్ష్మీపురం, చెరువుమాదారం, రఘునాథపాలెం, శ్రీరామగిరి, లచ్చగూడెం గ్రామాలను పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసినట్లు తెలిపారు. విద్యా రంగంలో జిల్లాలోని ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి ఒకటి చొప్పున ఐదు ప్రభుత్వ ఐటీఐలను అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లుగా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. 28 పీఎం శ్రీ పాఠశాలల్లో అదనపు తరగతి గదులు, సైన్స్ ల్యాబ్‌లు, మరమ్మతు పనులు పూర్తి చేసినట్లు తెలిపారు. పాలేరు నియోజక ప్రాంతంలో జేఎన్‌టీయూ ఇంజినీరింగ్ కళాశాల ఏర్పాటు చేయడంతో పాటు శాశ్వత భవన నిర్మాణానికి చర్యలు చేపట్టామని తెలిపారు. ఖమ్మం వైద్య కళాశాల శాశ్వత భవన నిర్మాణ పనులు చేపట్టినట్లు పేర్కొన్నారు. గతంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సుల ద్వారా వచ్చిన దరఖాస్తులను పరిశీలించి అర్హులైన రైతులకు భూ పట్టాలు అందించామని తెలిపారు. ప్రస్తుతం 1,12,442 సాధా బైనామా దరఖాస్తులను వేగంగా పరిష్కరించి అర్హులకు పట్టాదారు పాస్ పుస్తకాలు అందించేందుకు చర్యలు చేపడుతున్నామని చెప్పారు. గత ఏడాది కాలంలో సుమారు 8,500 మంది రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు అందించినట్లు తెలిపారు. సాగునీటి రంగంలో సీతారామ ఎత్తిపోతల పథకం కింద రాజీవ్ లింక్ కెనాల్ పనులు పూర్తి చేసి వైరా రిజర్వాయర్‌కు అనుసంధానం చేసే చర్యలు చేపట్టామని తెలిపారు. సత్తుపల్లి ట్రంక్ పనుల్లో భాగంగా యాతాలకుంట టన్నెల్ పనులను పూర్తి చేశామని చెప్పారు. మంచుకొండ లిఫ్ట్ ఇరిగేషన్ పథకం ద్వారా 2,412 ఎకరాలకు సాగునీరు అందిస్తున్నామని తెలిపారు. 107 కోట్లతో మున్నేరు--పాలేరు లింక్ పనులు, రూ.525.36 కోట్లతో మున్నేరు రిటైనింగ్ వాల్ నిర్మాణం కొనసాగుతోందన్నారు. మధిర, ఎర్రుపాలెం మండలాల్లో నాగార్జునసాగర్ చివరి ఆయకట్టుకు సాగునీరు అందించేందుకు రూ.630 కోట్లతో జవహర్ ఎత్తిపోతల పథకాన్ని చేపట్టి 33 వేల ఎకరాలకు సాగునీరు అందేలా కార్యాచరణ అమలు చేస్తున్నామని తెలిపారు. ఆయిల్‌పామ్ సాగు విస్తరణకు ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తూ 2025-26 సంవత్సరంలో 9,913 ఎకరాలలో కొత్త సాగును ప్రోత్సహించి రైతులకు రూ.23.30 కోట్ల సబ్సిడీ అందించినట్లు తెలిపారు. ఖమ్మం మార్కెట్ యార్డును రూ.155 కోట్లతో మోడల్ మార్కెట్‌గా అభివృద్ధి చేస్తున్నామని, మద్దులపల్లి ప్రాంతంలో నూతన మార్కెట్ యార్డును పూర్తిస్థాయిలో ఏర్పాటు చేసి విజయవంతంగా నిర్వహిస్తున్నామని చెప్పారు. మిషన్ భగీరథతో పాటు 8,049 చేతి పంపులు, 1,342 పీడబ్ల్యూఎస్ పథకాలు, 292 సింగిల్ ఫేజ్ మోటార్లు, 268 మంచినీటి బావుల ద్వారా తాగునీటి సరఫరా కొనసాగుతోందన్నారు. వేసవి కాలంలో నీటి ఎద్దడి నివారణకు రూ.21.30 కోట్లతో 108 పనులకు పరిపాలన అనుమతులు మంజూరు చేసినట్లు తెలిపారు. ఖమ్మం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో రూ.23.75 కోట్లతో నిర్మిస్తున్న 50 పడకల క్రిటికల్ కేర్ భవనం తుదిదశకు చేరుకుందని చెప్పారు. సత్తుపల్లి, వైరా, ముదిగొండ, ఎర్రుపాలెం, తిరుమలాయపాలెం, కూసుమంచి ప్రాంతాల్లో వందల కోట్ల రూపాయలతో ఆరోగ్య మౌళిక సదుపాయాల అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికలను విజయవంతంగా నిర్వహించడంతో పాటు కేంద్ర ఆర్థిక సంఘానికి సంబంధించి 2023-24, 2024-25 ఆర్థిక సంవత్సరాలకు రూ.86.37 కోట్ల నిధులను గ్రామాలకు విడుదల చేసినట్లు తెలిపారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో భాగంగా గత ఆర్థిక సంవత్సరంలో 31 జాబ్ మేళాలు నిర్వహించి 336 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించామని తెలిపారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మే 4న నిర్వహించిన మెగా జాబ్ మేళాలో 654 మంది యువతకు ఉపాధి అవకాశాలు లభించాయని చెప్పారు. టీజీ ఐపాస్ ద్వారా రూ.436 కోట్ల పెట్టుబడులతో 200 పారిశ్రామిక యూనిట్లకు అనుమతులు మంజూరు చేసి 1,391 మందికి ఉపాధి కల్పించినట్లు వెల్లడించారు. జిల్లా యువజన, క్రీడా శాఖ ఆధ్వర్యంలో 21 బ్యాచ్‌ల ద్వారా 1,605 మంది యువతీ యువకులకు బ్యూటీషియన్, కంప్యూటర్, ఫ్యాషన్ డిజైనింగ్ తదితర కోర్సుల్లో నైపుణ్య శిక్షణ అందించగా పలువురు ఉపాధి పొందినట్లు తెలిపారు. 2025-26 సంవత్సరంలో జిల్లా క్రీడాకారులు జాతీయ స్థాయిలో 24 పతకాలు, రాష్ట్ర స్థాయిలో 314 పతకాలు సాధించారని చెప్పారు. 44 వేసవి క్రీడా శిక్షణా శిబిరాల ద్వారా 1,416 మంది క్రీడాకారులకు శిక్షణ అందిస్తున్నామని తెలిపారు. సీఎం కప్-2026 పోటీల్లో జిల్లా నుంచి 510 మంది పాల్గొని 72 పతకాలు సాధించారని పేర్కొన్నారు. ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియంలో రూ.8.50 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న 400 మీటర్ల 8 లైన్ల సింథటిక్ అథ్లెటిక్ ట్రాక్ పనులు ముగింపు దశకు చేరుకున్నాయని వెల్లడించారు. పర్యాటక రంగ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ఖమ్మం ఖిల్లా వద్ద రూ.29 కోట్ల వ్యయంతో రోప్‌వే నిర్మాణ పనులు చేపట్టి 2026 డిసెంబర్ నాటికి పూర్తి చేసేలా చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. పాలేరు సరస్సు అభివృద్ధికి రూ.5 కోట్లు, నేలకొండపల్లి బౌద్ధ స్థూపం అభివృద్ధికి రూ.2.50 కోట్లు, మధిర పెద్ద చెరువులో పర్యాటక సౌకర్యాల కల్పనకు రూ.6 కోట్లు కేటాయించినట్లు వెల్లడించారు. నగరంలో ప్రజలు సాఫీగా ప్రయాణం కొనసాగించేందుకు ఆరు ప్రధాన రహదారుల విస్తరణ పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. అమృత్ 2.0 పథకం క్రింద రూ.250 కోట్లతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, ఎస్‌టీపీ నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయని చెప్పారు. మధిరలో వైరా నదికి సమాంతరంగా రూ.65 కోట్లతో రిటైనింగ్ వాల్ నిర్మాణం చేపట్టామని, సత్తుపల్లిలో రూ.15 కోట్లతో 34 అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 427 కిలోమీటర్ల రహదారులను రూ.1,230 కోట్ల అంచనాతో అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామని తెలిపారు. మున్నేరు నదిపై రూ.180 కోట్లతో తీగల వంతెన నిర్మాణం కొనసాగుతోందన్నారు. ఆర్ అండ్ బీ శాఖ ద్వారా రూ.2,927.69 కోట్లతో 133 అభివృద్ధి పనులు మంజూరు చేయగా 23 పనులు పూర్తి చేసి మిగిలిన పనులు వివిధ దశలలో ఉన్నాయని పేర్కొన్నారు. గత రెండు సంవత్సరాలలో ఉపాధి హామీ పథకం క్రింద మొత్తం 4,078 సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులను రూ.173.73 కోట్ల అంచనా వ్యయంతో మంజూరు చేయగా 3,075 పనులు పూర్తి చేసినట్లు తెలిపారు. గ్రామ పంచాయతీ భవనాలు, అంగన్‌వాడీ భవనాలు, వీఓ భవనాలు, పీఎంజీఎస్‌వై రహదారులు, వంతెనలు, సీఆర్ఆర్ గ్రాంట్ల క్రింద చేపట్టిన పనులు గ్రామీణ మౌళిక సదుపాయాల అభివృద్ధికి దోహద పడుతున్నాయని పేర్కొన్నారు. అనంతరం స్వాతంత్ర్య సమరయోధులను, అమరవీరుల కుటుంబ సభ్యులను ఉప ముఖ్యమంత్రి సత్కరించారు. పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పందిళ్లపల్లి, ఖమ్మం త్రివేణి పాఠశాల విద్యార్థినుల నృత్య ప్రదర్శన, సంభానీనగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు చెందిన 5వ తరగతి విద్యార్థుల బృంద ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అనంతరం జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ (డీఆర్‌డీఏ), పౌర సరఫరాల శాఖ, గృహ నిర్మాణ శాఖ, తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ఆర్టీసీ), రవాణా శాఖ రోడ్డు భద్రత అంశాలపై ఏర్పాటు చేసిన శకటాల ప్రదర్శనను ఉప ముఖ్యమంత్రి పరిశీలించారు. ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమా లను శకటాల ద్వారా సమర్థవంతంగా ప్రదర్శించిన అధికారులను అభినందించారు. శకటాల ప్రదర్శన అనంతరం రెండవ విడత ఇందిరమ్మ ఇండ్ల పథకానికి ఎంపికైన 10 మంది అర్హులైన లబ్ధిదారులకు ఉప ముఖ్యమంత్రి మంజూరు ఉత్తర్వులను అందజేశారు వివిధ శాఖలు ఏర్పాటు చేసిన ప్రదర్శన స్టాల్స్‌ను సందర్శించి ఆయా శాఖలు అమలు చేస్తున్న కార్యక్రమాలు, ప్రజలకు అందిస్తున్న సేవలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, సిపి సునీల్ దత్, అదనపు కలెక్టర్ పి శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, డిఎఫ్ఓ అనుజ్ అగర్వాల్, సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్,అమరవీరుల కుటుంబ సభ్యులు, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, పోలీసు అధికారులు, వివిధ శాఖల సిబ్బంది, విద్యార్థులు, స్వాతంత్ర్య సమరయోధులలు, వారి కుటుంబ సభ్యులు, మీడియా ప్రతినిధులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# అమరవీరుల స్ఫూర్తితో ముందుకు పోవాలి

**ఖమ్మం నీలగిరి వార్త మే 2:**

ది ఖమ్మం గ్రానైట్ ట్రేడర్స్ అండ్ మార్కర్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను స్థానిక అసోసియేషన్ కార్యాలయంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. సంఘం గౌరవ సలహాదారులు అద్దాలకు నరేందర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు తెలంగాణ అమరవీరుల త్యాగాలు స్ఫూర్తితో ప్రతి ఒక్కరు సమాజ అభ్యున్నతికి పాటుపడాలన్నారు. కార్యక్రమానికి ముందు అమరవీరులకు నివాళు లు అర్పిస్తూ తెలంగాణ తల్లికి జై తెలంగాణ అంటూ నినదించారు . ఈ కార్యక్రమంలో గౌరవ సలహాదారులు అదాలత్ నరేందర్ గారితో పాటు గౌరవ అధ్యక్షులు ఉపేందర్ సంఘం అధ్యక్షుడు నూనావత్ కిషన్ ఉపాధ్యక్షులు నజీర్ పాషా భద్రం, సెక్రెటరీ జానీ, ట్రెజరర్ ఆకుల సైదులు, నామల నరసింహారావు, కత్రం గిరి గట్ల అంజయ్య పుట్ల రఘుబాబు హనుమంతరావు రాంబాబు, మరియులివ ద్లకొండ శ్రీను, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.



# గాడ్ అఫ్ తెలంగాణ సర్దార్ వల్లభాయ్ పటేల్.

### తెలంగాణ ఉద్యమకారుడు రావుల నరేష్

### తెలంగాణ ప్రజలను నిజాం

### స్టాచ్యూ ఆఫ్ యూనిటీ వద్ద తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

నిరంకుశ పాలన నుండి విముక్తి చేసిన మహనీయుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ గాడ్ వోగ్ తెలంగాణ అని తెలంగాణ ఉద్యమకారులు రావుల నరేష్ అన్నారు. సోమవారం స్టాచ్యూ ఆఫ్ యూనిటీ వద్ద తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. వరంగల్ నగరంలోని రంగసాయిపేట ఆరెకటిక పరపతి సంఘం ఆధ్వర్యంలో గుజరాత్ యాత్ర చేపట్టారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని గుజరాత్ లోని నర్మదా నదీ తీరంలో గల 546 అడుగుల సర్ధార్ వల్లబాయ్ పటేల్ విగ్రహాన్ని సందర్శించి వల్లభాయ్ పటేల్ విగ్రహానికి నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా రావుల నరేష్ మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలనను అంతం చేసి హైదరాబాద్ సంస్థానాన్ని భారతదేశంలో విలీనం చేయడం వల్లే తెలంగాణ ప్రాంత ప్రజలు స్వాతంత్ర్యం పొందారని అందుకే వల్లభాయ్ పటేల్ ను గాడ్ అఫ్ తెలంగాణ గా అభివర్నిస్తారని అన్నారు. మూడు తరాల ఉద్యమం, వేలాది మంది బలిదానాలోతోనే తెలంగాణ సిద్ధించ్చిందని అన్నారు. ప్రపంచంలోని అద్భుతమైన కట్టడాలలో స్టాచ్యూ ఆఫ్ యూనిటీకి ప్రత్యేకత ఉందని అన్నారు. భారతీయులంతా ఐక్యతతో దేశ భక్తిని చాటడమే ఉక్కుమనిషి వల్లభాయ్ పటేల్ కి మనం ఇచ్చే నిజమైన నివాళి అని కొనియాడారు తెలంగాణ ప్రజలు పటేల్ ను ఎప్పుడు మరవరని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్ష కార్యదర్శులు రావుల బాలరాజు, రావుల నవీన్, రాజకుమార్, ప్రవీణ్, గోగికర్ నాగరాజు, సంతోష్, శ్రీకాంత్,రావుల సురేష్, మహేష్, పున్నం రాజు,గంగాధర్,ఆన్ కార్ అశోక్, రమేష్, రావుల హరీష్, అఖిల్, విరాట్ 150 మంది సభ్యులు పాల్గొన్నారు.




# కొనయమాకుల లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పనులను పరిశీలించిన.

### ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

గీసుగొండ మండలం కొనయమాకుల లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు నిర్మాణ పనులను పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు.అనంతరం ప్రాజెక్టు పనుల పురోగతిని పరిశీలించి,నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులకు సాగునీటి సమస్యలు లేకుండా చేయడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. కొనయమాకుల లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పూర్తయితే పరిసర ప్రాంతాల రైతులకు సాగునీరు అందుబాటులోకి వచ్చి వ్యవసాయాభివృద్ధికి ఎంతో దోహదపడుతుందని తెలిపారు.ప్రాజెక్టు నిర్మాణంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా పనులు చేపట్టాలని, నిర్దేశిత గడువులోగా పూర్తి చేసి రైతులకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు.



Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

# పేదల సొంతింటి కల ఇందిరమ్మ ప్రభుత్వంలో నెరవేరుతుంది

పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందిస్తున్నాం

నూతన ఇందిరమ్మ గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న.

పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

సంగెం మండలం తిమ్మాపురం గ్రామంలో నూతన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభోత్సవం చేసి, సందర్భంగా లబ్ధిదారులకు శాలువాతో సన్మానించి, కుటుంబ సభ్యులతో ఆనందాన్ని పంచుకున్నారు.ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ళను ప్రారంభోత్సవం చేయడం ఎంతో సంతోషకరంగా ఉందని,పేదల కళ్ళలో ఆనందం నింపడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని,ఇందిరమ్మ ఇండ్లు లేని గ్రామాలు లేవని అన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రాధాన్యత క్రమంలో దశలవారీగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామన్నారు.గత ప్రభుత్వంలో శిలాఫలకాలికే పరిమితమయ్యారని, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో అభివృద్ధి సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదిగాలనే సంకల్పంతో కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.



# ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న.

వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

హనుమకొండలోని కాలేజీ కళాక్షేత్రంలో నిర్వహించిన ఇందిరమ్మ ఇళ్లు, 2బీహెచ్ఖ ఇండ్ల పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్థానిక శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి తో కలిసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు ఇళ్ల మంజూరు పట్టాలను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ముందుగా, రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో భాగంగా హనుమకొండ, వరంగల్ జిల్లాల పార్టీ కార్యాలయంలో రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పోగులేటి శ్రీనివాస్ రెడ్డి తో కలిసి జాతీయ పతాక ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. సోనియాగాంధీ చిత్ర పటానికి ఎంపీ డాక్టర్ కడియం కావ్య పాలాభిషేకం చేశారు.అనంతరం న్యూ శాయంపేటలో 32 కోట్ల 24 లక్షలతో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ప్రారంభించారు.ఈ సందర్భంగా కాలేజీ కళాక్షేత్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ పేదల సొంతింటి కలను కాంగ్రెస్ ప్రభుత్వం సాకారం చేస్తోందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు.గతంలో ఇల్లు కోసం సంవత్సరాల తరబడి ఎదురుచూసిన కుటుంబాలకు నేడు గౌరవప్రదమైన జీవనం అందించేలా ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రభుత్వం అమలు చేస్తోందని తెలిపారు. సొంత ఇల్లు అనేది కేవలం నాలుగు గోడలు కాదని, ప్రతి కుటుంబానికి భద్రత, ఆత్మగౌరవం, భవిష్యత్తుపై భరోసా కల్పించే సాధనమని పేర్కొన్నారు. ప్రతిపక్షాలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను స్వాగతించాల్సిన సమయంలో విమర్శలకే పరిమితమవుతున్నాయని విమర్శించారు. ప్రజల సమస్యల పరిష్కారం కంటే రాజకీయ లబ్ధిపైనే వారి దృష్టి ఉందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం మాటలతో కాదు, చేతలతో పాలన అందిస్తూ పేదల జీవితాల్లో మార్పు తీసుకువస్తోందని స్పష్టం చేశారు. పేదల జీవితాల్లో వెలుగులు నింపడమే ప్రభుత్వ లక్ష్యమని, అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు ప్రజలు విశేష ఆదరణ చూపుతున్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్, అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# కామారెడ్డిలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు

బిసి వెల్ఫేర్ సలహాదారు హనుమంతరావును మర్యాదపూర్వకంగా కలిసిన డిసిసి ఉపాధ్యక్షులు గంప ప్రసాద్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరివార్త:**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని కామారెడ్డి పట్టణంలో ఆద్యంతం స్నేహపూర్వక వాతావరణంలో శుభాకాంక్షల మార్పిడి జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వ బిసి వెల్ఫేర్ సలహాదారు హనుమంతరావు ని డిసిసి ఉపాధ్యక్షులు గంప ప్రసాద్ మర్యాదపూర్వకంగా కలిసి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, ముఖ్యంగా బిసి వర్గాల పురోగతిపై చర్చించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు సామాన్య ప్రజలకు ఎంతో మేలు చేస్తున్నాయని గంప ప్రసాద్ అభిప్రాయపడ్డారు.
హనుమంతరావు కూడా తెలంగాణ సాధనలో ప్రజల పాత్రను గుర్తుచేస్తూ, అభివృద్ధి పథంలో రాష్ట్రం మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు.



# అమరుల త్యాగాలు ప్రజల పోరాటాలు ఫలితంగానే ప్రత్యేక రాష్ట్రం.

తెలంగాణ ఉద్యమ ఆకాంక్షలు నెరవేర్చాలి.

సిపిఐ వరంగల్ జిల్లా కార్యదర్శి షేక్ బాష్ మియా.

తెలంగాణ అవతరణ దినోత్సవం సందర్భంగా సిపిఐ వరంగల్ జిల్లా పార్టీ కార్యాలయంలో సిపిఐ జిల్లా కార్యదర్శి షేక్ షేక్ మియా జాతీయ జెండాను ఆవిష్కరించడం జరిగింది
అనంతరం సిపిఐ వరంగల్ జిల్లా కార్యదర్శి షేక్ బాష్ మియా మాట్లాడుతూ ఆనాడు ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో వివక్ష చూపిందని నీళ్ళు నిధులు నియామకాలు ఇవ్వకుండా వెనుకబాటు గురి చేసిందని 1969 లో ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు చేయాలని ఆనాడు వేలాదిమంది విద్యార్థులు ఉద్యమం ప్రారంభమై అనేకమంది ఉద్యమాలతో ప్రాణాలు కోల్పోయారని కొందరు స్వార్థపరులు తమ రాజకీయ ప్రయోజనాల కోసం ఉద్యమాన్ని తాకట్టు పెట్టారన్నారు. మలి దశ జరిగిన ఉద్యమంలో విద్యార్థులు కీలకపాత్ర పోషించి పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహించారని ఉవేతున సాగిన ఉద్యమంలో సకల జనులు అన్ని వర్గాల ప్రజలు రాజకీయ పార్టీలు పోరాటాలు కొనసాగించారని తెలంగాణ రాష్ట్ర సాధన కోసం వందలాదిమంది తమ ప్రాణాలు సైతం కోల్పోయారని, అనేకమంది ఉద్యమ బాట పట్టి పోరాటం కొనసాగించారన్నారు. సిపిఐ పార్టీ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు కొనసాగించామన్నారు. జాతీయ పార్టీ అయి కూడా ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తీర్మానం చేసి, ప్రత్యక్ష ఆందోళనలు కొనసాగించామన్నారు రాష్ట్రం ఆవిర్భవించి 13 సంవత్సరాలైనా అమరులైనటువంటి కుటుంబాలను గుర్తించడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని, కనీసం ఉద్యమకారులను గుర్తిస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ఒక కమిటీ వేసిందని, ఆ కమిటీ ఇప్పటికైనా ఉద్యమకారులను గుర్తించి, అమరుల వీరుల కుటుంబాలను ఆదుకోవాలని, నిరుద్యోగ యువత కోసం సడలింపు ఇవ్వాలని (వయోపరిమితి పెంచాలని), తెలంగాణ ప్రభుత్వం ఉద్యమకారులకు ఎన్నికల ముందు ఇచ్చినటువంటి హామీ అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సిపిఐ పార్టీ జెండాను సిపిఐ వరంగల్ జిల్లా సహాయ కార్యదర్శి దండు లక్ష్మణ్ ఆవిష్కరించారు.ఈ జిల్లా కార్యవర్గ సభ్యులు గుండె బద్రి జిల్లా సమితి సభ్యులు ఓర్సు రాజు యాకాంబ్ర చారి ఎండి అక్బర్ పాషా సుంకరి భవాని ల్యాదల్ల శరత్ దామర కృష్ణ చిట్యాల సువర్ణ శ్వేత ఎండి యాకుబ్ సంద్ర కుమార్ బాశెట్టి ఉమ వనం సౌందర్య తస్లీమ్ గజవెల్లి చిరంజీవి జన్ను రాజు వెంకటాద్రి కాజా మైనుద్దీన్ షంషుద్దీన్ సారంగం జన్ను హరిబాబు తదితరులు పాల్గొన్నారు.





# తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి జిల్లా కేంద్రంలో జరిగిన తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు, సీనియర్ కాంగ్రెస్ నేత వి. హనుమంతరావు హాజరయ్యారు. కామారెడ్డికి విచ్చేసిన టిపీసీసీ ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు విహెచ్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. కామారెడ్డి ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో విహెచ్ ను కలిసి శాలునాతో సన్మానం చేసి వెంకటేశ్వర స్వామి మెమంటో ను అందించారు. ఈ సందర్భంగా కామారెడ్డిలో కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు కృషి చేయాలనీ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు వి హెచ్ కోరారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. అంతకు ముందు హౌజింగ్ బోర్డు కాలనీలో గల తెలంగాణ అమరవీరుల స్తూపం వద్ద టీ పీసీసీ ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో, డీడీసీ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, సెక్రటరీలు, జూలూరు సుధాకర్,నిమ్మ విజయకుమార్ రెడ్డి, సబ్బాని హరికృష్ణ,మున్సిపల్ కౌన్సిలర్, గడ్డమీది మహేష్, తాటి ప్రసాద్ లావణ్య, క్రీడా అధ్యక్షులు నర్సాగౌడ్,మాజీ కౌన్సిలర్లు, సలీం,రంగ రమేష్ గౌడ్, కామారెడ్డి సేవాదళ్ యూత్ అధ్యక్షులు, నర్సుల మహేష్,అరుణ్, రాహుల్, శశి,ఉన్నారు.



# బంగారు తెలంగాణాను నిర్మిద్దాం..

అమర వీరుల కలలను సాకారం చేద్దాం..

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవంలో బత్తుల

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి, జూన్ 2:**

బంగారు తెలంగాణాను నిర్మించడంతోపాటు అమర వీరుల కలలను సాకారం చేద్దామని తెలంగాణ ఉద్యమకారుడు బత్తుల సోమయ్య పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలంగాణ ఉద్యమ కారుల ఐక్య వేదిక ఆధ్వర్యంలో ఎదులాపురం మునిసిపాలిటీ ఆటోనగర్ లో జరిగిన కార్యక్రమంలో సోమయ్య మాట్లాడారు. తొలుత రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురష్కరించుకుని జాతీయ జెండాను ఆవిష్కరించారు. తొలిమలి తెలంగాణ ఉద్యమంలో అసువులు బాసిన అమరవీరులకు, తెలంగాణ కోసం తమ జీవితాన్ని అంకితమనర్చిన మహానుభావుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. స్వీట్లు పంపిణి చేసారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ప్రసంగిస్తు అనేక దశాబ్దాల పాటు నీళ్లు నిధులు, నియామకాలతో పాటు తెలంగాణ అస్తిత్వంకోసం సాగిన పోరాటం మనం విజయం సాధించడం చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగిన రోజని కొనియాడారు. ముల్కి- నాన్ ముల్కి పై జరిగిన నిజాం కాలంలోనే తెలంగాణ అస్తిత్వం, పోరాటం, ఉద్యమం ఎంతటి మహత్తరమైనదో అనంతరం 1969లో జరిగిన తొలి తెలంగాణ పోరాటం సందర్భంగా ఖమ్మం జిల్లా వేదికగా ఆమరణ నిరాహార దీక్ష ప్రారంభమైన విషయాన్ని గుర్తు చేస్తూ.. ఆ నాడే కొన్ని వందల మంది ప్రాణ త్యాగాలు చేశారని తెలిపారు. ఈ క్రమంలోనే మలి తెలంగాణ ఉద్యమం సకల జనుల ఆమోదంతో ఉవ్వెత్తున లేచి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావంపై ఆ నాటి యూపీఏ ప్రభుత్వం నుంచి సానుకూల ప్రకటనను వెలువరించిందని అన్నారు. ప్రత్యేక తెలంగాణ పోరాటం కేవలం నీళ్లు, నిధులు, నియామకాలే లక్ష్యంగా సాగలేదని దీనిలో అంతర్భాగంగా మన అస్తిత్వం ప్రధానంగా ఉన్న విషయాన్ని ఎత్తి చూపుతూ దొరల – ఆంధ్ర వలస వాదుల పాలనలో ధ్వంసమైన ప్రజాస్వామిక విలువలు, సామాజిక తెలంగాణ అంతర్లీన భావనతో కదలాడిన యావత్ తెలంగాణ ప్రజానీకం నేడు భౌగోళిక తెలంగాణ ఏర్పాటుతో మరోసారి దగాకు గురైందని ఆవేదన వ్యక్తం చేశారు. సబ్బండ వర్గాల సమాహారం తెలంగాణ అస్తిత్వం తెలంగాణ జీవన శ్రవంతి అని గుర్తు చేస్తూ... భౌగోళిక తెలంగాణ ఏర్పడినా తెలంగాణ ప్రజానీకానికి ఒనగూడింది ఏమీలేదని మరోసారి ఆంధ్ర వలస వాదుల పెత్తనమే కొనసాగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. దశాబ్దాల పాటు కొనసాగిన తెలంగాణ పోరాటం–అస్తిత్వంలో ఏనాడు కూడా సహకరించని.., పైగా విద్రోహానికి పాల్పడ్డ కొన్ని వర్గాలు తెలంగాణ ఆవిర్భావ ఫలాలు ముందు వరసలో నిలబడి అందుకోవడం గమనార్హమని అన్నారు. ఎట్ట కేలకు రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల తెలంగాణ ఉద్యమకారుల డిమాండ్లను అంగీకరించి కమిటీ వేయడం హర్షించ దగ్గ, స్వాగతించ దగ్గ మంచి నిర్ణయమని అన్నారు. త్వరలోనే కమిటీ నిజమైన అర్హులైన ఉద్యమకారులను గుర్తించి వారికి తగిన ప్రాధాన్యత క్రమంలో గౌరవ సత్కారాలను అందజేయాలని అన్నారు. ఇంతటితో తెలంగాణ ఉద్యమకారుల లక్ష్యం నెరవేరి పోదని, సామాజిక తెలంగాణ – బంగారు తెలంగాణ దిశగా మన ప్రయాణం కొనసాగాలని పిలుపునిచ్చారు. అప్పుడే తెలంగాణ అమర వీరులకు మనం నిజమైన నివాళి అర్పించిన వారవుతామని బత్తుల సోమయ్య ప్రకటించారు. ఈ కార్యక్రమంలో శిరీష రెడ్డి, రంజిత్ రెడ్డి, అంగిడి బిక్షం, అంబాల రామారావు, కుక్క సత్యం, తునికిపాటి చారి, కాలింగ్ గురవయ్య, రామాంజనీయులు, బోలికొండ పాపయ్య, అశోక్ సింగ్, జంపని అంజయ్య, వాడిత్య రాజేష్ నాయక్, వడ్డెబోయిన వెంకటేశ్వర్లు, అప్పలనేని రామారావు, మస్నా రమేష్, అర్వపల్లి లక్ష్మీనారాయణ, ధనుంజయ, నర్సింహా, తోట వెంకటనారాయణ, లంజపల్లి రామస్వామి, గజ్జెల ఎల్లయ్య, ఉల్లంగి పద్మ, అరుణ, సుజిత, గుమ్మ సీతమ్మ, కూరపాటి కృష్ణమూర్తి, వీరబాబు, బిక్షమా చారి, దరిపల్లి వీరబాబు, రామ్మూర్తి నాయక్, మంగీలాల్ నాయక్, మీగడ రామారావు, రిటర్డ్ ఆర్. ఐ ముత్యయ్య, రిటైర్డ్ వి ఈ ఓ గోవిందు, అమరవీరులు విమల్ ప్రసాద్ భార్య ఉమా, గద్దల కొండలు భార్య స్రవంతి, ఉస్మానియా యూనివర్సిటీ మోదుగు సూర్య కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర మహిళ జేఏసీ ఆధ్వర్యంలో అమరవీరుల స్థూపం వద్ద నివాళులు

**వేములవాడ ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఉద్యమ కళాకారుల అమరుల కుటుంబాల ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్లు 250 గజాల స్థలం ఇవ్వాలి 100 ఏకారలలో అమరవీరులకు స్మృతి వనం ఏర్పాటు చెయ్యాలి ప్రభుత్వనికి అమరవీరుల ఉద్యమకారుల కుటుంబ సభ్యులు డిమాండ్ రాజాన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ లో అమరవీరుల స్థూపం వద్ద టీయు జేఏసి రాష్ట్ర చైర్మన్ సుల్తాన్ యాదగిరి ఆదేశాల మేరకు వేములవాడ ప్రధాన కార్యదర్శి లాల దేవ మల్లరాపు పద్మ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ మాట్లాడారు మన తెలంగాణ రాష్ట్రం కోసం ఉద్యమ కారుల త్యాగాలు మరువలేనివి వారి రక్తం చెమట కన్నీటి ఫలితం ఏందరొ అమరవీరుల ప్రాణత్యాగాల ఫలితమే నెటి తెలంగాణ రాష్ట్రం ఉద్యమంలో పాల్గొన్న ప్రతి అమరవీరుడు ఉద్యమ కారుడు ఉద్యమ కళాకారుడు ప్రతి ఒక్కరూ గౌరవించబడాలి వారి కుటుంబాల సంక్షేమం ఉద్యమకారుల గుర్తింపు వారికి తగిన సదుపాయాలు కల్పించడం తెలంగాణ ప్రభుత్వం బాద్యత తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావించిన రోజు సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం మా ఉద్యమకారులకు ఇచ్చిన మాట ప్రకారం 250 గాజల ఇంటి స్థలం 29000 వేయిాల పెన్షన్ మరియు 100 ఏకారలలొ అమరవీరులకు స్మృతి వనం ఏర్పాటు చెయ్యాలని టీయు జేఏసి రాష్ట్ర కమిటీ చైర్మన్ సుల్తాన్ యాదగిరి మహిళా చైర్మన్ శోభారాణి ఆదేశాల మేరకు రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ ప్రధాన కార్యదర్శి లాల దేవ నాయకత్వం లో మల్లరాపు పద్మ మరియు మిగతా ఉద్యమకారుల అందరం డిమాండ్ చేస్తున్నాము అని తెలిపారు ఇచట మమత లక్ష్మీ రమదేవి నిర్మల ఎల్లవ్వ రమ జ్యోతి లావణ్య రాణి లక్ష్మి దుర్గవ్వ నర్సవ్వ తదితరులు పాల్గొన్నారు.







## శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహణ

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో మంగళవారం (02-06-2026) తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థానం భీమేశ్వర సదన్‌లో ఆలయ కార్యనిర్వహణాధికారి (ఈవో) శ్రీమతి ఎల్. రమాదేవి గారు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.పతాకావిష్కరణ అనంతరం ఆలయ ఎస్పీఎఫ్ సిబ్బంది ఈవో గారికి గార్డ్ ఆఫ్ ఆనర్ అందజేశారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తమ ప్రాణాలను అర్పించిన అమరవీరులకు నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, పూలమాల సమర్పణ, హారతి కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ అర్చకులు, వేద పండితులు వేదాశీర్వచనాలు అందజేసి తెలంగాణ రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలని, ప్రజలు సుఖశాంతులతో ఉండాలని ప్రార్థించారు.అనంతరం నిర్వహించిన సభలో ఈఓ ఎల్. రమాదేవి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం కోసం జరిగిన ఉద్యమం, అమరవీరుల త్యాగాలు, రాష్ట్రం సాధించిన అభివృద్ధి గురించి వివరించారు. తెలంగాణ రాష్ట్ర ప్రగతిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఆలయ ఉద్యోగులు, అర్చకులు, వేద పండితులు, ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్రం అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, ఉద్యోగులు, అర్చకులు, వేద పండితులు, ఎస్పీఎఫ్ సిబ్బంది, ప్రజాప్రతినిధులు మరియు భక్తులు పాల్గొన్నారు.



## పట్టణ బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

### పట్టణ అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్

### బీజేపీ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు ప్రతాప రామకృష్ణ

బిజెపి ఆధ్వర్యంలో మొదటగా పార్టీ ఆఫీసులో ప్రతాప రామకృష్ణ చేతుల మీదుగా జెండా ఎగరవేసుకొని తదుపరి 12 వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా 12 జాతీయ జెండాలను భీమేశ్వర రిసార్ట్స్ వద్ద బిజెపి కౌన్సిలర్స్ రాష్ట్ర నాయకులు ఆధ్వర్యంలో ఆవిష్కరించడం జరిగింది ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్ మాట్లాడుతూ వందల మంది బలిదానాలతో ఏర్పడిన తెలంగాణను ఇప్పటివరకు స్వార్థపరుల చేతికి పగ్గాలు ఇవ్వడం జరిగింది రానున్న ఎన్నికలలో దేశం కోసం ధర్మం కోసం పాటుపడే బిజెపి నీ ఆదరించి తెలంగాణ అభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు కౌన్సిలర్ ముత్యం మాట్లాడుతూ ప్రతి ఒక్క బీజేపీ కార్యకర్త అంకితభావంతో తెలంగాణకు బిజెపి పగ్గాలు చేపట్టేలా ఉద్యమించాలని అన్నారు ప్రతాప రామకృష్ణ గారు మాట్లాడుతూ బిజెపి తెలంగాణ ఉద్యమంలో అంకితభావంతో నరేంద్ర మోడీ సారథ్యం సుష్మా స్వరాజ్ గారి పోరాటం మరువలేనిది అన్నారు ప్రతి ఒక్కరు కూడా తెలంగాణ రాష్ట్ర భవిష్యత్తు కొరకు బిజెపి పార్టీని ఆదరించాలని పిలుపునిచ్చారు ఈ సందర్భంగా అందరికి స్వీట్లు పంపిణీ చేసి ఆనందం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కౌన్సిలర్ కుమ్మరి శంకర్ రాష్ట్ర ఒఇ మోర్చా కార్యదర్శి సంటి మహేష్ మల్లేశం కృష్ణస్వామి, జిల్లా నాయకులు రేగుల మల్లికార్జున్ వైభవ్ బాలరాజ్ బండ మల్లేశం కౌన్సిలర్స్ మైలారం శ్రీనివాస్,, నాయకులు పిన్నింటి హనుమన్లు వివేక్ రెడ్డి బిల్లా కృష్ణ బోనాల శివ మామిండ్ల లక్ష్మీరాజశీ మల్లేశం యాదవ్ దూలేబషా కట్కం శ్రీనివాస్ నామాల శేఖర్ సగ్గు రాహుల్ పోతారం సాయి లాలా శేఖర్ నేరెళ్ల సాయి కిరణ్ యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.









## సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని పెరేడ్ గ్రౌండ్ లో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

జాతీయ జెండా ఆవిష్కరణ చేసిన రాష్ట్ర ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్

పాల్గొన్న జిల్లా కలెక్టర్ గరిమా అగ్రవాల్ ఎస్పీ మహేష్ బి. గీతే అడిషనల్ కలెక్టర్ నగేష్ స్వరాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులకు ఘన నివాళులు అర్పించిన ఆది శ్రీనివాస్, వారి త్యాగాల ఫలితంగానే తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో దూసుకెళ్తోందన్నారు.ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక కింద జిల్లాలో 99 రోజుల కార్యాచరణ కొనసాగుతోందని, గ్రామ సభల నుంచి జిల్లా స్థాయి సమావేశాల వరకు ప్రజల భాగస్వామ్యంతో సంక్షేమ అమలు చేస్తున్నామని తెలిపారు.ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో రాజన్న సిరిసిల్ల జిల్లా రాష్ట్రంలోనే రెండో స్థానంలో నిలిచిందని, వేలాది కుటుంబాల సొంతింటి కలను ప్రభుత్వం సాకారం చేస్తోందన్నారు.సిరిసిల్ల నేతన్నలకు ఉపాధి కల్పించేందుకు భారీ స్థాయిలో వస్త్ర ఉత్పత్తి ఆర్డర్లు కేటాయించామని, దీని ద్వారా వేలాది కార్మికులకు ఉపాధి లభిస్తోందని పేర్కొన్నారు.వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధికి వందల కోట్ల రూపాయలతో పనులు కొనసాగుతున్నాయ నీ తెలిపారు.




## కామారెడ్డి మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీమతి ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు.
ఈ సందర్భంగా చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ మాట్లాడుతూ, ఎందరో అమరవీరుల త్యాగాల ఫలంగా సిద్ధించిన తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. మున్సిపాలిటీ పరిధిలో ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూ, పట్టణాభివృద్ధికి కౌన్సిలర్లు, అధికారులు, సిబ్బంది అంతా కలిసికట్టుగా పనిచేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణాలర్పించిన అమరవీరులకు ఈ సందర్భంగా ఆమె ఘనంగా నివాళులర్పించారు.
ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ ఆన్వార్,మహేష్, జావీద్,వాజీద్, అంజాద్, రాజమణి గణేష్, యునుస్, కొత్తపల్లి లలిత చిట్టి బాబు,సత్యం, వనిత రామ్మోహన్, గ్యార అఖిల, భూపాతి, లడ్డు, హఫీజ్, లక్ష్మణ్, మన్సూర్, ప్రభాకర్, ఐజాజ్ హుస్సేన్, నర్సింలు, శ్రీకాంత్, వంశీ కృష్ణ ,శ్వేత, భాను ,ప్రీతి వీపుల్, లక్ష్మణ్ రెడ్డి, నరేందర్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, వినోద, గంట మధు కృష్ణ, మాధవి ,రాణి, కో ఆప్షన్ అస్మా ముబాషీర్ అలీ, కుంభలా రవి ,కమిషనర్ పర్వతాలు, డి ఈ హన్మంతా రావు, ఆర్ ఓ గోపాల్ రెడ్డి, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించిన జిల్లా పోలీసు శాఖ

### అమరవీరుల పోరాటం, ఆత్మత్యాగాల ఫలితం

### జిల్లా ప్రజలకు, పోలీసు అధికారులకు, సిబ్బందికి తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు -- జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని తేదీ: (02-06-2026) కామారెడ్డి జిల్లా క్యాంపు కార్యాలయం మరియు జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, ఐపీఎస్ జాతీయ జెండాను ఆవిష్కరించి, పోలీసు అధికారులు, సిబ్బందితో కలిసి జాతీయ గీతాలాపన నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం అవతరించి 12 వసంతాలు పూర్తి చేసుకొని, నవశకానికి నాంది పలుకుతూ 13వ వసంతంలోకి అడుగుపెడుతున్న శుభ సందర్భంగా జిల్లా ప్రజలకు, పోలీసు అధికారులకు, సిబ్బందికి తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎందరో అమరులు చేసిన ఆత్మబలిదానాలు, మహనీయుల త్యాగాలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. వారి ఆశయ సాధనలో భాగంగా రాష్ట్ర అభివృద్ధికి ప్రతి పౌరుడు తన వంతు బాధ్యతను నిర్వర్తించాలని సూచించారు. తెలంగాణ బిడ్డలుగా రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం కోసం కృషి చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు.జిల్లా పోలీసు శాఖ తరపున కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమాల ద్వారా వివిధ రకాల ఆన్‌లైన్ మోసాలు, పోక్సో చట్టం కింద నమోదవుతున్న నేరాలు, మహిళలు మరియు చిన్నారుల భద్రతకు సంబంధించిన అంశాలపై ప్రజలను నిరంతరం అప్రమత్తం చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (అడ్మిన్) కె. నరసింహారెడ్డి, కామారెడ్డి డీఎస్పీ మధుసూదన్, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ మధుసూదన్, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు సంతోష్ కుమార్, నవీన్, ఆర్ఎస్ఐ శైలూ, ఎస్ఐలు మరియు జిల్లా పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.





# ఆర్ట్స్ కళాశాలలో తెలంగాణ అవతరణ దినోత్సవము.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

హనుమకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో మంగళవారం 12వ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.అనంతరం ఆమె మాట్లాడుతూ, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అనేక మంది విద్యార్థులు, యువత, ప్రజాసంఘాలు, ఉద్యమకారులు చేసిన త్యాగాలు చిరస్మరణీయమని అన్నారు. ప్రజల ఆకాంక్షల ఫలితంగా ఆవిర్భవించిన తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాలలో మరింత అభివృద్ధి పథంలో నడిపించేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యత నిర్వర్తించాలని పిలుపునిచ్చారు.ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల దాదాపు శతాబ్ద కాల చరిత్ర కలిగిన ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థ అని పేర్కొన్నారు. దేశ మాజీ ప్రధానమంత్రి పి.వి. నరసింహారావు, ప్రజాకవి కాళోజి నారాయణరావు వంటి మహనీయులు విద్యనభ్యసించిన ఈ విద్యాసంస్థ శతాబ్ది ఉత్సవాలను ఆగస్టు 2026 నుండి ఆగస్టు 2027 వరకు ఏడాది పొడవునా నిర్వహించనున్నట్లు వెల్లడించారు.కళాశాల నాక్ గుర్తింపు ప్రక్రియకు సిద్ధమవుతోందని, ఈ సందర్భంగా అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు సమిష్టిగా కృషి చేసి కళాశాల ప్రతిష్ఠను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ రెహమాన్, పౌర సంబంధాల అధికారి డాక్టర్ ఆర్. ఆదిరెడ్డి, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



# గోపీ మృతి పాత్రికేయ వృత్తికి తీరని లోటు
# టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా కమిటీ సంతాపం

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి జూన్ 2:**

సీనియర్ జర్నలిస్టు, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శి కూరాకుల గోపీ మృతి పాత్రికేయ వృత్తికి తీరని లోటని ఫెడరేషన్ ఖమ్మం జిల్లా కమిటీ సంతాపం తెలిపింది. మంగళవారం ఉదయం ఆకస్మికంగా అనారోగ్యం పాలైన ఆయన్ను టీడబ్ల్యూజేఎఫ్ నేతల సహకారంతో కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు ఖమ్మంలోని ఓ ప్రయివేటు ఆసుపత్రిలో చేర్పించారు. అత్యవసర చికిత్స అందుతుండగానే బీపీ రికార్డు నమోదు కాకపోవటం, కార్డియాక్ అరెస్ట్, డయాబెటిక్ పేషెంట్ అయిన ఆయనకు కాలికి గాయంతో ఇన్ఫెక్షన్ శరీరమంతా వ్యాప్తి చెందటంతో తుదిశ్వాస విడిచారు. గతంలో వివిధ పత్రికలు, చానల్స్ లో రిపోర్టర్‌గా పనిచేశారు. ప్రస్తుతం జనంసాక్షి దినపత్రిక ఖమ్మం జిల్లా బ్యూరో ఇన్ చార్జిగా పనిచేస్తున్నారు. నిరంతరం జర్నలిస్టుల సంక్షేమం, సమాజ శ్రేయస్సు కోసం పనిచేసే గోపీ మృతి తీవ్ర దిగ్భ్రాంతి కలిగించిందని యూనియన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సయ్యద్ ఖదీర్, కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యక్షులు దువ్వా సాగర్, టీబీజేఏ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆవుల శ్రీనివాస్, మానుకొండ రవికిరణ్, ఖమ్మం నియోజకవర్గం అధ్యక్ష, కార్యదర్శులు తురగ రాజేంద్రమూర్తి, గరిడేపల్లి వెంకటేశ్వర్లు, స్టేట్ కౌన్సిల్ మెంబర్ మధుశ్రీ, జిల్లా కమిటీ సభ్యులు కొత్త యాకేష్, జానీపాష, నూకల రామచంద్ర మూర్తి, కొమిరె నాగేశ్వరరావు, సంతోష్ చక్రవర్తి, ఇర్షాద్, కామళ్ల వెంకట్, టీబీజేఏ నాయకులు గణేష్, అర్షద్, గోపి, కిరణ్, తదితరులు సంతాపం తెలిపిన వారిలో ఉన్నారు. గోపీకి భార్య క్రాంతి, ఇద్దరు కుమార్తెలు తేజస్విని, యశస్విని ఉన్నారు. టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కమిటీ సంతాపంసీనియర్ జర్నలిస్టు కూరాకుల గోపీ మృతికి టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అడ్ హక్ కమిటీ ఓ ప్రకటనలో సంతాపం తెలిపింది. కమిటీ అధ్యక్షుడు రామచందర్, ప్రధాన కార్యదర్శి బసవ పున్నయ్య, కార్యదర్శులు రాజశేఖర్, చంద్రశేఖర్, గుడిగే రఘు తదితరులు ఓ ప్రకటనలో సంతాపం తెలిపారు.సీనియర్ జర్నలిస్ట్ గోపి మృతి పట్ల డబ్ల్యూజేఐ దిగ్భ్రాంతిసీనియర్ జర్నలిస్ట్ జనంసాక్షి దిన పత్రిక ఖమ్మం జిల్లా బ్యూరో ఇంఛార్జి కూరకుల గోపీ ఆకస్మికంగా మృతి చెందడం పట్ల వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆప్ ఇండియా (డబ్ల్యూజేఐ) ఖమ్మం జిల్లా కమిటి తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేసింది. ఈ మేరకు యూనియన్ రాష్ట కార్యదర్శి నారా సుబ్రమణ్యేశ్వర రావు, జిల్లా కన్వీనర్ గంటెల ఆనంద్, జిల్లా కోకన్వీనర్లు యెన్నబోయిన శ్రీనివాస రావు, ఎం.ఏ అన్సార్ పాషా, ఎన్. రామకృష్ణ, నాగరాజు దేవర, అమరనేని రామకృష్ణ, ఖమ్మం అసెంబ్లీ నియోజక వర్గ కన్వీనర్ కె. కళ్యాణ్ చక్రవర్తి, జిల్లా నాయకులు కట్టేకోల చిన నరసయ్య, జాబిశెట్టి కుటుంబ రావు, మోడెపల్లి కిరణ్, గోగుల నారాయణ రావు, కె. ప్రసాద రావు, పోటు శ్రీనివాస్, ఏనిగండ్ల శ్రీనివాస రావు, బొడ్డుపల్లి రవీందర్ తదితరులు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. గోపి మృతికి సంతాపాన్ని, కుటుంబ సభ్యులకు సానుభూతిని ప్రకటించారు. ఆయన మరణం మీడియా రంగానికి తీరని లోటని పేర్కొన్నారు. గోపి ఆత్మకు శాంతి కలగాలని కోరారు. టీడబ్ల్యూజేఎఫ్ సంతాపంతెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శి కూరాకుల గోపి ఆకస్మిక మృతి పట్ల ఆ యూనియన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు మామిడి సోమయ్య తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. గోపి మృతికి సంతాపం తెలియజేస్తూ, ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు. టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నానబాల రామకృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి అర్వపల్లి నగేష్, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు అంతోటి శ్రీనివాస్, టీబీజేఏ నగర అధ్యక్షుడు వీఎమ్మార్ వెంకట్, సహాయ కార్యదర్శి చెన్నంశెట్టి రాంబాబు తదితరులు గోపి బౌతిక కాయానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు.టియుడబ్ల్యూజే ఐజేయు సంతాపంఖమ్మం సీనియర్ జర్నలిస్ట్ గోపి మృతి పట్ల టియుడబ్ల్యూజే ఐజేయు తీవ్ర సంతాపాన్ని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేసింది మీడియా రంగంలో వివిధ హోదాలలో పనిచేసిన గోపి మరణం మీడియా రంగానికి తీరని లోటు అన్నారు సంతాపం తెలియజేసిన వారిలో టి యు డబ్ల్యూ జె ఐజెయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే రామనారాయణ ఐజె యు నాయకులు ఎన్ వెంకట్రావు మాటేటి వేణుగోపాల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఏనుగు వెంకటేశ్వరావు మైస పాపారావు ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్ష కార్యదర్శులు యం భూపాల్ మహేందర్ జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు కనకం సైదులు నగర అధ్యక్షకార్యదర్శులు సిహెచ్ శ్రీనివాస్ జనార్ధన చారి వీడియో జర్నలిస్ట్ అసోసియేషన్ నాయకులు అప్పారావు ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు పురుషోత్తం తదితరులు ఉన్నారు



# తెలంగాణ తల్లి అమరవీరుల స్థూపం వద్ద నివాళులు అర్పించిన.
## తెలంగాణ ఉద్యమకారులు.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కేంద్రం లోని తెలంగాణ తల్లి మరియు అమరవీరుల స్థూపం వద్ద గుగులోత్ అరుణ్ లాల్ ఆధ్వర్యంలో ఉద్యమకారులు నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా అరుణ్ లాల్ మాట్లాడుతూ తెలంగాణ ఆవిర్భవించి దశాబ్ద కాలం గడిచినా తెలంగాణ ఉద్యమకారులకు దక్కాల్సిన న్యాయం దక్కలేదన్నారు. నేటికీ ఉద్యమకారులు దయనీయ స్థితి లో జీవనాన్ని కొనసాగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు గత ప్రభుత్వం కానీ ప్రస్తుత ప్రభుత్వం కానీ ఏనాడూ పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. ఈ మధ్య కొంతమంది ఆంధ్ర పెత్తందారులు తిరిగి తెలంగాణ లో అడుగుపెట్టి తమ ఆధిపత్య ధోరణి ని ప్రదర్శిస్తున్నారని తెలంగాణ మేధావుల మీద తమ అక్కసును వెళ్ళగక్కుతున్నారని అన్నారు. తెలంగాణ మేధావుల గురించి తెలంగాణ ఉద్యమకారుల గురించి పవన్ కళ్యాణ్ కానీ వాళ్ళ పెంపుడు కుక్కలు కానీ అవమానకరంగా మాట్లాడితే సహించేది లేదన్నారు. తెలంగాణ జనసైనికులు ఒళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడాలని హేచ్చరించారు. లేదంటే తెలంగాణ ఉద్యమకారుల ఆగ్రహానికి గురి కాక తప్పదని హేచ్చరించారు ఈ కార్యక్రమం లో ఎండీ రహ్మతుల్లాహ్,ఎం డి యునుస్, తోట రమేష్, పస్తం పృథ్వీరాజ్, బుస్సా రోహిత్,గట్టు ప్రశాంత్,రవి గుండె సతీష్ తదితరులు పాల్గొన్నారు.





# వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో.
## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ కడియం కావ్య జెండావిష్కరణ చేయడం జరిగినది కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా వర్ధన్నపేట శాసనసభ్యులు నాగరాజు వరంగల్ ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి హనుమకొండ జిల్లా అధ్యక్షులు ఇనిగల వెంకట్రామిరెడ్డి పాల్గొన్నారు. ప్రజా ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో అన్ని వర్గాలకు అన్ని కులాలకు అన్ని మతాలకు మేలు చేరే విధంగా కార్యక్రమాలు తీసుకుంటూ నూతనంగా అన్ని రకమైన పథకాలు ఏర్పాటు చేసుకుంటూ తెలంగాణను సర్వతో ముఖాభివృద్ధి వైపు పయనం చేస్తున్నటువంటి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క కి కాంగ్రెస్ పార్టీ రథసారథి మహేష్ కుమార్ గౌడ్ గారికి వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహమ్మద్ అయూబ్ ధన్యవాదాలు తెలుపుతూ ప్రజల కొరకు ఏదైతే సంక్షేమ పథకాలు రూపుదిద్దుకున్నాయో అవన్నీ ప్రజలకు అంది ఏ ఆశయాలతో తెలంగాణను సాధించుకున్నాము ఆ ఆశయాలకు అనుగుణంగా తెలంగాణ అభివృద్ధికి ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కట్టుబడి ఉండడంతో పాటు తెలంగాణ తల్లుల కడుపుకోత చూసి తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ కి పాలాభిషేకం చేయడం జరిగినది ఈ సందర్భంగా తెలంగాణ పక్షాన వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ పక్షాన సోనియా గాంధీకి తెలంగాణ ప్రజలు రుణపడి ఉంటారని చెప్పి జిల్లా అధ్యక్షులు మహమ్మద్ అయూబ్ అన్నారు కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మహిళా నాయకులు మాజీ ఎంపీపీ సౌజన్య చిలువేరు శీను వరంగల్ జిల్లా యూత్ నాయకులు కొరివి పరమేష్, దాడి శివ, కరాటే ప్రభాకర్, కమల్ పాషా, కోదాటి అనిల్, కరుణాకర్, జన్ను రవి, ఎర్రం కమల్, అయితే క్రాంతి,దినేష్, సతీష్, తూల రవి, యాదగిరి, సతీష్ జన్ను,జన్ను జేషన్, తాజమూర్ఖాన్,సత్తార్, అల్తాఫ్, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.



# గవిచర్ల రోడ్డు లో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భం గ శంభునిపేట్ గవిచర్ల శ రోడ్ వద్ద కర్నె వాసుదేవ్ అద్వర్యం లో ఏర్పాటు చేసిన జెండా ఆవిష్కరణ లో పాల్గొన్న ఖిలా వరంగల్ బీజేపీ మండల అధ్యక్షులు తాళ్లపెళ్ళి అర్జున్ గౌడ్ అనంతరం జెండా ఎగవేసి తెలంగాణ 12వ ఆవిర్భావ శుభాకాంక్షలు తెలియచెయం జరిగింది ఈ కార్యక్రమం లో బీజేపీ జిల్లా నాయకులు కర్నె రవిందర్ బక్కి రంజిత్, గుండ్రతి కుమార్, దూడ పరమేష్, అరె కార్తీక్,చాపల నాగరాజు, దారబోన అనిల్, తంగెళ్ళపెల్లి శివ,రాజు కుమార్ తదితరులు పాల్గొనడం జరిగింది



# విశ్వబ్రాహ్మణ విద్యార్థుల ప్రతిభా పురస్కారాలకు ఆహ్వానం.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

విశ్వబ్రాహ్మణ ఆఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (వోపా) వరంగల్ ఉమ్మడి జిల్లా ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం ఇచ్చే ప్రతిభా పురస్కారాలకు విశ్వబ్రాహ్మణ విద్యార్థిని,విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని అధ్యక్షులు శ్రీరామోజు నాగరాజారావు, ప్రతిభా పురస్కారాల కన్వీనర్, వోపా అసోసియేట్ అధ్యక్షులు డాక్టర్ పొడిచెట్టి విష్ణువర్ధన్, ప్రధాన కార్యదర్శి మహేశ్వరం భిక్షపతి ఒక ప్రకటనలో తెలిపారు. హనుమకొండ రెడ్డి కాలనీ లోని వోపా కార్యాలయంలో సోమవారం జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో చర్చించి పై నిర్ణయం తీసుకున్నట్లు వారు తెలిపారు. 2026 సంవత్సరంలో పదవ తరగతి ఉత్తీర్ణులైన ఉమ్మడి వరంగల్ జిల్లాలోని విశ్వబ్రాహ్మణ విద్యార్థినీ,విద్యార్థులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలన్నారు. విద్యార్థులు దరఖాస్తుతో పాటు, మార్కుల సర్టిఫికెట్,బోనఫైడ్ లేదా కండక్ట్ సర్టిఫికెట్,క్యాస్ట్ సర్టిఫికెట్,ఆధార్ కార్డు జిరాక్స్ కాపీలు 9440313745 నెంబర్ కు వాట్సాప్ ద్వారా ఈ నెల 10 వరకు పంపాలన్నారు. గడువులోగా అందిన దరఖాస్తులలో అత్యుత్తమ మార్కులు సాధించిన వారికి నగదు పారితోషికం, ప్రశంసా పత్రం అందించి శాలువాతో ఘనంగా సత్కరించునున్నట్లు వారు తెలిపారు. అవసరాన్ని బట్టి ప్రోత్సాహక బహుమతులు కూడా ఇవ్వబడతాయని, ప్రతిభా పురస్కారాల ఎంపికలో కమిటీదే తుది నిర్ణయమన్నారు. ప్రతిభా పురస్కారాలకు ఎంపికైన విద్యార్థుల వివరాలు, పురస్కారాలు ఇచ్చే తేదీ, వేదిక త్వరలో వెల్లడించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వోపా రాష్ట్ర ముఖ్య సలహాదారులు చోల్లేటి కృష్ణమాచార్యులు , వోపా ఉమ్మడి జిల్లా గౌరవాధ్యక్షులు సంగోజు మోహన్,ఉపాధ్యక్షులు ఆకోజు సురేందర్ రావు, కోశాధికారి శ్రీరామోజు వెంకటేశ్వర్లు,బాధ్యులు శ్రీరామోజు నాగసోమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



# జర్నలిస్ట్ కూరకుల గోపి మృతి పట్ల మంత్రి పొంగులేటి దిగ్భ్రాంతి

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి జూన్ 2 :**



తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శి, 'జనంసాక్షి' బ్యూరో ఇన్‌చార్జి, సీనియర్ జర్నలిస్ట్ కూరకుల గోపి ఆకస్మిక మృతి పట్ల తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మంగళవారం ఉదయం తీవ్ర ఛాతీ నొప్పితో బాధపడుతున్న ఆయనను కుటుంబ సభ్యులు నగరంలోని ఒక ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా, అక్కడ చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. గోపి మరణవార్త తెలుసుకున్న మంత్రి పొంగులేటి తీవ్ర విచారాన్ని వ్యక్తపరుస్తూ ఒక ప్రకటన విడుదల చేశారు.జర్నలిజం రంగంలో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న గోపి మరణం తీరని లోటని పేర్కొన్నారు. ఆయన ఆత్మకు సద్గతులు కలగాలని, శోకసంతప్త కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. జర్నలిస్ట్ గోపి కుటుంబానికి తాము అన్ని విధాలా అండగా ఉంటామని మంత్రి ఈ సందర్భంగా భరోసా ఇచ్చారు.గోపీ మృతి పట్ల ఎంపీ వద్దిరాజు తీవ్ర దిగ్భ్రాంతితెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శి, జనంసాక్షి దినపత్రిక బ్యూరో ఇంఛార్జి, సీనియర్ జర్నలిస్ట్ కూరకుల గోపీ ఆకస్మిక మృతి పట్ల బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.తీవ్ర ఛాతీ నొప్పితో బాధపడుతున్న గోపీని కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిసి ఎంపీ రవిచంద్ర బాధపడ్డారు,దిగ్భ్రాంతి చెందారు.జర్నలిజంలో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న గోపీ మరణం పత్రికా రంగానికి తీరని లోటని తన సంతాప సందేశంలో ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, శోకతప్త హృదయులైన కుటుంబ సభ్యులకు ఎంపీ వద్దిరాజు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

### నవపేట్ మండల టిఆర్ఎస్ పార్టీ కార్యాలయం లో

## తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు

పార్టీ ఆఫీస్ ముందర జెండా ఎగరవేశారు

తెలంగాణ రాష్ట్రాన్ని రోల్ మోడల్ గా తీర్చి దిద్దింది కేసీఆర్ ఏ

బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు అంతమోల్ల దయాకర్ రెడ్డి

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట్ మండలం**

నవాబుపేట్ మండల పరిధిలోని బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఎంతో ఘనంగా నిర్వహించుకున్నారు కార్యక్రమంలో కార్యాలయం ఎదుట పార్టీ జెండాను ఎగరవేసిన మండల అధ్యక్షుడు ఆయన మాట్లాడుతూ గత పదేళ్లు పరిపాలన చేసిన కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని ఎంతో అభివృద్ధి చేశారని ఆయన కృషితోనే ఇవాళ తెలంగాణ వచ్చిందని తెలంగాణ రాష్ట్రంలో స్వచ్ఛంగా ప్రభుత్వం ఏర్పాటు చేసుకొని ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకురావడం జరిగిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత తెలంగాణ ఉద్యమకారులకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఉద్యమాల కారుల ఓట్ల కోసం 250 గజాల ఇళ్ల స్థలాలు ఉద్యమకారులకు గుర్తింపు ఇస్తామని హామీ ఇచ్చి నేటికీ రెండున్నర సంవత్సరాల గడిచిన కమిటీల పేరుతో పాదయాత్ర చేస్తున్నారు తప్ప ఇచ్చిన హామీలను మాత్రం నెరవేర్చడం లేదని విమర్శించారు అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని నిజమైన ఉద్యమకారులకు అన్యాయం చేస్తున్నారని విమర్శించారు ఇప్పటికైనా రేవంత్ రెడ్డి ప్రభుత్వం కమిటీల పేర్లతో పాదయాత్ర చేయకుండా రాజకీయాలకు అధికంగా నిజమైన ఉద్యమకారణ చేయాలని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో. మహేశ్వర్ రెడ్డి. నరేందర్ రెడ్డి. పురుషోత్తం చారి. శాంతి కుమార్. ప్రకాష్ మల్లారెడ్డి కృష్ణారెడ్డి సర్పంచులు ఎంపిటిసిను తదితరులు పాల్గొన్నారు



## యావపూర్ చించల్పేట్ గ్రామాలలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు





యావపూర్ సర్పంచ్. శివ లీల లక్ష్మణ్

చించల్పేట్ సర్పంచ్. గుడిసె అనసూయ రాములు

**నీలగిరి వార్తా వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట మండలం**

మండల పరిధిలోని పలు గ్రామాలలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను జరుపుకున్నారు యావపూర్ చించల్పేట్ గ్రామాలలో గ్రామ సర్పంచుల ఆధ్వర్యంలో గ్రామ మున్సిపల్ కార్మికులను కూడా సన్మానించడం జరిగిందని వారు తెలిపారు సర్పంచులు మాట్లాడుతూ. భారతదేశంలో 29వ రాష్ట్రంగా సుదీర్ఘ పోరాటాల ఫలితంగా అవతరించిన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం అత్యంత ఘనంగా జరుపుకుంటారు అమరులు త్యాగాలను. స్మరించుకుంటూ రాష్ట్రవ్యాప్తంగా పండగ వాతావరణం లో ఈ వేడుకలు నిర్వహిస్తారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం ముఖ్య విశేషాలు దశాబ్దాల పాటు సాగిన ప్రత్యేక తెలంగాణ ఉద్యమం ఫలితంగా 2014 జూన్ రెండవ తేదీన తెలంగాణ రాష్ట్రం అధికారికంగా ఏర్పడింది ఈ సందర్భంగా ప్రతి సంవత్సరం హైదరాబాదులో పాటు జిల్లాలలో రాష్ట్ర మంత్రులు ప్రజాప్రతినిధులు జాతీయ జెండాలు ఎగరవేసి పోలీసుల గౌరవ వందన స్వీకరించారు రాష్ట్ర అభివృద్ధిని చాటి చెప్పే శకటాల ప్రదర్శనలు సాంస్కృతి కార్యక్రమం నిర్వహిస్తారు 1956లో హైదరాబాద్లో రాష్ట్ర ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో విలీనమైన తర్వాత తమకంటూ ప్రత్యేక గుర్తింపు నీళ్లు నియామకాల కోసం తెలంగాణ ప్రజలు చేసిన సుదీర్ఘ పోరాటం 2014 నెరవేరింది ఈ ఆవిర్వ దినోత్సవ రాష్ట్రంలో సాంస్కృతిక వైభవంగా తెలంగాణ ప్రజల ఆత్మ గౌరవాన్ని ప్రతిపాదిస్తుంది తెలంగాణ దినోత్సవ వేడుకలు అదేవిధంగా రాష్ట్ర ఏర్పాటు చారిత్రాలకు విషయాలను ఎక్కడ చూడవచ్చు. ఈ కార్యక్రమంలో చింతల్ పెట్ గ్రామ అధ్యక్షులు పాండురంగారెడ్డి.చించల్పేట్ ఉపసర్పంచి బేగరి బాలరాజు. వార్డు మెంబర్లు గ్రామ అధికారులు. యావపూర్ గ్రామానికి చెందిన ఉప సర్పంచ్ లక్ష్మీ ప్రవీణ్. గ్రామ కార్యదర్శి కిషన్ రెడ్డి. వార్డు సభ్యులు మరియా సంజీవులు కుమార్ పాండు గ్రామస్తులు రాజు మహేందర్ విజయ్ ఆశ వర్కర్ పద్మ సుజాత అంజమ్మ తదితరులు పాల్గొన్నారు

## హయత్ నగర్ లో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

-- బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు చెన్న,గౌని శ్రీధర్ గౌడ్ ఆధ్వర్యంలో వేడుకలు

**హయత్ నగర్ నీలగిరి వార్త :**

తెలంగాణ రాష్ట్ర సాధనలో తమ ప్రాణాలను సైతం లెక్కచేయని అమరవీరుల త్యాగం మరువలేనిదని బిఆర్ఎస్ పార్టీ హయత్ నగర్ డివిజన్ అధ్యక్షులు చెన్నగౌని శ్రీ ధర్ గౌడ్ అన్నారు.మంగళవారంతెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని డివిజన్ అధ్యక్షులు చెన్నగౌని శ్రీధర్ గౌడ్ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు.డివిజన్ లో పలు ప్రాంతాలలో ఇన్ఫర్మేషన్ కాలని చౌరస్తా రంగనాయకుల గుట్ట కమలానగర్లో పార్టీ నాయకులతో కలిసి బిఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించడం జరిగింది.ఈ కార్యక్రమం లో మాజీ కార్పొరేటర్ సామ తిరుమల్ రెడ్డి, డివిజన్ మహిళా అధ్యక్షురాలు శివగౌని అంజలి గౌడ్, సీనియర్ నాయకులు నక్క రవీందర్ గౌడ్, మాజీ అధ్యక్షులు గుడాల మల్లేష్, భాస్కర్ సాగర్, దీపావళి శ్రవణ్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## నేలకొండపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

జాతీయ జెండాను ఆవిష్కరించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొడాలి

**నీలగిరి వార్త నేలకొండపల్లి జూన్ 02..**

.నేలకొండపల్లి మండలం లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణా రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొడాలి గోవింద రావు ఎగురవేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ కోసం ఎందరో బలిదానాలు చేసుకుంటే వారి కుటుంబాలను చూసి చలించిపోయి సోనియా గాంధీ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఇచ్చారన్నారు. అమరవీరుల త్యాగలతో ఏర్పడిన తెలంగాణ రాష్ట్రాన్ని గత పాలకులు పట్టించుకోలేదని ఆయన విమర్శించారు.కాంగ్రెస్ పార్టీతోనే తెలంగాణా రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ప్రజలు ఇందిరమ్మ ప్రభుత్వం తెచ్చుకున్నారని ఆయన తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత తెలంగాణా దేశంలో ఏ రాష్ట్రం లో లేని పథకాలు అమలు చేస్తుందని ఆయన చెప్పారు.ప్రజా ప్రభుత్వం లో పాలేరు నియోజకవర్గంలో మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారి నాయకత్వం లో ప్రజలందరూ సంతోషంగా ఉన్నారని ఆయన అన్నారు.ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,వివిధ హోదాల్లో ఉన్న చైర్మన్ లు,మాజీ చైర్మన్ లు, సర్పంచ్ లు,వార్డు మెంబర్లు,మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.




## తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన.

ములుగు- మహబూబాబాద్ మహిళా డిగ్రీ గురుకుల కళాశాలలు.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

మహాత్మా జ్యోతిబా పూలే తెలంగాణ బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ మహిళా డిగ్రీ కళాశాలలు, ములుగు మహబూబాబాద్, వరంగల్ నగరంలోని రంగశాయిపేట నూతన భవనంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించాయి.

ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎన్.వి.ఎన్. చారి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధన అనేది ఎన్నో త్యాగాలు, పోరాటాలు, ఆకాంక్షల ఫలితమని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన ఈ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలు గ్రామీణ, పేద వెనుకబడిన వర్గాల విద్యార్థినులకు నాణ్యమైన ఉన్నత విద్యను అందిస్తూ వారి భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తున్నాయని తెలిపారు. విద్యార్థినులందరూ ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకొని తమ కలలను సాకారం చేసుకోవాలని పిలుపునిచ్చారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రుషినంద్ మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ కొల్లూరి యోగానంద్ మాట్లాడుతూ, విద్య ద్వారా మహిళా సాధికారత సాధ్యమవుతుందని, కళాశాల అభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ అందిస్తానని హామీ ఇచ్చారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని ప్రతిబింబించే విధంగా ఆయన ఆలపించిన తెలంగాణ గీతం సభలోని ప్రతి ఒక్కరినీ ఆకట్టుకొని దేశభక్తి, ప్రాంతీయ అస్తిత్వ భావాలను రేకెత్తించింది.ఈ కార్యక్రమంలో శ్రీ కొలిపాక సందీప్, శ్రీ మైదం పవన్, శ్రీ మైదం జీవన్, శ్రీ రేశోజు రవీంద్ర చారి, అధ్యాపక బృందం, కార్యాలయ సిబ్బంది విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొన్నారు.



## కోటలో ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవం జాతీయ జెండా.

ఆవిష్కరించిన తాజా మాజీ కార్పొరేటర్ భోగి సువర్ణ సురేష్.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా కిల వరంగల్ 37వ డివిజన్ పరిధిలోని తూర్పు కోట అంబేద్కర్ జంక్షన్లో 37వ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ భోగి సువర్ణ సురేష్ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా భోగి సువర్ణ సురేష్ జాతీయ జెండాను ఆవిష్కరించి ప్రజలందరికీ ఆవిర్బవ దినోత్సవ శు భాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి తాజా మాజీ కార్పొరేటర్ బోగి సువర్ణ సురేష్ మాట్లాడుతూ అనేకమంది ప్రాణ త్యాగాలతో తల్లి సోనియమ్మ సహకారంతో తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని గతంలో ఆంధ్ర పాలకుల్లో తెలంగాణ ఎంతో వెనుకబాటు గురైందని కానీ ప్రజలందరి కోరిక మేరకు పోరాటాలతో సిద్ధించిన తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావించిన తర్వాత మన పాలన మనమే చేసుకుంటూ దేశంలో అనేక రాష్ట్రాల కంటే ఆదర్శంగా ముందుకు పోతున్నామని రాబోయే కాలంలో అన్ని రంగాలలో తెలంగాణ నెంబర్వన్ స్థానానికి ఎదగాలని ఆశించారు.

ఈ కార్యక్రమంలో మాజీ డివిజన్ అధ్యక్షుడు బోధిని దూడయ్యా మాజీ ఏఎంసి డైరెక్టర్ సంగారబోయిన చందర్, బెడద వీరన్న అల్లం కేశవరాజ్ బొల్లుడు శ్రీనివాస్ రావుల రమేష్ విశ్వనాథం,ఆటో యూనియన్ ప్రెసిడెంట్ చుక్క రాజు, కమ్మిశెట్టి రాజు తోట ప్రభాకర్ రాజబోయిన రాజమల్లు కలకోట్ల కుమార్ శిర బోయిన కిరణ్, లతోపాటు స్థానికులు కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ ఆవిర్భావశీ నాడు ఉద్యమకారులను పోలీసులు కించపరచడం సరికాదు.

వరంగల్ ఉమ్మడి జిల్లా ఉద్యమకారుల కన్వినర్ మరుపల్ల రవి.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**





తెలంగాణ రాష్ట్ర సాధన కొరకు అహర్నిశలు ఉద్యమించిన ఉద్యమకారులను తెలంగాణ ఆవిర్భవించిన రోజున పోలీసు అధికారులు కించపరచడం సరైన విధానం కాదని వరంగల్ ఉమ్మడి జిల్లా ఉద్యమకారుల సంఘం కన్వీనర్ మరుపల్ల రవి అన్నారు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా కిల వరంగల్ లోని చమన్ వద్దగల అమరవీల స్థూపం వద్ద పూలమాలవేసి నివాళులర్పించడం తెలంగాణ తల్లి విగ్రహం కు పూలదండ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారికి విగ్రహానికి పూలమాలను కన్వీనర్ మరుపల్ల రవి వేసి ఉద్యమకారులతో కలిసి డిమాండ్లతో కూడిన ఫ్లెక్సీలు పట్టుకొని ర్యాలీగా కుష్మహల్ వద్దకు చేరుకోగా పోలీస్ అధికారులు అడ్డుకొని ప్రక్కనగల టెంట్లోకి పంపించి మంత్రిగారు ఇటు వచ్చినప్పుడు కల్పిస్తామని తెలుపగా గంటన్నర సేపు ఉద్యమకారులు ఎదురుచూసిన మంత్రి కొండ సురేఖ కుష్మహల్ నుండి వెళ్లిపోయినది ఇప్పటివరకు మంత్రిని కల్పిస్తామని చెప్పిన అధికారులతో ఉద్యమకారులు నిలదీసి ప్రభుత్వమునకు వ్యతిరేకంగా నినాదాలు చేసినారు మరుపల్ల రవి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో పెట్టిన విధంగా ప్రతి అసలైన ఉద్యమకారులకు 250 గజముల స్థలం 25 వేల రూపాయల పెన్షన్ ఇవ్వాలని లేకుంటే ప్రభుత్వానికి మనుగడ ఉండదని ఆయన అన్నారు వరంగల్ తూర్పు నియోజకవర్గం మాజీ ఇంచార్జి అచ్చ విద్యాసాగర్ మాట్లాడుతూ ఎంతో మంది ఉద్యమకారుల త్యాగ ఫలితంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో ఉద్యమకారులను అవమానపరచడం పోలీస్ శాఖకు తగదన్నారు ప్రభుత్వం కాలయాపన చేయడానికి కేశవ రావు కమిటీ వేసిందని ఈ కమిటీల వలన ఉద్యమకారులకు ఏం ఒరగ దన్నారు ఇట్టి కార్యక్రమంలో వరంగల్ తూర్పు నియోజకవర్గ మాజీ ఇంచార్జ్ అచ్చ విద్యాసాగర్ జాక్ కమిటీ కన్వీనర్ దిద్ది నరేందర్ కో కన్వీనర్ నాగవల్లి వెంకట రాములు ఉద్యమకారులు దిండిగాల సోమేశ్వర్ మేకల ఎల్లయ్య మొలంగూరి నెల్సన్ కెంచ ఆనంద్ పుప్పాల రాజేందర్ మాడిశెట్టి రాజ్ కుమార్ అను మాస సత్యం వనం కుమార్ నాయిని కోటి రాజు వెంకట రాములు అవునూరి లక్ష్మి ముసినిపల్లి జమున కోడిపాక రమాదేవి పల్ల కొండ యాక లక్ష్మి గంధం రమ గుడికందోజు అనిత చిదురాల సుజాత కొండపాక లక్ష్మి సోమఉపేంద్ర సాతరాశి సరోజన లు ఉన్నారు.కిలా వరంగల్ లో ఉన్న అమరవీల స్థూపం ఎదురుగా ఉన్న తెలంగాణ తల్లి విగ్రహానికి భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి ప్రభుత్వపరంగా పూలదండ వేయకపోవడం చాలా బాధాకరం అని అన్నారు.

# గోగువారిగూడెంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

## జెండా ఆవిష్కరించిన సర్పంచ్ కొండా అరుణ

**నీలగిరి వార్త/జూన్ 2 / నల్గొండ జిల్లా ప్రతినిధి: శంకర్**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మిర్యాలగూడ మండలంలోని గోగు వారి గూడెం లో గ్రామ సర్పంచ్ కొండా అరుణ-సోమయ్య జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మైలపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఎందరో అమరవీరుల త్యాగ ఫలితమే నేటి తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని, అనేక పోరాటాల ఫలితమే ఈ తెలంగాణని అని అన్నారు ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరి జగదీష్ చంద్రప్రసాద్,బంధనకంటి ద్రోణచారీ, లేళ్ళ రామారావు, బండ్ల పాపయ్య, ఉట్ల నారాయణదైద నాగయ్య ,వార్డు మెంబర్లు పగిడి సురేష్,బండ్ల శ్రావణి,కొండ లక్ష్మి,స్కూల్ ప్రిన్సిపాల్ కొట్యనాయక్, చారీ, అంగన్వాడి టీచర్లు ఝాన్సీ రాణి, మల్లీశ్వరి, ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీలత, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు




# కలకోవ గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో తెలంగాణరాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.

## జాతీయ జెండాను ఆవిష్కరించిన గ్రామ సర్పంచ్ మండవ వెంకటాద్రి.

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: జూన్ 02**

మునగాల:తెలంగాణ రాష్ట్రఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని కలకోవ గ్రామపంచాయతీ కార్యాలయంలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామసర్పంచ్ మండవ వెంకటాద్రి, ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన గ్రామప్రజలకు పాలకవర్గసభ్యులకు రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.అమరవీరుల త్యాగాల ఫలంగా,వారిచొరవతోనే ప్రత్యేక తెలంగాణ సాకారమైందని ఈసందర్భంగా పలువురు స్మరించుకున్నారు, ఈకార్యక్రమంలో గ్రామపంచాయతీ కారదర్శి కిన్నెర వీరబాబు,ఫీల్డ్ అసిస్టెంట్ దొడ్డారపునాగేశ్వరరావు,గ్రామఉపసర్పంచ్ అమరగాని వీరభద్రం గౌడ్,వార్డుసభ్యులు పాతకోట్ల రమణ, బొడ్డుపల్లి సావిత్రి, తిప్పని నవ్య,పనస లింగయ్య,మామిడి నాగేంద్రబాబు, చిర్రా వెంకటేశ్వర్లు,1వ సంఘబంధం అధ్యక్షురాలు పనస లక్ష్మి, మాజీ సర్పంచ్ సిర్ర శ్రీనివాస్, గ్రామపెద్దలు సురభి వెంకటనారాయణ,కొంపెల్లి లింగయ్య, అంగన్వాడీ టీచర్ ముదిగొండ లలిత, బుర్రి శైలజ, ఆశ వర్కర్ మరియమ్మ, ఆయా మరియమ్మ,కుంభజడ నాగమ్మ, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులుపాల్గొన్నారు.







# అమరుల త్యాగ ఫలితమే తెలంగాణరాష్ట్ర సాకారం.

## సర్పంచ్ డాక్టర్ వేమూరి సత్యనారాయణ

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: జూన్ 02**

మునగాల:మండలపరిధిలోని నర్సింహాపురం గ్రామపంచాయతీ ఆవరణలో. తెలంగాణరాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గ్రామసర్పంచ్ డాక్టర్ వేమూరి సత్యనారాయణ జెండా ఆవిష్కరణ చేసి తెలంగాణారాష్ట్ర ఏర్పాటు లో బలిదానం చేసుకున్న అమరులను. స్మరించుకుని. సర్పంచ్ డాక్టర్ వేమూరి సత్యనారాయణ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రజల ఎన్నో ఏళ్ల సాకారం. మలిదశ ఉద్యమంలో పాల్గొని తమ ప్రాణాలను బలిదానం చేసిన అమరుల త్యాగమే స్వరాష్ట్ర సాధన సాకారం అని అనేక మంది అమర వీరుల త్యాగాలు.విధ్యార్థుల పోరాటాలు. సకల జనుల సమ్మె ప్రభావం. ప్రజల ఆకాంక్షల ఫలితంగానే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని, ఈసందర్భంగా ప్రతి ఒక్కరు వారిని స్మరించుకోవాలని. అలాగే సాధించుకున్న తెలంగాణ లో వ్యవసాయం విద్య వైద్యం సాగునీరు తాగునీరు విద్యుత్ మౌలిక సదుపాయాలు పారిశ్రామికంగా ఇంకా అనేక రంగాలలో రాష్ట్రం అభివృద్ధి చెందాలనిఅలాగే గ్రామ అభివృద్ధిలో రైతులు మహిళలు విద్యార్థులు యువత భాగస్వామ్యం కావాలనిఅన్నారు, ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ రెడ్డబోయిన ప్రశాంత్ వార్డ్ సభ్యులు షేక్ అజీజ్ మియా, పచ్చిపాల అశ్విని వీరబోయిన నరేష్, కేసగాని కామేశ్వరి, వెంకన్న, రేపూరి కళ్యాణి బాబు, మీసాల బిక్షం, పంచాయతీకార్యదర్శి బాలరాజు,గ్రామపెద్దలుమహిళలు యువత పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# మండల వ్యాప్తంగాబిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**మునగాల ప్రతినిధి నీలగిరి వార్త:, జూన్ 02**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల్ని మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు,మండలంలోని గ్రామ గ్రామాన టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున గులాబీ జెండా ఎగరవేసి తెలంగాణరాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుకున్నారు, మండల కేంద్రంలోని ఫ్లై ఓవర్ అండర్ పాస్ బ్రిడ్జి నందు గణపవరం రోడ్డులో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సుంకర అజయ్ కుమార్, పార్టీ జెండాని ఆవిష్కరించి ార్టీనాయకులు కార్యకర్తలకుఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు, ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తొగరు రమేష్, మునగాల పిఏసిఎస్ చైర్మన్ కందిబండ సత్యనారాయణ, తొగరు సీతారాములు, కోలా ఉపేందర్, ప్రదీప్, వేట శివాజీ, సైదా, మణికంఠ, జానీ నాగబాబు, నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.



# ఖమ్మం

# మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.

## జాతీయ జెండాను ఆవిష్కరించిన చైర్‌పర్సన్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు.

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: జూన్ 02**

మునగాల:కోదాడ మున్సిపల్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పట్టణ ప్రజలకు, మున్సిపల్ కౌన్సిలర్లకు, సిబ్బందికి రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.?ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షను సోనియా గాంధీ నెరవేర్చిందని ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుతో కోదాడ పట్టణం అన్ని రంగాల్లో శరవేగంగా అభివృద్ధి చెందుతోందని స్పష్టం చేశారు. మంత్రి ఉత్తమ్,ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ల సహకారంతో మౌలిక వసతుల కల్పనతో పాటు పట్టణ సుందరీకరణకు మున్సిపల్ పాలకమండలి నిరంతరం కృషి చేస్తోందన్నారు. రాబోయే రోజుల్లో పట్టణాన్ని మరింత ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ దేవరపల్లి మల్లేశ్వరి, కమిషనర్ రమాదేవి, కౌన్సిలర్లు, వివిధ పార్టీల నాయకులు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



# సుశ్రుత గ్రామీణ వైద్యుల ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

## జెండాను ఆవిష్కరించిన మండల అధ్యక్షులు బందనకంటి ద్రోణాచారి

**నీలగిరి వార్త/ జూన్ 2/ నల్గొండ జిల్లా ప్రతినిధి: శంకర్**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మిర్యాలగూడలోని సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘ భవనంలో ఆ సంఘం మండల అధ్యక్షులు ద్రోణాచారి జండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ మలిదశ పోరాటంలో ఎందరో అమరవీరులయ్యారని, జాతి కుల మత భేదాలు లేకుండా ప్రతి ఒక్కరు తెలంగాణ కోసం పాటుపడ్డారని అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఈసీ మెంబర్ ఎండి మునీర్, డివిజన్ అధ్యక్షులు హుస్సేన్, మండల ప్రధాన కార్యదర్శి మచ్చ లక్ష్మణ్, అంజి, జావీద్, మంగ్లనాయక్, ప్రవీణ్, రవీందర్, నజీర్, బాబు నాయక్, వెంకన్న తదితర గ్రామీణ వైద్యులు పాల్గొన్నారు



# డాక్టర్ పెంటయ్య సేవలు అభినందనీయం.

## మూగజీవాల వైద్యుడు డాక్టర్ పెంటయ్యకు ఘన సన్మానం.

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: జూన్ 2**

మునగాల:?తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని కోదాడ పట్టణంలోని తెలంగాణ ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం భవనంలో వేడుకలు ఘనంగా జరిగాయి. సంఘం అధ్యక్షుడు వేనేపల్లి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించి, తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా మూగజీవాలకు విశిష్ట సేవలు అందిస్తున్న వెటర్నరీ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ పి. పెంటయ్యను సంఘం పక్షాన రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు రావెళ్ల సీతారామయ్య ఘనంగా సన్మానించారు.?ఈ సందర్భంగా సీతారామయ్య మాట్లాడుతూ డాక్టర్ పెంటయ్య ఒక జాతీయ అవార్డు, మూడు రాష్ట్ర అవార్డులతో పాటు 14 జిల్లా అవార్డులు అందుకోవడం ఆయన నిరంతర కృషికి నిదర్శనమన్నారు. మానవ వైద్యుల సహకారంతో పశువులకు అరుదైన శస్త్రచికిత్సలు చేసిన ఘనత ఆయనకు దక్కుతుందన్నారు.సమాజంలో పశువుల పట్ల మానవత్వంతో వ్యవహరించాలని, పశు గ్రాసం, మేత విషయంలో రైతులు జాగ్రత్తలు వహించాలని డాక్టర్ పెంటయ్య కోరారు. ఈ కార్యక్రమములో కోదాడ యూనిట్ కార్యదర్శి పందిరి రఘువర ప్రసాద్,ఆర్థిక కార్యదర్శి తమ్మనబోయిన వీరబాబు, అసోసియేట్ అధ్యక్షులు వరకాల జానయ్య, ఉపాధ్యక్షులు గులాం యస్థని, భ్రమరాంబ,హాజీ నాయక్, జగిని శంభయ్య, తిరుపతమ్మ, బాలేమియా తదితరులు పాల్గొన్నారు..



# రియల్ దందా వెనుక 'రెవెన్యూ' హస్తం?




## తహసీల్దార్ కనుసన్నల్లోనే అక్రమ ప్లాట్ల విక్రయాలు!

## వ్యవసాయ భూములు మారుతుంటే 'సారు'కు కనిపించడం లేదా?

## లేఅవుట్ అనుమతులు లేవు.. నిబంధనలు అసలే లేవు!

## అక్రమార్కులకు రెవెన్యూ అధికారుల అండదండలు

## మాజీ జడ్పీటీసీ కర్నాటి వెంకటేశం ఆవేదన

**గట్టుప్పల్, నీలగిరి వార్తా ప్రతినిధి, జూన్ 2:**

ఈ రియల్ దందా వెనుక రెవెన్యూ పెద్దల హస్తం ఉందా?తహసీల్దార్ ఆశీస్సులతోనే నిబంధనలు యథేచ్ఛగా తుంగలో తొక్కుతున్నారా?అంటే అవుననే సమాధానం వస్తోంది.పచ్చని వ్యవసాయ భూములను అక్రమంగా ఇండ్ల ప్లాట్లుగా మార్చి విక్రయిస్తున్నా..తహసీల్దార్ కార్యాలయం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం వెనుక భారీ కుంభకోణం దాగి ఉందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.ఈ అక్రమ భాగోతంపై




చండూరు మాజీ జడ్పీటీసీ కర్నాటి వెంకటేశం ఆవేదన వ్యక్తం చేశారు.? నిర్లక్ష్యం వెనుక మతలబు ఏంటి??నల్లగొండ జిల్లా గట్టుప్పల గ్రామ పరిధిలోని సర్వే నంబర్లు 158,159లలో ఉన్న వ్యవసాయ భూములను రియల్ వ్యాపారులు గుంటల చొప్పున విడగొట్టి అక్రమంగా విక్రయిస్తుంటే అధికారులు ఏం చేస్తున్నారని చండూరు మాజీ జెడ్పిటిసి కర్నాటి వెంకటేశం నిలదీశారు.ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎలాంటి డీటీసీపీ లేదా లే-అవుట్ అనుమతులు లేవు,కనీసం రోడ్లు వేసిన నాథుడే లేడు.కేవలం మట్టి రోడ్లు వేసి ప్లాట్ల దందా సాగిస్తుంటే..కళ్ళప్పగించి చూస్తున్న తహసీల్దార్ తీరుపై ఆయన తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు .తహసీల్దార్,గ్రామ పంచాయతీ అధికారుల కాసుల కక్కుర్తి వల్లే ఈ అక్రమ వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతోంది.అధికారుల పూర్తి సహకారం,కుమ్మక్కు లేకుండా ఇంత పెద్ద ఎత్తున భూములు చేతులు మారడం సాధ్యమా?దీనిపై తహసీల్దార్ సమాధానం ఆరోపించారు.?ఉన్నతాధికారులు విచారణ జరపాలి!?రైతులకు అండగా ఉండాల్సిన రెవెన్యూ వ్యవస్థ,రియల్ వ్యాపారులకు తొత్తుగా మారిందని వెంకటేశం మండిపడ్డారు.నిబంధనలు ఉల్లంఘించి చేస్తున్న ఈ విక్రయాల వల్ల భవిష్యత్తులో అమాయక కొనుగోలుదారులు రోడ్డున పడే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా జిల్లా కలెక్టర్,ఉన్నతాధికారులు స్పందించి, గట్టుప్పలలో జరుగుతున్న ఈ రియల్ దందాపై,అక్రమార్కులకు కొమ్ముకాస్తున్న తహసీల్దార్,ఇతర అధికారుల పాత్రపై సమగ్ర విచారణ జరిపి,తక్షణమే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.